# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 15 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 325

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







**అనుగ్రహం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం అష్టమి ఉ.6.36 వరకు, నవమి తె.4.38 వరకు, వర్జ్యం రా.7.46 నుంచి 9.17 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.25 నుంచి 1.15 వరకు తిరిగి మ. 2.54 నుంచి 3.44 వరకు

### జూబ్లీహిల్స్‌లో

# పార్టీ గెలుపే లక్ష్యం



3లో

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... స్వయంగా రంగంలోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం
- కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు ఆదేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- అభ్యర్థి ఎంపికను ఏఐసీసీ చూసుకుంటుందని స్పష్టం చేసిన సీఎం
- బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, పీసీసీ చీఫ్, ముఖ్య నేతలు

జూబ్లీహిల్స్ లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలు, మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇంచార్జ్ లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, వివిధ డివిజన్ల ఇంచార్జులుగా బాధ్యతలు హాజరైనారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక గెలుపు, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు.

### తెలంగాణ విముక్తి

# దినోత్సవాల్లో గవర్నర్

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు జిష్ణుదేవ్ వర్మ
- ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన గవర్నర్
- పలు కార్యక్రమాల్లో హాజరు
- జిష్ణుదేవ్ వర్మతో కలిసి కిషన్ రెడ్డి బిజీ బిజీ

సెప్టెంబర్ 17 వ తేదీ తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి తెలంగాణ గవర్నర్ జిష్ను దేవ్ వర్మ ఈ మేరకు ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. ఆనాడు దేశం మొత్తం మూడు రంగుల జెండా ఎగురవేస్తూ, ప్రజలు స్వేచ్ఛా ఉత్సవాలను జరుపుకుంటుండగా హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాజ్యంలోని ప్రజలపై దమనకాండ కొనసాగుతోంది.




7లో



2లో

## తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన
- హెచ్చరించిన వాతావరణ శాఖ

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.



6లో

## లక్ష్యాలను ఛేదిస్తున్న ఎర్రన్న విద్యా సంకల్పం

- ఉత్తమ ప్రమాణాలతో.. ఉన్నత లక్ష్యాల దిశగా విద్యార్థులు
- విద్యార్థుల ముఖాముఖిలో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- పేద విద్యార్థుల కలలకు చేయూతనందిస్తున్న కేంద్రమంత్రి



6లో

## దేశంలో మరో కొత్త మెట్రో రైల్ లైన్

- 11 స్టేషన్లు.. 17కి.మీ.. రూ. 2,991 కోట్లు వ్యయం

దేశంలోని ప్రధాన నగరాల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇక నోయిడా మెట్రో ఆక్వా లైన్‌ను గ్రేటర్ నోయిడా వెస్ట్ వరకు విస్తరించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్ట్ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు అనుమతి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### నెహ్రూ సర్కార్ వల్లే

# ప్రజలకు కష్టాలు

- విమర్శల విషాన్ని దిగమింగుతా
- ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్
- భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ తట్టుకోలేక పోయింది
- తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగుతున్న పార్టీ అది
- ప్రజల కోసమే రూ.6,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన
- అసోం పర్యటనలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



6లో

### రాష్ట్ర అభివృద్ధికి బీజాలు

## వేసింది బూర్గుల



2లో

- రాజకీయాల్లో నిజాయితీకి మారుపేరుగా అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిన గొప్ప నేత
- బూర్గుల రామకృష్ణారావుకు నివాళి అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

స్వాతంత్ర్య సమరయోధుడు , బహుభాషావేత్త, హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి బురుగుల రామకృష్ణారావు వర్ధంతి సందర్భంగా జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ఉన్న బురుగుల విగ్రహానికి నివాళులు అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ,ఇతర ముఖ్య నేతలు అధికారులు.

### ఎన్నో ఫలాలను అందించిన ఘనత

# ఇంజినీర్లదే



తమ మేధో శక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజినీర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లరందరికీ ముఖ్యమంత్రి ఇంజనీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జన్మదినమైన సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు.

## అంతా ఇంతే!




ఎన్నికలయ్యాక కొట్టుకోవచ్చా !

### ప్రముఖ వెడ్డింగ్ గమ్యస్థానంగా

# తెలంగాణ

- భారతదేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది
- సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



2లో

పెళ్లి వేడుకలు జరిపించేందుకు ప్రపంచంలో ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణను చూపించడం ధ్యేయంగాప్రభుత్వం పని చేస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

### 17 నుంచి

# పోషక మాసం

- పోషక మాసాన్ని విజయవంతం చేయండి
- చిన్నారులు, మహిళల్లో పోషకాహార చైతన్యం కోసం నెల రోజుల పాటు కార్యక్రమాలు
- ప్రతి ఇంటికీ పోషక సందేశం చేరవేసేలా కార్యచరణ
- ప్రతి ప్రాజెక్టుకూ రూ. 30 వేలు, జిల్లాకు రూ. 50 వేల నిధుల మంజూరు
- ప్రజాప్రతినిధులకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లేఖలు



2లో

ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాసం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా కార్యచరణ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు లేఖలు పంపారు.

# మేం పార్టీ మారలేదు



2లో

- స్పీకర్‌కు సమాధానం ఇచ్చిన 8 మంది ఎమ్మెల్యేలు
- పార్టీ మారలేదు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నాం
- అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని ఎమ్మెల్యేల వివరణ

తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్లోనే కొనసాగుతున్నామని ఎనిమిది మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు వివరణ ఇచ్చారు. అభివృద్ధి పనుల కోసమే తాము సీఎం రేవంత్ రెడ్డిని కలిశామని ఈ మేరకు సభాపతి నోటీసులకు వారు సమాధానం ఇచ్చారు. అయితే కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరినట్లు తెలుస్తోంది.



"ధైర్యం ఒక్కసారి సాధిస్తే, మిగతావన్నీ స్వయంగా వచ్చేస్తాయి."
- ఇందిరా గాంధీ



"నీకు స్వేచ్ఛ కావాలంటే, దాని కోసం పోరాడాలి. పూర్వసిద్ధతతో ముందుకు వెళ్ళాలి."
- సుభాష్ చంద్రబోస్



"సరికొత్త అవకాశాలు ఎప్పుడూ సమస్యల వేషంలో వస్తాయి."
- రతన్ టాటా



# ఈ నెల 17 నుంచి పోషక మాసం

● పోషక మాసాన్ని విజయవంతం చేయండి ● చిన్నారులు, మహిళల్లో పోషకాహార చైతన్యం కోసం నెల రోజుల పాటు కార్యక్రమాలు ● ప్రతి ఇంటికీ పోషక సందేశం చేరవేసేలా కార్యచరణ ● ప్రతి ప్రాజెక్టుకూ రూ. 30 వేలు, జిల్లాకు రూ. 50 వేల నిధుల మంజూరు ● ప్రజాప్రతినిధులకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క లేఖలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాసం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా కార్యచరణ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు లేఖలు పంపారు. పోషణ మాసం మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వారు చురుకుగా పాల్గొనాలని, తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం మొదటి అడుగు అయిన నేపథ్యంలో, ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి ప్రాజెక్టుకు రూ.30,000, ప్రతి జిల్లాకు రూ.50,000 నిధులను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులను ఉపయోగించి గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోషణపై చైతన్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఆరోగ్య పరీక్షల క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు, అలాగే చక్కెర, ఉప్పు, నూనె వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సక్రమమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికీ పోషణ సందేశం తీసుకెళుతామన్నారు. పోషణ మిషన్లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో పోషకాహారంపై సమగ్ర అవగాహన కలిగించాలన్నదే ఈ కార్యక్ర మ ఉద్దేశమని మంత్రి సీతక్క వివరించారు. "వోకల్ ఫర్ లోకల్" నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంచే కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో గ్రామస్థాయిలోనూ పోషణ డేటాను సేకరించి, వాటిపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని వెల్లడించారు.

పోషణ మాసం కాలంలో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇప్పటికే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలో ఈ చైతన్యం పెంపొందాలి. ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసి, ఆరోగ్య తెలంగాణకు బాటలు వేస్తాం" అన్నారు. పోషణ మాసంలో బాగంగా ప్రతి రోజు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను సిద్ధం చేసి జిల్లాలకు పంపించారు. అనుగుణంగా ఆయా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా చురుకైన పాత్ర వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోషిత, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో ఈ పోషణ మాసం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి సీతక్క గారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజలకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదే
## ఇంజనీర్స్‌డేపై సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తమ మేధో శక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లరందరికీ ముఖ్యమంత్రి ఇంజనీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జన్మదినమైన సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా ప్రత్యేకతను చాటారన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సిఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాదు నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు, ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టటంలో ప్రత్యేక చొరవ చూపించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర,ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ తమ వంతు పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# ప్రముఖ వెడ్డింగ్ గమ్యస్థానంగా తెలంగాణ

● భారతదేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది
● సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్‌లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పెళ్లి వేడుకలు జరిపించేందుకు ప్రపంచంలో ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణను చూపించడం ధ్యేయంగాప్రభుత్వం పని చేస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని అక్షయ కన్వెన్షన్ లో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నాల్గవ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ లో మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అందులో తెలంగాణ రాష్ట్రం కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని వెడ్డింగ్ డెస్టినేషన్గా చూస్తోందని, అలాంటి సమయంలో తెలంగాణను ప్రపంచ పటంలో వివాహ వేడుకల హబ్ నిలపాలన్నదే మా సంకల్పమని పేర్కొన్నారు. వివిధ థీమ్స్, బడ్జెట్లకు అనుగుణంగా పెళ్లిళ్లను జరిపేందుకు అద్భుతమైన వేదికగా తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. పురాతన కోటలు, రాజమహాళ్లు, దట్టమైన అడవులు, నదులు సరస్సులు, కొండలు, ఆధునిక విలాసవంతమైన హోటళ్లు ు తెలంగాణలోని ఈ సంపద ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్గా మార్చగల ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని, వెడ్డింగ్ ప్లానర్లు తెలంగాణను కేవలం ఒక రాష్ట్రంగా కాకుండా, ఒక జీవించే సంస్కృతిగా కొత్త దృష్టితో చూసి, దీనిని భారతదేశంలోనే కాక, అంతర్జాతీయంగా పరిచయం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. పెళ్లి అనేది కేవలం రెండు మనసుల కలయిక మాత్రమే కాకుండా, రెండు కుటుంబాలు, రెండు సంస్కృతుల మిళితమని, అపూర్వమైన తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాల్లో పెళ్లి వేడుకలు పూర్తి చేసుకోవాలని, మధుర స్మృతులను పదిలపరచుకోవాలని కాబోయే వధూవరులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాల గురించి వివరాలను ప్రచారంలోకి తీసుకువచ్చి వివాహ వేడుకలను ఎందుకు తెలంగాణలో చేసుకోవాలో తెలిపేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు రాష్ట్రంలోని అద్భుతమైన వెడ్డింగ్ డెస్టినేషన్లను పరిశ్రమకు ప్రత్యక్షంగా పరిచయం చేసేందుకు ప్రత్యేక పర్యటనలు ఎఫ్ఏఎం ఏర్పాటు చేస్తామని, లైసెన్సులు, అనుమతులు, లాజిస్టిక్స్ , వివాహాల నిర్వహణకు అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేస్తామని, ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కొత్త విధానాలు సిద్ధం చేస్తున్నామని, మీరు ఆలోచించండి, మేము అమలు చేస్తాం" అనే నినాదంతో పర్యాటక శాఖ ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. మీరు దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ వెడ్డింగ్ ఈవెంట్గా నిరూపించుకున్నారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నెంబర్ వన్ వెడ్డింగ్ ఈవెంట్గా ఎదిగే సమయం వచ్చిందని, తదుపరి ఎడిషన్ను ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్గా గా మార్చి, రాజస్థాన్, పంజాబ్, కాశ్మీర్, గోవా వంటి భారతదేశంలోని వివిధ సంస్కృతులను ఒకే వేదికపై పరిచయం చేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి బీజాలు వేసింది బూర్గుల

● రాజకీయాల్లో నిజాయితీకి మారుపేరుగా అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిన గొప్ప నేత ● బూర్గుల రామకృష్ణారావుకు నివాళి అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వాతంత్ర్య సమరయోధుడు , బహుభాషావేత్త, హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి బురుగుల రామకృష్ణారావు వర్ధంతి సందర్భంగా జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ఉన్న బురుగుల విగ్రహానికి నివాళులు అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ , సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ,ఇతర ముఖ్య నేతలు అధికారులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రి బురుగుల రామకృష్ణ రావు వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నా. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన వేసిన బీజాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. రాజకీయాల్లో నిజాయితీకి మారుపేరుగా అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిన గొప్ప నేత. ఆయన కుటుంబ సభ్యులు వివిధ హోదాల్లో ఉన్నారు. బూర్గుల రామకృష్ణారావు ఆత్మకు శాంతి చేకూరాలని..వారికి నివాళులు అర్పిస్తున్నా అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.



# మేం పార్టీ మారలేదు

● స్పీకర్‌కు సమాధానం ఇచ్చిన 8 మంది ఎమ్మెల్యేలు ● పార్టీ మారలేదు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నాం
● అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని ఎమ్మెల్యేల వివరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్లోనే కొనసాగుతున్నామని ఎనిమిది మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్ గద్దం ప్రసాద్ కుమార్కు వివరణ ఇచ్చారు. అభివృద్ధి పనుల కోసమే తాము సీఎం రేవంత్ రెడ్డిని కలిశామని ఈ మేరకు సభాపతి నోటీసులకు వారు సమాధానం ఇచ్చారు. అయితే కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్ గద్దం ప్రసాద్ కుమార్ ను కోరినట్లు తెలుస్తోంది. కాగా వారు పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల సమాధానాలను ఈ మేరకు తనకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ పంపించారు.

**బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నాము**

తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్లోనే కొనసాగుతున్నామని ఫిరాయింపు నోటీసులు అందుకున్న 8 మంది ఎమ్మెల్యేలు స్పీకర్కు వివరణ ఇచ్చినట్లు స్పష్టం అవుతోంది. . బీఆర్ఎస్ అభ్యర్థులుగా ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్లో చేరారని, వీరిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్కు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.

**సభాపతి వివరణ కోరుతూ నోటీసులు జారీ**

ఈ నేపథ్యంలో సభాపతి వీరి నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీచేశారు. స్పీకర్ కార్యాలయం నుంచి తాఖీదులు అందుకున్న 10 మంది ఎమ్మెల్యేల్లో బండ్ల కృష్ణమోహన్రెడ్డి, అరెకపూడి గాంధీ, సంజయ్, గూడెం మహిపాల్రెడ్డి, పోచారం శ్రీనివాస్రెడ్డి, ప్రకాశ్గౌడ్, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు శాసనసభాపతి గద్దం ప్రసాద్కుమార్కు లిఖితపూర్వకంగా సమాధానాలిచ్చారు. కానీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం సమాధానాలివ్వడానికి తమకు మరికొంత సమయం కావాలని స్పీకర్ను కోరినట్లు సమాచారం. అభివృద్ధి పనుల కోసమే : తమపై చేసిన ఆరోపణలపై 8 మంది ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణలో పలు లీగల్ జడ్జిమెంట్లను కూడా ఉదహరించినట్లు తెలిసింది. ప్రధానంగా తాము పార్టీ మారలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని, ఎక్కడా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్కు రాజీనామా చేయలేదని అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రిని కలిశామని ఆ సందర్భంగా మర్యాదపూర్వకంగా కండువా కప్పారని వివరించినట్లు సమాచారం. సీఎం స్థాయి వ్యక్తి కండువా కప్పుతున్నప్పుడు తిరస్కరించడం సంస్కారం కాదనే భావనతో కప్పుకున్నామని పైగా అది కాంగ్రెస్ పార్టీ కండువా కాదని అని 8 మంది ఎమ్మెల్యేలు వేర్వేరుగా వివరణ ఇచ్చినట్లు తెలిసింది.

**ఆ 8 మంది ఎమ్మెల్యేలు వీరే..**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి తన వివరణలో తానూ ఇప్పటికీ బీఆర్ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగానే పనిచేస్తున్నానని మా ఇంట్లో, కార్యాలయంలోనూ కేసీఆర్ ఫొటో ఉంటుందని తెలిపినట్లు సమాచారం. తన ట్విటర్ హ్యాండిల్లోనూ బీఆర్ఎస్ అనే ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా కొందరు నియోజకవర్గంలో ఫ్లెక్సీలు కడితే వారిపై చట్టపరంగా ఫిర్యాదు చేశానని కృష్ణమోహన్రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ను కలిసి తాను పార్టీ మారలేదని చెప్పానని సంబంధిత ఫిర్యాదు కాపీని, కేటీఆర్ను కలిసిన ఫొటోను జతపర్చుతూ స్పీకర్కు ఇచ్చిన వివరణలో పేర్కొన్నట్లు తెలిసింది. పార్టీ ఫిరాయింపు నోటీసులపై సమాధానాలిచ్చిన 8 మంది ఎమ్మెల్యేల వివరణలను ఫిర్యాదు చేసిన సంబంధిత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సభాపతి గద్దం ప్రసాద్కుమార్ పంపారు. బండ్ల కృష్ణమోహన్రెడ్డి వివరణను పల్లా రాజేశ్వర్రెడ్డికి, అరెకపూడి గాంధీ, ప్రకాశ్గౌడ్ల వివరణలను డాక్టర్ కల్వకుంట్ల సంజయ్కు, పోచారం శ్రీనివాస్రెడ్డి, సంజయ్ల వివరణలను జగదీశ్రెడ్డికి, గూడెం మహిపాల్రెడ్డి, కాలె యాదయ్యల సమాధానాలను చింతా ప్రభాకర్కు, తెల్లం వెంకట్రావు వివరణను కేపీ వివేకానందకు అందేటట్లుగా స్పీకర్ ఏర్పాట్లు చేశారు. మరింత గడువు కోరిన కడియం, దానం : సుప్రీంకోర్టుకు తాము సమాధానం ఇవ్వాల్సి ఉండటంతో ఎక్కువ సమయం తీసుకోకుండా మూడు రోజుల్లోగా వీటిపై అభ్యంతరాలుంటే చెప్పాలని సంబంధిత ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలకు స్పీకర్ సూచించారు. కడియం శ్రీహరి నుంచి వివరణ వచ్చాక కేపీ వివేకానందకు, దానం నాగేందర్ నుంచి వచ్చే సమాధానాన్ని పాడి కౌశిక్రెడ్డికి స్పీకర్ పంపే అవకాశం ఉంది. 13వ తేదీలోపు అభ్యంతరాలు : పార్టీ ఫిరాయింపు నోటీసులపై ఎమ్మెల్యేలిచ్చిన వివరణలను బీఆర్ఎస్ లీగల్ సెల్ పరిశీలనకు పంపింది. వారిపై ఫిర్యాదు చేసినప్పుడు తాము సమర్పించిన ఫొటోలు, వీడియోలు, పత్రికా కథనాలు ఇప్పుడు వివరణలో పేర్కొన్న అంశాలపై న్యాయ నిపుణులు విశ్లేషణ జరుపుతున్నారు. స్పీకర్ నిర్దేశించిన గడువులోగా ఈ 8 మంది ఎమ్మెల్యేల వివరణలపై సమగ్ర సమాధానాలను వేర్వేరుగా సభాపతికి సమర్పించనున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. సభాపతి నుంచి లేఖలు అందడంతో 13వ తేదీలోగా తమ అభ్యంతరాలను పంపేందుకు బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధమవుతోంది.

## అలయ్ బలయ్‌కి సీఎం రేవంత్‌కు ఆహ్వానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ . అక్టోబర్ 3 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తాను నిర్వహించే "అలయ్ బలయ్" కార్యక్రమానికి రండని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన లేఖ అందజేసిన బండారు దత్తాత్రేయ.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

● అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన
● హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు పడే సూచట్లున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి భారీ వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, నాగర్ కర్నూల్తో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని వాతావరణశాఖ వివరించింది.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు ఆదివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ...కోట్లాది రూపాయల ఫీజులు కాలేజీలకు ప్రభుత్వం బకాయి పడటం వల్ల అటు యాజమాన్యాలు ఇటు విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని గత నాలుగు సంవత్సరాలుగా సుమారు 8 వేల కోట్ల రూపాయలు ఫీజు పెండింగ్లో ఉన్నాయని అందువల్ల కాలేజీలు మూతపడే పరిస్థితి నెలకొన్నదని రాష్ట్రంలో పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ల బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సుమారు 15 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమవుతారని ఈనెల 15 నుంచి రాష్ట్రంలో అన్ని ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్యా కాలేజీలు 17 నుంచి డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని ప్రకటించారని ఇది చాలా బాధాకరమైన విషయం అని తెలంగాణలో నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా 20 రూపాయల కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని నిరుపేద కులాలైన బీసీలు చదువు దూరమైతే అభివృద్ధి ఎలా ఆయన ప్రశ్నించారు. గత కొంతకాలంగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర వ్యాపితంగా వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన స్పందన లేకపోవడం బాధాకరమైన ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిగా కూడా కొనసాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే ఫీజు బకాయి విడుదల చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకోకుండా వారు చదువుకు దూరం కాకుండా అటు కళాశాల యాజమాన్యాలకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన చర్య తీసుకోవాలని ఆయన సూచించారు.

# గద్వాల జిల్లా కేటీఆర్ సభ అట్టర్ ప్లాఫ్

● మైదానాన్ని అబద్ధాలకు అడ్డాగా మార్చిన ఘనుడు కేటీఆర్ ● అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్. సంపత్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గద్వాల జిల్లా కేటీఆర్ సభ అట్టర్ ప్లాప్ అని ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్ వ్యాఖ్యానించారు. గద్వాల్ కేటీఆర్ పర్యటనను ఉద్దేశించి ఘాటైన వాక్యాలు చేశారు. తేరు మైదానానికి ఓ చరిత్ర ఉందని దాన్ని కేటీఆర్ అబద్దాలకు అడ్డగా మార్చి ఈరోజు నడిగడ్డ ప్రతిష్టను దిగజార్చు పోయాడని సంపత్ కుమార్ అన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు అభివృద్ధిపై ఆలోచన లేదు అని వారికి ఫ్యూడలిస్టు ,శాడిస్ట్ రాజకీయాలు చేయడమే తప్ప ప్రజా సమస్యలపై అవగాహన లేదని అన్నారు. నిన్న సభలో కేటీఆర్ మాట్లాడుతూ గురుకుల హాస్టల్ లో ఎలుకలు దూరుతున్నాయని చేసిన విమర్శను తిప్పి కొట్టారు . కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రోజుల్లో నేను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కలిసి కొట్లాడి అలంపూర్ నియోజకవర్గానికి అత్యధిక గురుకులాలను తీసుకువచ్చానని గుర్తు చేశారు.

అలంపూర్ నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టలేదని ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలో 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇళ్ళకు నిర్విఘ్నంగా నిర్మాణం జరుగుతుంది అని ఇది ప్రజాపాలనకు ధర్పం పదుతుందని అన్నారు. .పదేళ్లు రాజకీయంలో మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఈరోజు రాష్ట్రం యొక్క ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడడం తగదు అని, పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ గురించి కూడా మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదని అన్నారు. ఎందుకంటే ఆ రోజు టిఆర్ఎస్ పరిపాలనలోనే ఆ కంపెనీకి స్వయంగా కేటీఆర్ చేతుల మీదుగా 9 పర్మిషన్లు ఇచ్చాడు అని అన్నారు. అప్పుడు బుద్ధి లేదా కెటిఆర్ అని ప్రశ్నించాడు. దళితులు బీసీల గురించి మాట్లాడే నైతికత కేటీఆర్ కి లేదని అన్నారు . గ్రూప్ 1 ఉద్యోగాలు అమ్ముకున్నారని కేటీఆర్ చేసిన ఆరోపణలకు బదులుగా ఒక్క సాక్ష్యం చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని సంపత్ కుమార్ గా నేను గాని దేనికైనా రెడీ అని సవాల్ విసిరారు. గట్టు లిఫ్ట్ కేవలం ఓట్ల కొరకు సీట్ల కొరకు వాడుకున్నారే తప్ప దాని పూర్తి చేయలేదని సంపత్ కుమార్ అన్నారు. సీడ్ పత్తి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేసింది నేను అని మొన్నటికి మొన్న రైతు కమిషన్ సభ్యుల సమక్షంలో రైతులతో మీటింగ్ పెట్టి వారికి న్యాయం చేయాలని చూసిన విషయాన్ని మరిచిపోయావా కేటీఆర్ అన్నారు. నిన్న జరిగిన గద్వాల్ సభ అబద్ధాలకు కేంద్రంగా ఉంది అని అట్టర్ ప్లాప్ అయిందని జనాన్ని సమీకరించడం కోసం డబ్బులు పంచడం ప్రజలందరూ చూశారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారని సంపత్ కుమార్ అన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న మంత్రి కాన్వాయ్ కారు....




సిద్దిపేట /కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాన్వాయ్ కి సంబంధించిన ఇన్నోవా క్రిష్ట అదుపుతప్పి డివైడర్ను ఢీకొన్న సంఘటన కుకునూరుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లి గ్రామ శివారులో లక్ష్మీ నరసింహ రెడీమిక్స్ వద్ద ఇన్నోవా క్రిష్ట అదుపుతప్పి డివైడర్ను ఢీకొని సిద్దిపేట పై రూట్లోకి వెళ్ళింది. వాహనంలో ప్రయాణిస్తున్న డ్రైవర్ మంజునాథ్ ఫోటోగ్రాఫర్ అటెండర్ గన్మెన్ సాంబశివరావు లకు ప్రమాదవశాత్తు ఎవరికి ప్రమాదం జరగలేదు. సిద్దిపేట వైపు వెళ్తున్న వాహనాలు ట్రాఫిక్ జామ్ కావడంతో కుకునూరుపల్లి పోలీసులు హెచ్ కె ఆర్ పెట్రోలింగ్ సిబ్బంది. ట్రాఫిక్ క్లియర్ చేసి ఆవాహనం తీసివేయడం జరిగింది.



"కలలు చూడండి...కేవలం నిద్రపోతున్నప్పుడు కనిపించే కలలు కాదు, మీకు నిద్రపోనివ్వని కలలు చూడండి." - అబ్దుల్ కలాం



"నీవు మారాలనుకుంటున్న ప్రపంచానికి నీవే మార్పు కావాలి."

- మహాత్మా గాంధీ



"లేచిపోయే మనసు ఉన్నవాడికి ఏదీ అసాధ్యం కాదు."

- వివేకానందుడు

# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినంకు సిద్ధమైన రాష్ట్రం

- ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి
- ఈ విషయంలో ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పలు పార్టీలు రెడీ
- తెలంగాణ విమోచన దినంగానే ఎందుకు అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాసాలు
- ఇటు బీఆర్ఎస్ పార్టీ నేతలు రె'ఢీ'



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజే తెలంగాణ విమోచన దినంగా పాటిస్తున్నాం. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగానే ఎందుకు జరుపుకోవాలి? అంటూ పలువురు వ్యాసాలు కూడా రాస్తుండడం ఈ రోజుకు ఉన్న ప్రత్యేకత కూడా. ఇటు బీఆర్ఎస్ నేతలు ఇందుకు వ్యతిరేకంగా రెడీ అవుతున్నారు. ఇలా ఇంకా చెప్పాలంటే.. హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నలభై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధ పోరాటం ఒక దశ మాత్రమే. వివిధ సంఘాల, పార్టీల, ప్రజాస్వామికవాదుల, రచయితల, ప్రజల సంఘటిత క్రమ–పరిణామ పోరాటమది. హైదరాబాదు సంస్థానంలో ప్రస్తుత తెలంగాణాతో పాటు మరాఠ్వాడ (మహారాష్ట్ర), బీదర్ (కర్ణాటక) ప్రాంతాలు ఉండేవి. 3 భాషా ప్రాంతాలకు చెందిన మొత్తం 16 జిల్లాలకు గాను 8 జిల్లాలు తెలంగాణా ప్రాంతానికి చెందినవి కాగా, మరాఠా, కన్నడ ప్రాంతాలకు చెందినవి 8 జిల్లాలుండేవి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. హైదరాబాదు రాజ్యాన్ని పాలిస్తున్న ఏడవ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజ్యాన్ని సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపైబడి దోపిడిచేయడం, ఇండ్లు తగలబెట్టడం నానా అరాచకాలు సృష్టించారు. %ళి2ర% అతని మతోన్మాద చర్యలు కోరలాల్చి, వెయ్యి నాల్కలతో విషం కక్కాయి. %ళి3ర% హీనమైన బతుకులు వెళ్ళదీస్తున్న జనం గురించి అస్సలు పట్టించుకోకుండా ప్రజల నుండి బలవంతంగా వసూలుచేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు చేసుకొనేవారు. దీనితో రామానందతీర్థ నేతృత్వంలో ఆర్యసమాజ్ ఉద్యమాలు, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు ఉధృతమయ్యాయి. మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమైన ఉద్యమం శరవేగంగా నైజాం సంస్థానం అంతటా విస్తరించింది. రావి నారాయణరెడ్డి, చంద్ర రాజేశ్వరరావు, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హనుమంతరావు, దాశరథి రంగాచార్య, కాళోజి నారాయణరావు, షోయబుల్లాఖాన్, సురవరం ప్రతాపరెడ్డి తదితర తెలంగాణ సాయుధ పోరాటయోధులు, వారికి స్ఫూర్తినిచ్చే కవులు, రచయితలు మూలంగా 1948లో ఉధృత రూపం దాల్చి చివరికి భారత ప్రభుత్వం సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 18న భారత్ యూనియన్లో విలీనం చేసుకునే వరకు కొనసాగింది.

**నిజాం పాలనలో దురాగతాలు**

నీ బాంచన్ కాల్మొక్త అంటూ బతుకులీడ్చిన ప్రజలు నిజాం పాలనపై ఎదురు తిరగడానికి అంతులేని దురాగతాలే కారణం. నిజాం పాలన చివరి దశలో మానవరక్తాన్ని తాగే రాకాసి మూకలైన రజాకారు దళాల దురాగతాలకు అంతు ఉండేదికాదు. రైతులు పండించిన పంటలకు కూడా వారికి దక్కనిచ్చేవారు కాదు. హిందూ మహిళలను నగ్నంగా బతుకమ్మ ఆడించేవారు. నిజాం పాలకులు ఉద్యమాలను ఆపడానికి ఉద్యమకారులను చిత్రహింసలకు గురిచేసేవారు. గోళ్ళ కింద గుండుసూదులు, బ్లేడ్లతో శరీరంపై కోసి గాయాలపై కారం పోసేవారు. సిగరెట్లతో కాల్చేవారు. బొటనవేళ్లకు తాళ్ళు కట్టి తలకిందులుగా వేలాడదీసేవారు. చెవులకు బరువులు కట్టడం, ఛాతీపై పెద్దబండలు పెట్టడ, కాగే నూనెలో వేళ్లు ముంచడం ఆనాడు సాధారణమైన శిక్షలు ప్రజల వద్ద నుంచి ముక్కుపిండి పన్నులు వసూలుచేసేవారు. ధాన్యాలను బలవంతంగా లాక్కొనేవారు. ప్రజలు తిండిలేక అలమటిస్తే పట్టించుకొనేవారు కాదు. నిజాంచే ఉసిగొల్పిన రజాకార్లు విచ్చలవిడిగా గ్రామాలపై పడి ఇండ్లు తగలబెట్టి, అందినకాడికి దోచుకొనేవారు. ఈ భయంకర పరిస్థితిని చూసి వందేమాతరం రామచంద్రరావు ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు నిజాం దుర్మార్గాలపై లేఖ అందించాడు. తమ జల్సాలకు విలాస జీవితానికి సరిపోయే విధంగా 90 రకాల పన్నులు విధించారు. ప్రజల బతుకు అధ్వాన్నమైంది. పన్నుల కట్టలేని పరిస్థితిలో గోళ్ళూడగొట్టారు. లెవీ కొలువకపోతే ఊరి మీద పడి రైతులు తినడానికి ఉంచుకున్న ధాన్యాన్ని దోచుకెళ్ళిన సంఘటనలనేకం. ఎదిరించినందుకు బైరాన్పల్లిలో 108 మందిని కాల్చి చంపారు, నిర్మల్లో వెయ్యిమందిని ఉరితీశారు, గాలిపెల్లిని తగులబెట్టారు. ఇలాంటి సంఘటనలు లెక్కలేనివి. శవాలను కూడా బూటుకాళ్ళతో తన్నిన నరహంతకులు, కిరాతకులు రజాకార్లు. నిజాం రాజుల దృష్టిలో ప్రజలంతా 'బాంచె'లు(బానిసలు). సామాజికంగా 'వెట్టి' అనే బానిసత్వ పద్ధతి అమల్లో ఉండింది. యార్జంగ్ నేతృత్వంలోని మజ్లిస్ ఇత్తెహాదుల్ బైనుల్ముస్లమీన్ సంస్థ బలవంతంగా హిందువులను ముస్లింమతంలోకి మార్పిడి చేసేది.

ఎదురు తిరిగిన వారిపై అరాచకంగా ప్రవర్తించేవారు. చెట్లకు కట్టేసి కింద మంటలు పెట్టేవారు, జనాన్ని వరసగా నిలబెట్టి తుపాకులతో కాల్చేవారు, బహిరంగంగా సామూహిక మానభంగాలు జరిపేవారు. దోపిడీ దృష్టి తప్ప స్థానిక ప్రజల పట్ల గౌరవం ఏమాత్రంలేదు. సంస్థాన ఉద్యోగాల్లో స్థానిక ప్రజల్ని పెట్టుకోకుండా ఉత్తర భారతం నుండి అపాకీలను రప్పించి నియమించారు. స్థానిక భాషల్ని, సంస్కృతులను అన్ని దశల్లోనూ నిర్దాక్షిణ్యంగా అణిచివేశారు. 'అరబ్బీ–అమృతం, పారశీ–తేనె ఉర్దూ–కండశర్కర, తక్కిన భాషలన్నీ ఒంటికాలికింది దుమ్ము' అని ఈసడించుకున్నారు. స్థానిక ఉర్దూను సైతం హీనంగా చూశారంటే తెలుగు పరిస్థితికి దిక్కులేదు. తుర్రేబాజ్ ఖాన్ , బందగి, షోయబుల్లాఖాన్ లాంటి అనేక మంది ముస్లింలు కూడా నిజాం నిరంకుశ పాలనలో హత్యచేయబడ్డారు. 1942లో షేక్ బందగి విస్నూర్ రాపాక రామచంద్రారెడ్డి అనే భూస్వామికి చెందిన గూండాలు హత్యచేశారు.

**సర్దార్ పటేల్ పాత్ర**

సైనిక చర్య విజయవంతం కావడానికి అప్పటి భారత హోంశాఖా మంత్రి సర్దార్ పటేల్ కృషి ఎంతో ఉంది. సర్దార్ వల్లభ్ భాయిపటేల్ రాజకీయ చతురతతో పోలీసు చర్య జరిపి నిజాం పాలనకు చరమగీతం పలికాడు. హైదరాబాదును ప్రత్యేక దేశంగా ఉంచాలని కనీసం పాకిస్తాన్లోనైన విలీనం చేయాలని విశ్వప్రయత్నం చేసిన నిజాం పన్నాగాలను పటేల్ బద్దలు కొట్టాడు. నిజాం ఐక్యరాజ్యసమితికి భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను కూడా పంపాడు. భారతదేశంపై పోరాటానికి విదేశాల నుంచి ఆయుధ దిగుమతికి ప్రయత్నాలు చేశాడు. అయినా అతని ఆటలు, నిజాం ప్రధాని లాయక్అలీ నాటకాలు పటేల్ ఎదుట పనిచేయలేదు. పోలీసు చర్యలో భాగంగా నలువైపులా నుంచి వస్తున్న భారత బలగాలను చూసి నిజాం కింగ్కోఠి నుంచి బయటకు వచ్చి భారత ప్రతినిధి కె.ఎం.మున్షీని కలిశాడు. అప్పటికే సమాచారసాధనాలు తెగిపోవడంతో ఎటూ అర్థంకాక కాళ్ళబేరానికి దిగాడు. లొంగుబాటుకు మించిన తరుణోపాయం లేదను మున్షీ చెప్పడంతో నిజాం ఒప్పుకోకతప్పలేదు. బొల్లారం వద్ద నిజాం నవాబు సర్దార్ పటేల్ ఎదుట తలవంచి లొంగిపోవడంతో 1948 సెప్టెంబరు 17న హైదరాబాదు రాజ్యం భారత యూనియన్లో విలీనమైంది. అప్పుడు ఇక్కడి ప్రజలకు అసలైన స్వాతంత్ర్యం లభించింది. నిజాం ప్రధాని లాయక్ అలీని తొలిగించడమే కాకుండా ప్రజలకు నరకయాతన చూపించిన ఖాసింరజ్వీని అరెస్టు చేశారు. ఆ తర్వాత హైదరాబాదు శాసనసభ రద్దుచేయబడింది. హైదరాబాదు రోడ్ల మీద ఇక తలెత్తుకు తిరగలేమని భావించిన లాయక్అలీ, ఖాసింరజ్వీలు మూటాముల్లెలు సర్దుకొని పాకిస్తాన్ పారిపోయారు.

**ఆపరేషన్ పోలో**

నిజాం సంస్థానంపై భారత ప్రభుత్వం జరిపిన సైనిక చర్యకు ఆపరేషన్ పోలో అని పేరు. జనరల్ జె.ఎన్.చౌదరి నేతృత్వంలో 1948 సెప్టెంబర్ 13న సైనిక చర్య మొదలైంది. సైన్యం రెండు భాగాలుగా విడిపోయి విజయవాడ నుంచి ఒకటి, బీదర్ దిశగా రెండోది కలిసింది. మొదటి రెండు రోజులు నిజాం సైన్యం తిరగబడినా ఆ తర్వాత క్షీణించింది. తాను ఓటమి అంచుల్లో ఉన్నట్లు గమనించి నిజాం నవాబు దిక్కుతోచని స్థితిలో లేక్వ్యూ అతిథి గృహంలో బంధించిన భారత ఏజెంట్ మున్షీని కలిసి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. దీనితో ఆపరేషన్ పోలో విజయవంతమైంది. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వాన ప్రారంభమైన దాడి సెప్టెంబర్ 17న నిజాం నవాబు లొంగిపోవడంతో పూర్తయింది. సెప్టెంబర్ 18న సైనిక చర్యకు నేతృత్వం వహించిన జె.ఎన్.చౌదరి సైనిక గవర్నర్గా పదవీ ప్రమాణం చేశాడు. ఎం.కె.వెల్లోడి ముఖ్యమంత్రిగా నియమించబడ్డాడు.

**ఉద్యమ స్ఫూర్తి ప్రధాతలు**

తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అనే తేడాలు లేకుండా తుపాకులు, బడిసెలు పట్టి రజాకార్ల మూకలను తరిమికొట్టారు. మహబూబ్ నగర్ జిల్లాలో అప్పంపల్లి, ఆదిలాబాదు జిల్లాలో నిర్మల్, సిర్పూర్, కరీంనగర్ జిల్లాలో మంథని, మహమ్మదాపూర్, నల్గొండ జిల్లాలో మల్లారెడ్డిగూడెం, నిజామాబాదు జిల్లా ఇందూరు, తదితర ప్రాంతాలలో పోరాటం పెద్ద ఎత్తున సాగింది. జమలాపురం కేశవరావు, లక్ష్మీనరసయ్య, ఆరుట్ల కమలాదేవి, రావి నారాయణరెడ్డి, ధర్మభిక్షం, చంద్ర రాజేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, షోయబ్ ఉల్లాఖాన్, మల్లు స్వరాజ్యం రాంజీగోండ్, విశ్వనాథ్ సూరి, దొడ్డి కొమరయ్య, బెల్లం నాగయ్య, కిషన్ మోదాని తదితరులు తెలంగాణ విమోచనానికి కృషిచేశారు. వీరందరి కృషి, దాశరథి, కాళోజీల కవితల స్ఫూర్తితో సామాన్య ప్రజలు సైతం ఊరుఊరున, వాడవాడన నిజాం పాలనపై తిరగబడ్డారు. కర్రలు, బరిసెలు, గుత్పలు, కారం ముంతలు, వడిసెలను ఆయుధాలుగా మలుచుకొని పోరాడారు. బర్మార్లు, తుపాకులను సంపాదించుకొని యుద్ధరంగంలోకి దిగారు.

**తెలంగాణ విముక్తి పోరాటంలో కొందరు మహిళలు**

**సుందరి:** 1914 జన్మించారు. మేడిచర్ల తాలుకా కొంపల్లి జన్మస్థలము. 10–8–1948 హైదరాబాదు సంస్థానము స్వతంత్ర భారతదేశంలో విలీనము కావాలని చేసిన పోరాటంలో నిర్బంధింప బడ్డారు. సికింద్రాబాదు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించింది.

**యశోదాబాయి**: హైదరాబాదు నివాసులు. భర్త ట్రేడ్ యూనియన్ నాయకుడైన రతీలాల్, ఆల్ ఇండియా మహిళా కాన్ఫరెన్స్ ప్రతినిధిగా ఉండి ఎంతో కృషిచేసారు. 15–8–1947లో హైదరాబాదు నగరములో నిజాము సంస్థానము భారత రాజ్యాంగంలో కలవాలని చేసిన ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా భారత జాతీయ జెండాను ఎగురవేసారు. నిజాము వ్యతిరేక చర్యగా నిర్బంధింపబడి 17–8–1947 నుంచి 19–9–1949 వరకు హైదరాబాదు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించింది.

అహల్యాబాయి: హైదరాబాదు నివాసము. 1929 ప్రాంతంలో జన్మించది. హైదరాబాదు సంస్థానము భారత రాజ్యాంగంలో కలవాలని చేసిన సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ప్రభుత్వం నిర్భధించింది. 5–9–1947 నుంచి 3–12–1947 వరకు 3నెలలు హైదరాబాదు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించింది.

**సార్జుబాయి** : 1909లో హైదరాబాదులో జన్మించింది. తండ్రి మోతిలాల్ విజయవార్గు. హిందీలో భూషన్ పాసై హిందీ టీచరుగా పనిచేసారు. స్టేట్ కాంగ్రెస్లో చేరి తెలంగాణా విముక్తికై ఎంతగానో కృషిచేసారు.

హైదరాబాదు సంస్థానము భారతరాజ్యాంగంలో విలీనం కావాలని 1947–48లో జరిగిన పోరాటంలో పాల్గొన్నందుకు 5–9–1947నుండి 30–5–1948 వరకు నిర్బంధింపబడ్డారు. హైదరాబాదు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించారు.

ఎన్.సత్యవతి:1916లో జన్మించారు. భర్త సుబ్రహ్మణ్యము . నివాస స్థలము హైదరాబాదు. భారత రాజ్యాంగంలో హైదరాబాదు సంస్థానము కలవాలని చేసిన సత్యాగ్రహంలో పాల్గొన్నారు. నిజాము ప్రభుత్వముచే నిర్భధింపబడి 26–9–1947నుండి 19–9–1948 వరకు హైదరాబాదు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించింది.

**కుమారిరాజం** : నివాసము ఆదిలాబాదు జిల్లా అసిఫాబాద్ తాలుకా బెల్లంపల్లి. భారత రాజ్యాంగంలో హైదరాబాదు సంస్థానము కలవాలని చేసిన ఉద్యమంలో పాల్గొన్నందుకుగాను 27–3–1948 నుంచి 18–4–1948 వరకు బెల్లంపల్లి పోలీసు స్టేషనులో నిర్బంధంలో ఉంది. తరువాత జైలు శిక్షవిధించారు. 19–4–48 నుంచి 17–8–48 వరకు అసిఫాబాద్ జైలులో శిక్ష అనుభవించింది.

**వివిధ జిల్లాలలో తెలంగాణ విమోచన పోరాటాలు**

**ఆదిలాబాదు జిల్లా**

ఆదిలాబాదు జిల్లాలో నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా ఊపిరిలూదిన వ్యక్తులుగా రాంజీ గోండు, కొమరంభీం ప్రసిద్ధి చెందినారు. నిర్మల్ కేంద్రంగా చేసుకొని ఎందరో పోరాటయోధులు రజాకార్లను ఎదిరించారు. బ్రిటీష్ వారికి తొత్తులుగా ఉంటూ నైజాం సంస్థానాన్ని నడిపించిన వారిపై తిరగబడ్డారు. జల్–జమీన్–జంగల్ కోసం గిరిజనుల తరపున పోరాడిన కొమరంభీం, రాంజీగోండుల పోరాటాలు, త్యాగాలు గుర్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 17న పలు రాజకీయ పార్టీలు పోటాపోటీ ఏర్పాట్లు చేసుకుంటాయి. రాంజీగోండుతో పాటు అతని వెయ్యిమంది అనుచరులను మర్రిచెట్టుకు సామూహికంగా ఉరితీశారు. ఆ మర్రి "గోండ్ మర్రి", "ఉరులమర్రి"గా ప్రసిద్ధిచెందింది. ఇదే వెయ్యి ఉరులమర్రి సంఘటనగా ప్రసిద్ధిచెందింది. ప్రస్తుతం ఆ చెట్టు లేదు. ఆ ప్రాంతంలో అమరవీరుల స్థూపం ఉంది. గోపిడి గంగారెడ్డి, గంగిశెట్టి విఠల్రావు, రాంపోశెట్టి, భీంరెడ్డి తదితరులు తెలంగాణ విమోచనోద్యమ పోరాటంలో ప్రాణాలు కోల్పోయారు. నిజాం సంస్థానంపై పోలీసు చర్య ప్రారంభమై విమోచన పూర్తయ్యే వరకు 5 రోజులపాటు ఆసిఫాబాదు వాసులు ప్రాణాలకు పణంగా పెట్టి అలుపెరుగని పోరాటం చేసి రజాకార్లను ముప్పుతిప్పలు పెట్టారు.

**కరీంనగర్ జిల్లా**

కరీంనగర్ జిల్లాలో తెలంగాణ విమోచన, సాయుధ పోరాటానికి హుస్నాబాదు మండలం మహ్మదాపూర్ గ్రామానికి ప్రత్యేక స్థానం ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలు సాయుధ పోరాటం బాటపట్టారు. నిజాం అరాచకాలు భరించలేక వారికి తరిమికొట్టేందుకు సిద్ధమయ్యారు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అనభేరి ప్రభాకరరావు, సింగిరెడ్డి భూపతిరెడ్డిల నాయకత్వంలో ప్రజాసైన్యం 1946 మార్చి 14న మహ్మదాపూర్ చేరగా నిజాం సైనికులు అత్యంత పాశవికంగా గుండ్ల వర్షం కురిపించారు. మంథనికి చెందిన రఘునాథరావు కాచే జిల్లాలో మొట్టమొదటి సత్యాగ్రహిగా నిజాం పాలనను వ్యతిరేకించి చరిత్ర సృష్టించాడు. దేశమంతటా ఆంగ్లేయుల పాలన నుంచి స్వేచ్ఛ పొందగా నిజాం సంస్థానం ప్రజలకు స్వాతంత్ర్యం లేకపోవడంతో నిజాం పాలనకు చరమగీతం పాడేందుకు మంథని సమరయోధులు ప్రాణాలు కూడా లెక్కచేయక ఉద్యమానికి ముందు ఉండి పోరాటాన్ని కొనసాగించారు.

రావి నారాయణరెడ్డి పిలుపుతో పనకంటి కిషన్ రావు, సువర్ణ ప్రభాకర్, చొప్పకంట్ల చంటయ్య, డి.రాజన్న, రాంపెల్లి కిష్టయ్య, ఎలిశెట్టి సీతారాం తదితరులు సాయుధ సంగ్రామంలో దూకి బెబ్బులి వలె గర్జించారు. శ్రీరాములు నేతృత్వంలోని బృందం స్ఫూర్తితో మహాదేవ్ పూర్ తాలుకాలోని ప్రజలు ఉద్యమంలోకి దూకారు. వేధింపులు అధికం కావడంతో శ్రీరాములు అజ్ఞాతంలోకి వెళ్ళి 1948 సెప్టెంబర్ 17న బయటకు వచ్చాడు. 1952 శాసనసభ ఎన్నికలలో శ్రీరాములు శాసనసభ్యుడిగా విజయం సాధించాడు.

**ఖమ్మం జిల్లా**

తెలంగాణా ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తూ భోగలాలసమైన, విలాసవంతమైన జీవితాలు గడిపే నిజాం నిరంకుశ పాలన రోజుల్లో ఖమ్మం జిల్లాలో విమోచన పోరాటం ఉధృతంగా సాగింది. ఇల్లెందు, బూర్గంపాడు, భద్రాచలం పరిధిలో రజాకార్లతో సాగించిన పోరాటం చారిత్రాత్మకం. అనేక ప్రజా ఉద్యమ దళాలకు తుమ్మ శేషయ్య, పాటి జగ్గయ్య, సుంకరి మల్లయ్య, దామినేని వేంకటేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. జమలాపురం కేశవరావు కలెక్టరేట్ కార్యాలయంలోని ఉద్యోగాన్ని వదిలి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడినాడు. బొమ్మకంటి సత్యనారాయణ రావు స్వచ్ఛందదళాన్ని ఏర్పాటుచేసి మతదురహంకారులైన రజాకార్లపై దాడులు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగం వెంగళరావు జాయిన్ ఇండియా ఉద్యమానికి ఖమ్మంలో నాయకత్వం వహించి రజాకార్లను ఎదుర్కొన్నాడు. మాజీ ఎమ్మెల్సీ కవి, నవలాకారుడైన హీరాలాల్ మోరియా జాయిన్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజలకు అండగా నిలబడ్డాడు.

**మెదక్ జిల్లా**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, విముక్తి కోసం జరిగిన పోరాటంలో మెదక్ జిల్లాకు చెందిన పలువులు యోధులు పాలుపంచుకున్నది. నైజామ్ పోలీసుల చిత్రహింసలు, నిర్బంధాలు, కారాగార శిక్షలకు కూడా లెక్కచేయకుండా పోరాటం కొనసాగించారు. ఆయుధాలను చేతపట్టి దాడులు చేస్తూ రజాకార్లను గడగడలాడించారు. నిజాం నవాబు హిందూ దేవాలయాలలో భజనలు చేయవద్దని హుకుం జారీచేస్తే దాన్ని ధిక్కరించి భజనలు చేశారు. నైజాం సర్కారు ఆజ్ఞలను ధిక్కరించి ఆగస్టు 15న జాతీయ జెండాలను రెపరెపలాడించారు.

మెదక్ పట్టణానికి చెందిన చోళ లింగయ్య ఇండియన్ నేషనల్ ఆర్మీలోని ఇంజనీర్ ఉద్యోగానికి రాజీనామా చేసి తనకున్న సైనిక పరిజ్ఞానంతో రజాకార్ల దాడులను తిప్పికొట్టడం కోసం రక్షణ దళాన్ని ఏర్పాటుచేశాడు. వెల్దుర్తి మాణిక్యరావు తన రచనల ద్వారా అక్షరాయుధాలను సంధించి నిజాంపై గళమెత్తాడు. అనేక పత్రికలలో వ్యాసాలు, కవితలు రాసి ప్రజలలో చైతన్యం నింపినాడు. మాణిక్యరావు రాసిన "రైతు పుస్తకం"ను నిజామ్ సర్కారు నిషేధించింది. తొలి ఆంధ్రమహాసభలు జిల్లాలోని జోగిపేటలోనే నిర్వహించారు. 1946లో జిల్లాలోని కందిలో ఈ సభలు జరిగాయి.

**నల్గొండ జిల్లా**

తెలంగాణ విమోచనోద్యమానికి బీజాలు పడింది నల్గొండ జిల్లాలోనే. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య,జాటోత్ ఠాను నాయక్,జాటోత్ దర్యా నాయక్ ల స్ఫూర్తితో ఎందరో పోరాటయోధులు తయారై నిరంకుశ నిజాంకు, అతడి తొత్తులైన రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారు. సాయుధ పోరాటంలో మొట్టమొదటిసారిగా నిజాం తూటాలకు అమరుడైన వ్యక్తిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో నిలిచాడు. విసునూరు ప్రాంతంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధీరత్వం పలువురికి మార్గదర్శకం చేసింది. నల్గొండ జిల్లాలో తెలంగాణా సాయుధ పోరాటానికి కేంద్రబిందువు మల్లారెడ్డి గూడెం. ఖాసింరజ్వీ నిరంకుశ విధానాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర మల్లారెడ్డి గూడెం పోరుబిడ్డలది. చిన్నపిల్లలు సైతం వరిసెలతో రాళ్ళు రువ్వి నైజాం నిరంకుశత్వాన్ని పారదోలేందుకు నడుం బిగించారు.

1946 డిసెంబరు 1న నిజాం మిలటరీ అకస్మాత్తుగా గ్రామంపై దాడిచేయగా రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన అప్పిరెడ్డి, ముంగి వీరయ్య, నందిరెడ్డి నర్సిరెడ్డి, అలుగుల వీరమ్మలు కాల్పులకు గురయ్యారు. వీరి మరణానంతరం నిజాం ప్రభుత్వం 400మందిని అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసింది. ఈ సంఘటన జిల్లా పోరాట చరిత్రలోనే ప్రధాన భూమిక వహించింది. ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, రేణికుంట రామిరెడ్డి కదలనుపాక ప్రాంతములో ఉద్యమానికి ఊపిరిపోశారు. కరీంనగర్ నుంచి వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డిలు ఉద్యమానికి దోహదపడ్డారు.

కొండవీటి రాధాకృష్ణ, కొండవీటి సత్తిరెడ్డి, రామలింగారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం, కోదాటి నారాయణరావు తదితరులు నిరంకుశ నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాడినారు.

# జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపే లక్ష్యం

- ఇందుకు అనుగుణంగా పనిచేయాలి
- ఎం ఎల్ ఏలు, పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హాజరైన మంత్రులు, పీసీసీ చీఫ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలు, మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇంచార్జ్ లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, వివిధ డివిజన్ల ఇంచార్జులుగా బాధ్యతలు హాజరైనారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక గెలుపు, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని, పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎంఎల్ఏ అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుందని, పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటానని సీఎం తెలిపారు.

# బైక్ పై మంత్రి సీతక్క

- ముందు ములుగు ఎస్పీ శబరిష్.. వెనుక మంత్రి సీతక్క
- మేడారం జాతర రహదారుల పరిశీలన
- అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హోదాను పక్కనపెట్టి బైక్ పై కలియ తిరిగి మేడారం జాతర రహదారులను పరిశీలించి పలు సూచనలు చేసిన మంత్రి సీతక్క. ములుగు జిల్లా మేడారం మహా జాతర ఏర్పాట్లను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క మేడారం పరిసర ప్రాంతాల్లో బైక్ పై పర్యటించి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. జాతర సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ట్రాఫిక్ జామ్లు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన ప్రత్యేక మార్గాలపై పోలీసు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రముఖుల రాకపోకల వల్ల భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జాతర ప్రాంతంలో వాహనాల కదలిక, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర వాహనాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా సమగ్ర ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అయితే హోదాను పక్కనపెట్టి మంత్రి సీతక్క ఎస్పీ బైక్ ప్రయాణించి మహా జాతర ఏర్పాట్లను పరిశీలించడంతో స్థానికులు జై సీతక్క అంటూ నినాదాలు చేశారు.

# కాంగ్రెస్‌లో చేరికలను ఆహ్వానించాం

- నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్లో చేరాలి
- మీడియా ముందు అంతర్గత విషయాలు మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పార్టీలో క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తప్పవని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి హెచ్చరించారు. ఆదివారం గాంధీభవన్లో క్రమశిక్షణ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా మల్లు రవి మీడియాతో మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై స్పందించారు. రాజగోపాల్ రెడ్డిపై ఫిర్యాదు వస్తే చర్చిస్తానని చెప్పుకొచ్చారు. రాజగోపాల్ రెడ్డిపై ఎవరో ఇంట్రెస్ట్ చూపిస్తే కమిటీ చర్చించదని స్పష్టం చేశారు. అలాగే, సిద్దిపేట డీసీసీ నర్సారెడ్డిపై గజ్వేల్ దళితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంపై నర్సారెడ్డిని వివరణ ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. పూజల హరికృష్ణపై ఫిర్యాదు వస్తే వివరణ అడిగామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్లో చేరికలను ఆహ్వానించామని తెలిపారు. ఇంట్రెస్ట్ ఉన్న నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్లో చేరాలని సూచించారు. మీడియా ముందు అంతర్గత విషయాలు మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు మల్లు రవి. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్లో చేర్చుకున్న ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించారా అని ప్రశ్నించారు. గత పదేళ్లు ఏం చేశారో కేటీఆర్ చూసుకోని తమను ప్రశ్నించాలని హితవు పలికారు. ఎమ్మెల్యేలు పార్టీ మారలేదంటే కేటీఆర్కు అంత ఇబ్బంది ఎందుకని మల్లు రవి నిలదీశారు.

# ఫీజు రియంబర్స్మెంట్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యం

## రేవంత్ మోసపూరిత వైఖరిని ఖండిస్తున్నాం : బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

తెలంగాణ బ్యూరో : 'ఫీజు రియంబర్స్మెంట్ 'పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మోసపూరిత పూరిత వైఖరిని ఖండిస్తున్నానని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రెండేళ్లుగా రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తుకుంటున్నా రేవంతు సర్కారు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది. దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు?

సోమవారం నుంచి నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్లు చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదు? 'అల్లరి చేయొద్దు' అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినంత మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఫీజు రీయింబర్స్ ఇవ్వడానికి లేని డబ్బులు ముఖ్యమంత్రి కమిషన్ల ప్రాజెక్టులకు ఎలా వస్తున్నాయి? ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు డిఏలు ఇవ్వమంటే 'నన్ను కోసుకొని తిన్న పైసలు లేవు' అని చెప్పిన ముఖ్యమంత్రి లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నాడు?

ఫ్యూచర్ సిటీకి 20వేల కోట్ల టెండర్లు..

ఒకవైపు కాళేశ్వరం కూలింది అంటూనే మల్లన్న సాగర్ నుంచి మూసిలో గోదావరి నీళ్లు పోసేందుకు 7000 కోట్ల టెండర్లు.. పిలిచారన్నారు. ఇందులో జిహెచ్ఎంసిలో హై లెవెల్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు నిర్మించేందుకు మరో ఏడు వేల కోట్ల టెండర్లు. ఫ్యూచర్ సిటీలో ఆరు లైన్ల రోడ్డు కోసం 5 వేల కోట్ల టెండర్లు. హెచ్ఎండిఏ లో 10,000 కోట్ల టెండర్లు. ఆర్ అండ్ బి లో 16 వేల కోట్ల టెండర్లు. గురుకులాలను గాలికి వదిలి, 25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ 4400 కోట్ల టెండర్లు. మూసి సుందరీకిరణకు లక్ష యాభై వేల కోట్ల టెండర్లు.. అంటున్నారని, ఇవి కమిషన్లు దండుకునేందుకు రెండున్నర లక్షల కోట్లకు టెండర్లు పిలుస్తున్న రేవంత్ రెడ్డి.. విద్యార్థుల చదువు పట్ల నీకు శ్రద్ధ లేదా? విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల ఆలోచన లేదా? ఫీజు రియంబర్స్మెంట్ విషయమై నేను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తే విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని, ఏ ఏడాదికి ఆ ఏడాది క్లియర్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సిగ్గులేకుండా మాట తప్పింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి ఆర్థిక మాంద్యాల్లోనూ ఫీజు రీయింబర్స్ మెంటు ఆపలేదు. తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ గారి పాలనలో 20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్ మెంటు చెల్లించారు. కాని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితులు తారుమారయ్యాయి. పెద్దమొత్తంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యాసంస్థలు నడిపించలేని పరిస్థితి వచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో సగానికి సగం జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి. బిల్లులు కట్టక పోవడంతో కరెంట్, వాటర్ కనెక్షన్లు కట్ చేస్తున్నారు.

ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ముఖం చాటేస్తున్నాయి. ఒకవైపు ఫీజు రీయింబర్స్మెంట్ రాక, మరోవైపు ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వచ్చింది. చేతగాని విధానాల వల్ల రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ పాఠశాలల్లో రెండు లక్షల మంది విద్యార్థులు పెరిగారు అని రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధం మాట్లాడారు. వాస్తవం ఏమిటంటే.. యూడైస్ రిపోర్ట్ ప్రకారం, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 47 వేల మంది పిల్లలు తగ్గారు. ఒకవైపు కేసీఆర్ పై కక్షతో గురుకులాలను, మరోవైపు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా ఉన్నత విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి వచ్చినా ఈ ప్రభుత్వానికి సిగ్గులేదు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి, కమిషన్లు పొందడంపై ఉన్న చిత్తశుద్ధి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడం పై లేదు. ఈ ప్రభుత్వానికి కమిషన్లు దండుకోవడంపై ఉన్న ధ్యాస, విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు పై లేదు. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ చేష్టలు అడిగి చూస్తుండడం దారుణం.



ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాటలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? గ్రీన్ చానెల్ లో నిధుల విడుదల అన్న మీ మాటలు నీటి మూటలేనా రేవంత్ రెడ్డి? అతి తక్కువ కాలంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన విద్యా శాఖ మంత్రి, ముఖ్య మంత్రిగా నువ్వు చరిత్రలో నిలిచిపోతావు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేదంటే విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై బిఆర్ఎస్ మరో పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నామని హరీష్ రావు అన్నారు.

# గ్రూప్-1పై ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కేటీఆర్

## నిరుద్యోగల కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న రేవంత్ సర్కార్

## ఎంపీ చామల కీరణ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రూప్–1 పరీక్షలపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. గ్రూప్–1 ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాకూడదని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పరీక్షలలో 563 అభ్యర్థుల దగ్గర 3 కోట్ల రూపాయల లెక్కన తీసుకొని ప్రభుత్వం వాళ్ళను ఎంపిక చేసిందని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగల కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఎంపీ చామల కీరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రుల, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకెళుతున్నామని పేర్కొన్నారు. 563 మంది పిల్లల తల్లిదండ్రులకు మూడు కోట్లు పెట్టే స్థోమత ఉంటుందా..? అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయని ప్రజలు బాధపడుతూ ఉండాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్కి.. గ్రూప్–1కు ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులు మీడియా ముందుకు వచ్చి బుద్ధి చెప్పాలని అన్నారు. నిన్న(శనివారం) కేటీఆర్ మాట్లాడిన మాటల్లో.. ప్రజలకు నిజం తెలియాలంటే 563 గ్రూపు–1 అభ్యర్థుల తల్లిదండ్రులు స్పందించాలని ఆయన కోరారు. ఇవాళ(ఆదివారం) తాను మాట్లాడిన తర్వాత తక్షణమే మీరు ఎక్కడుంటే అక్కడ వీడియోలు చెయ్యాలని చామల పిలుపునిచ్చారు. మీ ఆర్థిక స్థోమతను వీడియోలో వివరించాలని అన్నారు. రోడ్డు మీదికి రావాలి.. ప్రెస్మీట్లు పెట్టాలని సూచించారు. లేని సమస్యను సృష్టిస్తున్న కేటీఆర్ను చెప్పు దెబ్బలు కొట్టాలని చామల ధ్వజమెత్తారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 15 సెప్టెంబర్ 2025

suryaeditpage@gmail.com

## నేను..



నేను..
అద్దంలో చూస్తే ఒంటరి బిందువు ను
అందరిలో చూసుకుంటే మహా సింధువు ను
నాకోసం తలచినపుడు శకలాన్ని
నీ కోసం నిలిచినపుడు శిఖరాన్ని
నాకోసం గొంతు విప్పితే వాక్యాన్ని
నలుగురితో గొంతు కలిపితే కావ్యాన్ని
తరచి చూస్తే..
నేను,
విభిన్నత్వమూ ఏక దేహ జీవి ని కానేకాను
సమాజ దేహపు సమగ్ర ప్రాణి ని
సంపూర్ణ మానవుణ్ణి.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపి,
9440836931.

## "వంద కవులు - ఐదొందల మొగ్గలు" పుస్తకావిష్కరణ



ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని వందమంది కవులు రాసిన ఐదొందలు మొగ్గలు పుస్తకావిష్కరణ కార్యక్రమం సెప్టెంబర్ 7 న హైదరాబాద్ లోని బిర్లా ప్లాంటోరియంలో గల ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ప్రముఖ సాహిత్యవేత్త, ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ సంపాదకత్వంలో రూపొందిన " వంద కవులు - ఐదొందల మొగ్గలు" పుస్తకాన్ని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు వచ్చినప్పటికీ ఆలోచించే విధంగా ఉండే కవిత్వమే నిలుస్తుందన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డి మాట్లాడుతూ మహాకవుల జయంతి ఉత్సవాలను జరుపుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. పుస్తక సంపాదకులు పొట్లూరి హరికృష్ణ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మొగ్గలు ప్రక్రియ అచిరకాలంలోనే మంచి గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు సాహితి అధ్యక్షులు, మొగ్గలు ప్రక్రియ రూపకర్త డా.భీంపల్లి శ్రీకాంత్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కవికి మొగ్గల పుస్తకం, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాళోజీ జయంతిని పురస్కరించుకుని భీంపల్లి శ్రీకాంత్ కు కాళోజీ సాహిత్య పురస్కారాన్ని అందజేశారు.

## కళంక కాముకత



వారి ముఖాల్లో ఎప్పుడూ
ఎలాంటి భావం మెరవదు.
చేతులు ఎప్పుడూ కదలవు.
నోటినుంచి ఒక్కమాటరాదు
చలనంలేని ఆ కఠినత్వం,
మాటలు లేని ఆ నిశ్శబ్దం,
బ్రతికున్న శవంలా అనిపిస్తుంది.
నిష్కళంకత అనేది విగ్రహాలకే సరిపోద్ది.
మనిషికి తడబాటే అందం.
లోపభూయిష్టతే తనలో వినిపించే
మహాద్భుత సంగీతం.
తప్పులను కుప్పలు తెప్పలుగా చేసేవాడే
కొత్తదారులు వేయగలడు.
తిరిగి, వాటిని చిందరవందరగా
చేయనూగలడు.
అప్పుడేకదా అవి కొత్తఅందాలు
పులుముకునేది.
అపరాధ నాద సౌందర్యమే
కొత్త స్వరాలు పుట్టించగలదు.
తప్పిదమే శిఖరాలను
చేర్చగలిగే సోపానంగా మారగలదు.
లోపాల విలాపమే మానవత.
తప్పుల తాపమే సృజన.
అసంపూర్ణతే సంపూర్ణత
అదే కళంక కాముకత.

శ్రీనుపైండ్ల, 9394450105

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# పూతన, శకటాసుర,తృణావర్తుల సంహారం చేసిన చిన్ని కృష్ణుడు

## శ్రీ మహాభాగవత కథ-52





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమ్మతరుని పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్వ్యప్తి 'జ్వాలా' మతినై

కంసుడు పంపిన పూతన అనే రాక్షసి శ్రీమహావిష్ణువు అవతరించిన వ్రేపల్లెకు ఆకాశమార్గాన వచ్చింది. మారురూపంలో, అందమైన యువతి వేషాన్ని ధరించి,ఇల్లిల్లూ పసివారిని వెతకుతూ, బాలకృష్ణుడు వున్న నందగోపుడి ఇంటికి నిస్సంకోచంగా వచ్చింది పూతన. ఆమెను చూసిన గోపికలు, ఆమె అందానికి ఆశ్చర్యపోయి, శృంగార వేషంలో వచ్చిన లక్ష్మీదేవేమో ఈమె అని భావించారు. ఇంట్లో పడుకున్న పరాత్పరుడిని చూసింది. ఆమె బాలింత వేషంతో చనులకు విషం పూసుకుని తనను చేరడానికి వచ్చిన విషయాన్ని గ్రహించాడు చిన్ని కృష్ణుడు. గురకపెట్టుతూ నిద్రిస్తున్నవాడిలాగా నటించసాగాడు. పూతన బాలుడిని ఎత్తుకుని ముద్దాడుతూ రొమ్ముకు అదుముకుని పాలివ్వడానికి సిద్ధపడింది. యశోదారోహిణులు వారిస్తున్నా, వారి మాటలు లక్ష్యం చేయలేదు. తన చన్ను బాలుడి నోట్లో పెట్టింది.

బాలకృష్ణుడు మెల్లగా కన్నులు విప్పి, ఓరకంటితో చూశాడు. బద్ధకంగా ఆవులించాడు. పూతన చంనును పట్టుకుని గుటుకు-గుటుకుమంటూ, రెండు గుక్కలలో ఆమె శరీరంలోని సత్తువంతా పీల్చేసి, చివరకు ప్రాణాలను కూడా పీల్చేశాడు. భయంకరమైన ధ్వనితో పూతన నేలమీద పడిపోయింది. దాని పర్వతాకృతి దేహాన్ని చూసి గొల్లలంతా భయపడుతూ దూరదూరంగా వుండిపోయారు. ఆ మాయలాడి పొట్టమీద ఆడుకుంటున్న చిన్నవాడిని రోహిణీ, యశోదలు ఎత్తుకున్నారు. అతడి అవయవాలకు గోమయాన్ని పట్టించారు. గోపకాంతలు బాలుడికి రక్షకట్టుతూ, విష్ణునామస్మరణం చదువుతూ దీవించారు. యశోదాదేవి చన్ను ఇస్తూ జోలపాడి నిదురపుచ్చింది. ఆ తరువాత నందుడు, మొదలైన గోపకులు వచ్చి, పూతన కళేబరాన్ని గొడ్డళ్లతో నరికి దూరంగా దహనం చేశారు.

చిన్ని కృష్ణుడు ఒత్తిగిలి బోర్లాపడుతున్నాడని, వేడుకతో, అతడి పుట్టిన నక్షత్రం రోజున పొరుగునున్న గోపికలను పేరంటానికి పిలిచింది యశోద. వేడుక అయిన తరువాత బాలుడిని పానుపు మీద పడుకోబెట్టి నిదురపుచ్చింది. నిద్రలేవగానే బాలుడికి ఆకలేసి, మృదువైన తన పాదంతో, పక్కనున్న ఒకానొక బండిని తన్నాడు. అలా తన్నేసరికి ఆ బండి ఒక్కసారిగా పైకి ఎగిరి నేలమీద పడింది. ముక్కలు-ముక్కలుగా అయిపోయింది. బండి అమాంతంగా గాలిలోకి లేచిందని పక్కనే ఆడుకుంటున్న బాలురన్నారు. బాలుడి ఏడుపు విని, యశోద పరుగెత్తుకుంటూ వచ్చి, పిల్లవాడికి చన్ను కుడిపింది.

ఒకనాడు యశోద బాలకృష్ణుడిని తన తొడమీద పెట్టుకుని ముద్దాడుతుంటే, ఆ శిశువు చాలా బరువుగా అనిపించాడు. అప్పుడామె ఒడి నుండి నేలమీదకు దించింది. ఇంతలోనే, తృణావర్తుడు అనే రాక్షసుడు, కంసుడు పంపగా, చల్లటి సుడి గాలి రూపంలో, వింతగొల్పుతూ అక్కడికి వచ్చి, శిశువును ఎగరేసుకుని పోయిం ది. ఆ సుడిగాలి వేగానికి, భయంకర ధ్వనికి దిక్కులు దద్దరిల్లాయి. యశోదాదేవి ఇది చూసి, కన్నీరు మున్నేరుగా ఏడ్వసాగింది. ఆమెతో పాటే గోపస్త్రీలు కూడా విలపించసాగారు. గాలిరూపంలో వచ్చిన రాక్షసుడు బాలకృష్ణుడిని ఆకాశమార్గంలో చాలా దూరం తీసుకుపోయాడు. క్రమక్రమంగా బాలుడు బరువెక్కసాగాడు. ఆ బరువు మోయలేకపోయాడు రాక్షసుడు. వాడి మెడను పట్టుకుని కొండంత బరువుతో కిందకు వేల్లాడాడు చిన్ని కృష్ణుడు. రాక్షసుడు గిలగిలలాడసాగాడు. చివరకు కంసుడి అనుచరుడు తృణావర్తుడు నేలకూలాడు. ఇది చూసి గోపకాంతలు పరుగెత్తారు అక్కడికి. వాడి రొమ్ముమీద ఆడుకుంటున్న బాలుడిని ఎత్తుకున్నారు.

ఒకనాడు యశోద ముద్దుల కృష్ణుడిని చేరదీసి ఒడిలో కూర్చొబెట్టుకుని, ముద్దాడి పాలు తాగించి, ప్రేమతో ముఖాన్ని నిమిరింది. అప్పుడు బాలుడు నిద్ర వస్తున్నట్లుగా ఆవులించాడు. అప్పుడా నోరు గుహద్వారం లాగా అగుపించి, అందులో సముద్రాలు, దిక్కులు, నేల, అడవులు, దీవులు, కొండలు, నదులు, గాలి, సూర్యుడు, చంద్రుడు, అగ్ని, ఆకాశం, నక్షత్రాలు,గ్రహాలూ, లోకాలు, సమస్త ప్రాణికోటి సమూహం కనిపించాయి. ఆమె కన్నులు అరమోడ్పులు కాగా నివ్వెరపోయింది.

ఇదిలా వుండగా ఒకనాడు యాదవ పురోహితుడైన గర్గుడు, వాసుదేవుడు పంప గా వ్రేపల్లెకు వచ్చాడు. ఆయన్ను ఉచితరీతిన సత్కరించాడు నందుడు. ఆయన రాకకు కారణం అడిగాడు. కుమారులిద్దరికీ వేదోక్త మంత్రాలతో నామకరణం చేయమని గర్గుడిని కోరాడు నందుడు. ఇలా చెప్పి తన కుమారుడిని, రోహిణి కుమారుడిని గర్గ మహర్షికి చూపించాడు. కంసుడికి ఇక్కడి విషయాలు తెలిసే ప్రమాదమున్నందున పసివారి సంస్కారాలు రహస్యంగా చేయడం మంచిదని అన్నాడు గర్గుడు. తరువాత ముందుగా రోహిణీదేవి కుమారుడికి నామకరణం చేశాడు. అతడి పేరు రాముడని, బలరాముడుగా ప్రసిద్ధికెక్కుతాడని చెప్పాడు. సంకర్షణుడుగా కూడా పిలవబడుటాడని అన్నాడు.

ఆ తరువాత కృష్ణుడిని చూసి,నల్లటి వర్ణం కలవాడు కాబట్టి అతడిని కృష్ణుడని పిలవమని, వసుదేవుడికి పుట్టాడు కాబట్టి వాసుదేవుడు అని కూడా అంటారని అన్నాడు గర్గుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# అమరమ్" కవిత్వం సామాజిక నేపథ్యం




అనంతపురం వాస్తవ్యులు ' తెలుగు వెలుగు ' సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు టి వి రెడ్డి గారు. తాను రచించిన " అమరమ్ " సంపుటిలో గల సాహిత్యం ఎంతో స్ఫూర్తివంతమైనది. తాను ఒక సామాజిక కార్యకర్తగా వుంటూ ఎన్నో అనుభవాలను వాక్యాలుగా నిర్మాణం చేసి కవితలుగా కూర్చడం జరిగింది. తన పంతొమ్మిదవ ఏటనే ఏ పి ఎస్ ఆర్టీసీలో శ్రామిక్ ఉద్యోగిగా చేరినా ఎన్నో సభలు సమావేశాలకు హాజరు అవుతుండేవారు సమాజ హితం కోరే సాహిత్యాన్ని పాఠకుల్లోకి తీసుకువెళ్ళాలనే సంకల్పంతో తెలుగు వెలుగు సంస్థ పెట్టి వాటి ద్వారా వాట్సాప్ కవితా పోటీలు నిర్వహిస్తూ విజేతలకు ప్రశంసా పత్రాలతో బాటు నగదు బహుమతి కూడా ఇచ్చారు. నేటికీ తెలుగు వెలుగు సాహితీ సంస్థ సమక్షంలో అనేక పుస్తకావిష్కరణలు కవి సమ్మేళనాలు నిర్వహించడం జరిగింది. జీవితానుభవ పాఠాలనే కవనాలుగా మలుచుకుని సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సాహిత్యానికి పెద్ద పీట వేసారు. అనేక సన్మానాలు సత్కారాలు అందుకున్నారు. అమరమ్ అనే పేరుతో మీ త్యాగం వృథా పోదు అనే క్యాప్షన్ తో పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అందులోని ప్రతి కవిత ఆలోచింపజేసే విధంగాను సామాజిక చైతన్యంతో బాటు బాధ్యతలను విలువలను తెలియపరిచే విధంగా రాయడం జరిగింది. ఆర్ టి సి రిటైర్మెంట్ విశ్రాంత ఉద్యోగిగా వుంటూ సాహిత్య అవలోకనంలో అవిశ్రాంత శ్రామికుడిగా ముందుకు అడుగులేస్తున్నారు.

రచయిత టి వి రెడ్డి గారు రచించిన " అమరమ్" సంపుటిలో చాలా చక్కటి కవిత్వాన్ని కూర్చడమే కాకుండా విలువలు గల భావానికి పునాది రాళ్ళగా వాక్యాలను నిర్మాణం చేయడం జరిగింది. పుస్తకంలో మొదటి కవిత రైతు జీవన విధానంతో మొదలు పెట్టారు ' హలమే నీ ఆత్మస్థైర్యం ' అను శీర్షికతో ఆరుగాలం కష్టం చేసే రైతు యొక్క జీవన సరళిని కవిత్వీకరించారు రైతు పడే బాధను కలిగే నష్టాలను తెలియపరిచారు.

" ఉద్యమానికి ఊపిరినై" అనే శీర్షికతో రాసిన కవితలో ' అంతర్జాతీయ అగ్ర రాజ్యాలు - ఆధిపత్య పోరుకు ఎగసి పడుతుంటే - స్వరాజ్యం స్వార్థ ప్రయోజనాల పోరులో - మిడిసి పడుతోంది ' అంటూ రాజ్యాధికార నిర్మాణంలో అవకతవకలను కూలంకషంగా బయట పెట్టడం జరిగింది. ఆధిపత్య పోరు యొక్క ఉద్దేశం స్వార్థ ప్రయోజనాల కోసం పాటుపడే తీరును ఈ రెండు వాక్యాల్లో ఎండగట్టారు. " నలుగుతున్న న్యాయం " శీర్షికతో ' త్యాగాలకు ప్రతిరూపం - పోరాటాలకు రణక్షేత్రం - దశా నిర్దేశాలకు దిక్సూచి - స్వర్ణ సామ్రాజ్యంగా వెలుగొందిన - పసిడి భూమి మన భారతావని ' అంటూ త్యాగాలకు పోరాటాలకు రణ క్షేత్రంగా నిలబడుతూ ఉద్యమాలకు దిక్సూచిగా వుందంటూ బంగారు భారతావని జగతికే మార్గదర్శకం అంటూ ఈ కవితలో ప్రస్తావించారు.

అలాగే " ఓ మజిలీ " " ప్రశ్నిస్తున్నాం" " ఉదయించే పిడికెళ్ళు" ఇలా ప్రతి శీర్షికలోను ప్రశ్నించే తత్వాన్ని ఇమిడ్చి సామాజిక కోణంలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వచన కవిత్వాన్ని ఈ అమరమ్ పుస్తకంలో పొందుపరిచారు టి వి రెడ్డి గారు. ఈ ఆధునిక జీవన విధానంలో ఎన్నో ఒడిదుడు కులు ఏర్పడుతుంటాయి మనిషిని మనిషిగా ప్రశ్నించే భావజాలాన్ని కవిత్వీకరించిన టి వి రెడ్డి గారు సామాన్య కుటుంబం నుంచి వచ్చి అసమాన్య ప్రతిభతో సాహితీ లోకంలో తనకంటూ ఒక పేరును సంపాదించుకున్నారు. ఆరోగ్య రిత్యా సహకారం అందకపోయినా సాహిత్యమే తనకు ప్రపంచంగా సామాజిక సాహిత్య సేవలో నిరంతరం పాల్గొంటూ " అమరమ్ " అనే సంపుటిని వెలువరించారు.

సమీక్షకులు: నరెద్దుల రాజారెడ్డి , 9666016636

# మనసు కాన్వాసుపై రంగులద్దిన కుంచెలు




కొన్ని వేల ఆలోచనలు రగిలితేనే చక్కని కవిత్వం పుడుతుంది. అలాంటి కవిత్వాన్ని మనసాకాశంలో విహరింపజేస్తే ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. ఉద్యోగ బాధ్యతలను, గృహిణి బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ చక్కని కవిత్వం రాస్తున్నారు సత్య చాగంటి గారు. తన నేస్తాలైన అక్షరాలానే ఆలింగనం చేసుకొని కొత్త కొత్త రంగులు దిద్ది నచ్చిన రూపాలతో అభివ్యక్తం చేయటం చేశారు కవయిత్రి. అంశం ఏదైనా పాఠకుని మనసుని రంజింపజేయటమే సత్య చాగంటి గారి ప్రత్యేకత. సీనియర్ జర్నలిస్టు,రచయిత సత్యాజి గారు, శాంతికృష్ణ గారి ముందుమాటలతో మన ముందుకు తెచ్చిన 'రంగులద్దని కుంచెలు' కవితా సంపుటి ఎవరైనా అభినందించక మానరు. ఈ కవిత సంపుటిని పరిశీలించినట్లయితే ఈ కవితా సంపుటి వాళ్ల నాన్నగారికి అంకితం చేస్తూ మొదటి కవిత కాగా, రెండో కవితగా అమ్మ గురించి, మూడవ కవితగా గురువులను గుర్తుచేసుకున్నారు.

నేటి సమాజపు తీరును కళ్లకు కట్టినట్లు ""మానవ సంబంధాలు"" కవితలో చెప్పారు. "ఎక్కడ చూసినా అలంకరణ, ఆర్భాటాలకే పెద్ద పేట/ ఆత్మీయ పలకరింపులకై ప్రతి చోటా వెతుకులాటలంటూ" కవితను మొదలు పెట్టటం నిజంగా నేటి వ్యవస్థకు అద్దం పట్టింది. నిజాయితీకి విలువలేదు. పక్కవారితో మాట్లాడే తీరికలేదు. "నోట్ల కట్టల వేటలు తప్ప /నైతిక విలువల మాటే లేదంటూ " మనుషుల్లో నైతిక విలువలు ఎలా కనుమ కనుమరుగుతున్నాయో చెబుతూ, అవసరాలకు మించి డబ్బువైపు మనిషి పరుగులు పెడుతూనే ఉన్నాడు. యంత్రాలతో సహవాసం చేస్తున్న మనిషి కూడా మర మనిషి వలె మారి మమతానురాగాలకు దూరమైపోతున్నాడని వాపోయారు. "దైవమా వరమియ్యవా" అనే కవితలో మనిషికి-ప్రకృతికి ఉన్న బంధాన్ని చాలా చక్కగా చెబుతూ. చెంబుడు నీళ్లతో చెమరిస్తే చాలు/ సంబరంతో ముంగిట వసంతాన్ని కుమ్మరిస్తాం/ మండుటెండలో మేము మగ్గిపోతూ/ మానవత్వంతో ఎందరికో నీడలనవుతాం!" అంటారు.చెట్ల యొక్క గొప్పతనం కోసం ఇంకేం రాయగలం ఇంతకన్నా. ఏ స్వార్థం ఆశించకుండా నిస్వార్థంగా చెట్లు తనకున్నవన్నీ మనిషికి అందిస్తాయి. తనను బాధించిన కూడా ప్రతీకారం తీర్చుకోలేని జీవులు చెట్లు. నాకు ప్రాణం ఉందని మీరు మరిచారు. దయ లేని మనుషుల్లారా మిమ్మల్ని నిలదీయాలని ఉందని చెట్ల యొక్క మనోవేదనను చాలా చక్కగా ఆవిష్కరించారు. మనిషిలో కూరుకుపోయిన కోపం, ద్వేషాల గురించి "పూలు -ముళ్ళు" కవితలో చెబుతూ ' ఆవేశానికి కళ్లెం వేసి అరక్షణం ఆలోచించగలిగితే అడుగు ముందుకు వేసి/ అరమరికలకు కారణాన్ని అన్వేషిస్తే/ ఆగిపోవా ఎన్నో అంతర్యుద్ధాలు అంటారు కవయిత్రి. ఎంత పరిపూర్ణమైన ఆలోచన ఇది. పూర్వం పెద్దలు ఏదైనా గొడవ జరిగితే ఇద్దరినీ కూర్చోబెట్టి మాట్లాడి, సర్దిచెప్పి వారి జీవితాల్లో మరల వెన్నెలను కాయించేవారు. నేడు ఆవేశపు ఆలోచనలతో ముందు చూపులేని అపార్థాలకు చోటుచ్చి చక్కనైన జీవితాలను చీకటమయం చేసుకుంటున్నారు. ఇలా జీవితం చీకటమయం కాకుండానే జీవితానికి చక్కని మార్గాలు అన్వేషించగలిగితే జీవితం బంగారుమయం చేసుకోగలమని చెబుతారు.

సెల్ ఫోన్ గురించి "నువ్వా చ్చాక" కవితలో చెబుతూ ఏకాంతాన్ని అలవాటు చేసి /బంధాల మధ్యనే ఏకాకిని చేసేసావు అంటారు నిజమే కదా! నేటి సెల్ ఫోన్ కోసం ఈ ఒక్క వాక్యం చాలు. ఆధునిక కాలంలో మనిషి జీవిత మనుగడను సెల్ ఫోన్ ఎలా శాసిస్తుందో మనందరికీ తెలిసిందే. ఈమధ్య సెల్ ఫోన్ వాడకం ఎక్కువ అవ్వటం వలన మనిషిలో అలసటను తగ్గించి,అలసత్వాన్ని పెంచేసిందంటూనే నువ్వొచ్చాక ఉత్తరం జాడ మాయమైపోయిందంటారు.

ఓటమికి కృంగిపోయి నిరాశను భుజానా వేసుకొని కూర్చుంటే ఏమి సాధించలేవంటూ "ఆత్మాన్వేషణ" కవితలో ప్రేరణ కలిగించారు." పచ్చదనం కోల్పోయిన మోడే మళ్ళీ చిగురించగలిగినప్పుడు ఎంతో మేధస్సు కలిగిన నీవు ఏమి సాధించాలో ఆలోచించుకో. ఎంతటి ప్రయాణమైన ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. నీలో దాగున్నా శక్తులను బయటకు తీసి, దృఢ సంకల్పంతో నిలబడి అడుగులు ముందుకు వేయగలిగితే విజయం నీకు సలాం కొడుతుందని మంచి ప్రేరణ కలిగించారు.

పర్యావరణాన్ని సరిగా కాపాడుకోలేకపోతే ఎదురయ్యే పరిస్థితులను" గ్రీష్మ దండన "అనే కవితలో హెచ్చరించారు. మనిషి నాగరికత మోజులో అరణ్య హత్యలకు ప్రకృతి వేస్తున్న శిక్షే ఈ గ్రీష్మ దండన. పచ్చని వనాలకు ప్రాణం హరించి కాంక్రీట్ మేడలు కట్టుకొని జలాలను వ్యర్థాలతో కప్పేస్తుంటే గ్లోబల్ వార్మింగ్ కాకుండా, కూల్ వార్నింగ్ వస్తుందా అనే హెచ్చరించారు. అందుకే ప్రకృతిని ఎంత బాగా కాపాడితే దాని నుండి మనం రక్షించబడతాం అని అంటారు. ప్రకృతి పై కనికరం చూపించకపోతే, ప్రకృతి అందించే రిటర్న్ గిఫ్ట్ చాలా దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.

జీవితమే ఒక పుస్తకం అయితే అందులో ముందుమాట జననం, ముగింపు వాక్యం మరణం అని, అవి రెండూ మనం ఎవరికి వారు రాసుకోలేం గానీ మిగిలిన పేజీలన్నీ మనకు నచ్చిన విధంగా రాసుకోగలం . స్వార్థపు సిరాతో రాస్తే, సరి చేయలేని బంధాలు ఎన్నో అక్షర దోషాల్లా కనిపించి వెక్కిరిస్తాయని, మానవత్వపు సిరాతో రాస్తే జీవితం పరిమళిస్తుందని చాలా చక్కగా జీవిత పుస్తకాన్ని "పఠించలేని ప్రచురణ "కవితలో చాలా కవితాత్మకంగా వివరించడం జరిగింది. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు ఊహకు అందనిదే జీవితమంటూ " నిత్య బాటసారి" కవితలో చాలా చక్కగా చెప్పారు కవయిత్రి. జీవితం సాఫీగా సాగిపోయే రహదారి కాదు. కడలిపై పడవ ప్రయాణం లాంటిది జీవితం అంటారు. కడలిపై వచ్చే ప్రతి అలను చాకచక్యంగా ఎదుర్కొంటేనే జీవితమనే పడవ ముందుకు వెళుతుందని, నిత్యం అనుభవాలతో అవరోధాలను ఎదుర్కొని ముందుకు కదలటమే జీవితం అంటారు.

" అంతర్సమీక్ష "కవితలో జీవితానికి గెలుపు, ఓటములు సహజం. గెలుపు వస్తే సంబరపడిపోవటం,ఓటమి ఎదురైతే కృంగిపోవటం కాదు. గెలుపు ఓటములను స్థిరంగా తీసుకొని నిలబడటమే జీవితం. ఓటమి ఎదురైనప్పుడు ఓరిమితో ఆలోచనలు అదిమిపట్టి, ఓర కంటితో గమనాన్ని పసిగట్టి, ఒడుపుగా దూసుకెళ్లే చాకచక్యం నేర్చుకోవాలంటారు కవయిత్రి. అయితే కాలాన్ని నిందించకుండా నీ లోపాలను గమనించి, ఓర్పుగా నేర్పుతో గమ్యం వెంబడి అడుగులేస్తే విజయం నీ సొంతమవుతుందనాం టారు.

మనిషిలో మానవత్వం కనుమరుగైపోతుందని స్వార్థంతో గుండెకున్న నాలుగు గదిలో నిండిపోయాయని, మనిషి మంచి కోసం మరో గది కావాలంటూ రాసిన కవిత" అయిదో గది కావాలి" "ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న రాక్షసత్వం, స్వార్థం,స్వార్థ చింతన, వ్యసనాలు,కక్షలపై ఒకింత అసహనం వ్యక్తం చేస్తూ వాటి వలన మిగిలిన వారు ఎలా బలవుతున్నారో ఈ కవితలో చాలా చక్కగా వివరించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ సంపుటిలో ఇంకా ఎన్నో కవితలు మిమ్మల్ని అలరిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ఒకింత ఆశ్చర్యాన్ని కలిస్తాయి. సత్య చాగంటి గారు రాసిన ప్రతి కవిత ఓ ప్రత్యేకమైనది చెప్పవచ్చు. ఈ కవితా సంపుటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సినది కవితా శీర్షికలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. నూతన ఆలోచనలతో ప్రతి కవితకు శీర్షిక పెట్టారు . చాలా అభినవీయమైన అంశం. చాలా కవితా వాక్యాలలో ప్రాసలు కనిపిస్తాయి. ఈ ప్రాసలు సహజ సిద్ధంగా వచ్చినవే తప్ప ప్రత్యేకంగా చొప్పించినవి కాదని సంపుటి చదివిన ఎవరికైనా అర్థమవుతుంది. ఈ సంపుటిని పూర్తిగా పరిశీలించినట్లయితే సత్య చాగంటి గారు జీవితం పై సరైన అవగాహన, సరైన ఆలోచన ఉంది.ఆమె తన చుట్టూ జరుగుతున్న అంశాలపై అధ్యయనం చేసి తన మొదటి కవితా సంపుటిలో తీసుకున్నారు. . ఈ సంపుటిలో ఎక్కువ ప్రేరణ కలిగించే కవితలే ఉన్నాయి . ప్రతి కవిత ఓ ప్రత్యేకను సంతరించుకుంది . సత్య చాగంటి గారి ప్రస్తుతం రాస్తున్న రచనలతో పోలిస్తే ఈ కవితా సంపుటిలో భావుకత్వం తక్కువగా ఉందని చెప్పవచ్చు. కవయిత్రి సత్య చాగంటి గారు భవిష్యత్తులో మరిన్ని కవితా సంపుటాలు తీసుకురావాలని ఇంకా అద్భుతమైన కవిత్వం రాసి ఈ సాహితీ రంగంలో ఉన్నత శిఖరాల అవరోధించాలని మనసారా కోరుకుంటూ అభినందనలు తెలుపుతున్నా.

చింతా రాంబాబు , 9948178092

# తిరుపతి జిల్లా బడి పిల్లల సంకలనం "బాల కథా నిధి"

బాల సాహిత్యంలో కథలకు చాలా ప్రాముఖ్యత ఉంది. పిల్లల మానసిక నైతిక, సామాజిక వికాసానికి ఇవి చాలా ముఖ్యమైనవి. కథల వల్ల ప్రధాన లాభాలు ఉంటాయి.

పిల్లల ఊహాశక్తి, సృజనాత్మకత పెంపొందించడం కథలు పిల్లల ఊహా ప్రపంచాన్ని విస్తృతం చేస్తాయి. కథలో ఉండే పాత్రలు, సంఘటనలు, ప్రదేశాలు వారి ఆలోచనలను ప్రేరేపిస్తాయి. కథ వింటూ లేదా చదువుతూ, పిల్లలు తమ మనసులో ఆ దృశ్యాలను ఊహించుకుంటారు. ఇది వారి సృజనాత్మకతకు పదును పెడుతుంది.నైతిక విలువలు, మంచి నడవడిక నేర్పడంపంచతంత్ర కథలు, జానపద కథలు, పురాణ కథల ద్వారా పిల్లలు మంచి, చెడు మధ్య తేడాను తెలుసుకుంటారు. నిజాయితీ, దయ, ధైర్యం, పెద్దలను గౌరవించడం వంటి విలువలను కథల ద్వారా సులభంగా నేర్చుకుంటారు. కథలోని నీతి వారికి జీవితాంతం గుర్తుండిపోతుంది.విద్యార్థుల్లో సృజనాత్మక శక్తులు అంతర్గతంగా దాగి ఉంటాయి. వాటిని వెలుగులోకి తీసుకురావడమే ఉపాధ్యాయుల కర్తవ్యం.

ముఖ్యంగా తెలుగు భాషను బోధించే భాషా పండితులు ఈ పనికి పూనుకొని విద్యార్థులను బాల కవులుగా రచయితలుగా తయారు చేస్తున్నారనేది నిస్సందేహం. మంగళం ట్రెండ్స్ తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ నెమిలేటి కిట్టన్న గారు ఇదే రకమైన ప్రయోగాన్ని విద్యార్థుల పైన ప్రయోగించారు .తాను కథలను రాస్తూ విద్యార్థుల చేత కథలను రాయించడం ఆయనకున్న మరో ప్రత్యేకత. ఆయన సంపాదకీయంలో నాలుగు పాఠశాలల విద్యార్థులు రాసిన కథలన్నీ సంకలనంగా తీసుకొచ్చి "బాల కథానిధి"గా శీర్షిక పెట్టడం ప్రత్యేకత.

ప్రస్తుత బాల కథ నిధిలోని కథలను నాలుగు పాఠశాలల విద్యార్థులు రాయడం విశేషం .ఇందులోని కథలన్నీ బాల నేస్తం మాస పత్రికలో ప్రచురించారు.

అక్క చెల్లెలు ప్రేమగా కలిసి మెలిసి ఉండాలని ఈర్షతో ఉండకూడదని, చెల్లిని చిన్నచూపు చూడకూడదని ఇద్దరు సమానం అనేటటువంటి భావన కలిగించే కథ "అక్క చెల్లెలు". మామయ్య చెప్పిన మాటలు విని అక్క చెల్లెలు గొడవ పడకుండా ఉండడం ఈ కథలోని కొస మెరుపు .కలిసి ఉంటే కలదు లాభం అనే నీతి చక్కగా ఆరో తరగతి చదువుతున్న "సృజని" వివరించింది తెలియజేశారు.

ఆడపిల్లలే అమ్మా నాన్నల ఆశ దీపాలని నిరూపించినటువంటి కథ "ఆశాదీపం". రామయ్య ఇద్దరు పిల్లలు పెద్ద చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడి కన్నవారి ఆశలు నెరవేర్చడం కథలో చిన్నారి "లక్ష్మీ" పదవ తరగతి విద్యార్థిని చక్కగా వివరించింది.

ఆడబిడ్డలైన తమ కష్టాలను తీర్చే చదువుల తల్లులుగా మారి గొప్పగా ఎదిగినందుకు తల్లిదండ్రులకు సంతోషాన్ని ఇచ్చింది. ఇది తప్పనిసరిగా పాఠకులను ఆలోచింపజేసే కథ.

మనం ఒకరికి సహాయం చేస్తే దేవుడు మనకు సహాయం చేస్తాడనే విషయాన్ని నిజాయితీ గతలో తెలియజేశారు మనకు అవసరం ఉన్నా లేకున్నా ఇతరులకు సహాయం చేయాలి అననే నీతిని తొమ్మిదవ తరగతి "లీలావతి" చక్కగా వివరించింది.

మన జీవితం మన చేతుల్లోనే ఉంది అన్న నిజాన్ని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కావ్య "మారిన విద్యార్థిని" కథలో మంచి సందేశాన్ని నేటికాలపు విద్యార్థులకు అందజేసింది .ఇందులో రాజేష్ చేసినటువంటి దొంగతనాన్ని దాని వలన కలిగే లాభనష్టాలను టీచర్ అర్థమయ్యేలా వివరించింది .టీచర్ మాటలకు రాజేష్ లో మార్పు వచ్చింది . ఆధ్యాత్మిక ఆసక్తి వెలుపే చక్కటి కథ చిన్నారికి ప్రత్యేక అభినందనలు.




మరొక కథ "దయా గుణం".మనిషికి దయా గుణం అవసరం కానీ అహం ఉండకూడదని తండ్రి కొడుకులిద్దరిని పిలిచి హిత బోధ చేశాడు. దానధర్మం ఉండాలి అని చెబుతూనే ,నేనే గొప్పవాడిని అనే భ్రమ ఉండకూడదు అని మంచి విషయాన్ని తెలియజేసింది పదవ తరగతి చదువుతున్న రోహిత. చక్కటి అంశాన్ని చిన్నారి ఎంపిక చేసుకోవడం గొప్ప విషయం.

ఇలా చెప్పుకుంటూ పోతే నీ బాలకత అనేది కథ సంకలనంలో ప్రతి ఒక్క కథలో ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క నీతిని అందించడం జరిగింది ఇందులో మొత్తం 27 . ఈ కథల్లో వివిధ అంశాల పైన విద్యార్థులు చక్కటి అవగాహనతో, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే విధంగా నైతిక విలువలను తెలియజేస్తూ మంచి కథలను అందించారు .ఇలాంటి కథలు బాల మేధావులైన విద్యార్థుల నుండి రావాలని ఈ సందర్భంగా కోరుకుందాం.

పుస్తకముఖ చిత్రం ఆకర్షణీయంగా ఉంది. పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 80. పుస్తకం ధర 100 రూపాయలు పుస్తక ప్రతులకు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మంగళం ట్రెండ్స్. తిరుపతి అర్బన్ - 789331470

పుస్తక సమీక్షకులు,: యాదవరం చంద్రకాంత్ గౌడ్ :9441762105

# పుస్తకాల తోటలో (56)

డా: అమ్మిన @ 77298 83223

తెలుగు బాల సాహిత్య వికాసంలో భాగంగా అనేక ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు తమదైన సృజనాత్మక భావాలను అక్షర బద్ధం చేస్తున్న సువర్ణ సమయం ఇది, అందులో భాగంగానే భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని "భూక్యా వర్షిత" వ్రాసిన 16 పిల్లల కథలతో ప్రచురించిన "పందెం కాసిన చెట్లు" కథా సంపుటి,

దీనిలోని ప్రతి కథ ప్రస్తుత సమాజ పరిస్థితులను కళ్లకు కట్టాయి కాల్పనిక శైలిలో ఉండి ఆధునిక అంశాలను ఆవిష్కరించడం ఈ కథల ప్రత్యేకత, అందులో ఒకటి "పందెం కాసిన చెట్లు" అడవిలోని చెట్లు అన్నీ ఒకసారి సమావేశమై తమ జాతిని అంతం చేస్తున్నా మనుషులకు బుద్ధి చెప్పాలని నిశ్చయించి వాటిదైనా శైలిలో మనుషులను అడవికి రప్పించి చెట్ల ద్వారా మనుషులకు అందే ప్రాణవాయువు అనబడే ఆక్సిజన్ విలువ గురించి ప్రత్యక్షంగా తెలియజేసి మనుషులందరిలో పశ్చాత్తాపం కలిగించి పందెంలో ఎలా గెలిచాయో తెలియాలి అంటే ఆ కథ తప్పకుండా చదవాల్సిందే..!!

కష్టపడటం ద్వారానే దేనినైనా సాధించవచ్చు అనే సందేశంతో కూడిన చక్కని కథ "అదృష్టం కోసం ఎదురుచూస్తూ" .. చరణ్ అనే పిల్లాడు తన స్వయంకృషితో ఎలా ఉన్నత స్థితిలో ఉన్నాడు చెబుతూనే కిరణ్ అనే సోమరి అదృష్టాన్ని నమ్ముకుని ఎలా నష్టపోయాడో ఈ కథ వివరిస్తూ జ్యోతిష్యం రాశి ఫలాలు ఎలా హాని చేస్తాయో తెలుపుతుంది,

మనలోని భయాన్ని వీడి ఆత్మస్థైర్యం పెంచుకుంటే చేయలేని పని అంటూ ఏమీ లేదు అనే నిండు సత్యాన్ని చాటిన ఉత్తమ కథ "మనల్ని మనం నమ్మితే.." దివ్యాంగుడైన రాజు ఒంటికాలితో ఒలింపిక్ స్వర్ణ పథకం సాధించిన స్ఫూర్తి కథ ఇది రాజు అనే విద్యార్థి తండ్రి అందించిన ధైర్యం ప్రోత్సహంతో తనను ఎగతాళి చేసిన సమాజంతోనే జేజేలు పలికించుకుంటాడు.




ఆశ అవసరమే కానీ అత్యాశ అనర్థం అనే విలువైన హెచ్చరిక చేసిన కథ "అత్యాశ" పాపకొల్లు చెరువులోనే మచిలీ, నిధి, అనే బంగారు చేపలు స్నేహంగా ఉంటూ తమకు హాని తలపెట్టిన మత్స్యకారుడి అత్యాశ బుద్ధితో తమను తాము ఎలా రక్షించుకొని అతనికి ఎలా బుద్ధి చెప్పాయో తెలియాలి అంటే ఈ కథ విధిగా చదవాల్సిందే మరి. కల్తీ పురుగు మందులు అమ్మడం ద్వారా రైతులు ఎలా మోసపోతున్నారో తెలుసుకున్న చిన్నారి వర్షిత, తన సామాజిక స్పృహను ఆవిష్కరించడమే కాక, సమాజపరంగా వచ్చే కష్టాలను యుక్తితో ఎదుర్కొని సంబంధిత వ్యక్తులకు ఎలా బుద్ధి చెప్పవచ్చు వివరించిన కథ "తగిన శాస్తి", సామాజిక అంశాలను వస్తువులుగా తీసుకొని ఆధునిక అంశాలకు అన్వయించుకుని ఎలా కథలు రాయాలో తెలియాలి అంటే ఈ కథ చదవాలి మరి.

ప్రతిభతో పాటు క్రమశిక్షణ అత్యవసరం అని చెబుతూ అందులో భాగమైన సమయపాలన విలువ చాటిన చక్కని కథ "ప్రతి నిమిషం విలువైనది", మన జన్మకు కారణమైన పెద్ద వారిని వృద్ధాప్యంలో ఎలా ఆదరించాలో తెలిపిన కథ "ఎండాకాలంలో ఓ మంచిపని" , స్వార్థపరుల చేతిలో విజ్ఞాన శాస్త్రం ఎలా అభాసుపాలు అవుతుందో తెలిపిన కథ "సైన్స్ సూత్రాలను", ఆధునిక పరికరాలు అతిగా వాడితే కలిగే అనర్థాల గురించి కళ్లకు కట్టినట్టు చెప్పిన కథ "వీడియో గేమ్స్" అలాగే పట్నం వర్సెస్ పల్లెటూరు, ఉపాధ్యాయుని విలువ, ఇలా ప్రతి కథ ఒక వాస్తవ చిత్రాన్ని ఆవిష్కరిస్తాయి, అతి చిన్న వయసు గల విద్యార్థినిలోని అంతర్గత సృజనాత్మకతను పసిగట్టిన తెలుగు మేడం సునంద గారితో పాటు చిన్నారి అక్షర కృషిని పుస్తక రూపంగా అందించిన ఆ పాఠశాల అధ్యాపక బృందం అందరూ ఆదర్శనీయమైన ఉత్తమ ఉపాధ్యాయులు అనడంలో అతిశయం ఏమాత్రం లేదు, వర్షిత వలె కథలు వ్రాయాలి అనుకునే పిల్లలంతా విధిగా ఈ కథల పుస్తకం చదివి తీరాలి.

**పందెం కాసిన చెట్లు (పిల్లల కథా సంపుటి) రచన: భూక్యా వర్షిత, పేజీలు:64,వెల:100/- రూ, ప్రతులకు: భోగోజు ఉపేందర్ రావు, సెల్:9494773969.**

# భారత కరెన్సీ నోట్ల ప్రింటింగ్‌కి ఎంత ఖర్చు అవుతుందంటే..!

ప్రతినిత్యం ఏదో ఒక అవసరం కోసం మనం డబ్బుల్ని హెచ్చించాల్సిన పరిస్థితి. మన దేశంలో మనం వివిధ రంగుల కాగితాలను కరెన్సీగా వాడుతున్నాము. అయితే, ఈ కరెన్సీ ని తయారు చేయడానికి ప్రభుత్వం అనేక రకాల భద్రతాపరమైన చర్యలు తీసుకొని వాటిని చలామణి చేస్తున్నారు. మరి ఈ కరెన్సీ ముద్రించడానికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుందో ఎప్పుడైనా ఆలోచించారా..? లేదు కదా

ఈ కరెన్సీ నోట్ల ప్రింటింగ్ కి ఎంత ఖర్చు అవుతుందన్న విషయం సంబంధించి.. ఆర్బీఐ రిపోర్ట్ ప్రకారం.. రూ.10 నోటు తయారు చేయడానికి 96 పైసలు ఖర్చవుతుంది. అదే రూ.20 నోటుకు 95 పైసలు, రూ.50 నోటుకు రూ.1.13 పైసలు, రూ.100 నోటుకు రూ.1.77 పైసలు, రూ.200 నోటుకు రూ.2.37 పైసలు, రూ.500 నోటుకు రూ.2.29 పైసలు, అలాగే చలామణిలో లేని రూ.2000 నోటుకు రూ.3.54 పైసలు ఖర్చుఅవుతుంది. 2024-25లో కరెన్సీ నోట్ల ప్రింటింగ్ కోసం ఆర్బీఐ దాదాపు రూ.6372 కోట్లు ఖర్చు చేసింది. ఫేక్ కరెన్సీని అడ్డుకునేందుకు హై సెక్యూరిటీ ఫీచర్స్ కరెన్సీ అయినా వాటర్ మార్క్స్, మైక్రో లెటరింగ్, సెక్యూరిటీ థ్రెడ్, కలర్ షిఫ్టింగ్, ఇన్విజిబుల్ ఇంక్ వంటివి వాడుతారు ఈ నోట తయారీలో. నిజానికి ప్రింటింగ్ ప్రాసెస్ లో వీటికే ఎక్కువ ఖర్చులవుతాయి. భారత్‌లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లోని ప్రింటింగ్ ప్రెస్‌లలో ఈ కరెన్సీలను ప్రింట్ చేస్తున్నారు. మొత్తం సర్క్యులేషన్ లో 500 రూపాయల నోట్లు దాదాపు 40% ఉన్నాయి. ఇది మొత్తం కరెన్సీ వాల్యూలో ఇది 80% కన్నా ఎక్కువగా ఉంటుంది.



మన దేశంలో చలామణిలో ఉన్న నోట్లు కేవలం కాగితపు ముద్రిత భాగాలు మాత్రమే కావు. వాటి వెనుక దేశ ఆర్థిక వ్యవస్థ, భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ వ్యయ భారం వంటి ఎన్నో అంశాలు దాగి ఉంటాయి.

సూర్య
హైదరాబాద్
సోమవారం
15 సెప్టెంబర్ 2025



## భారీగా పెరిగిన బంగారం: పెట్టుబడికి ఓ మంచి మార్గం!



బంగారం ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. భారతదేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2024 సెప్టెంబర్‌లో దాదాపు రూ.73,200 వద్ద ఉండేది. అదే ఇప్పుడు (2025 సెప్టెంబర్) రూ.1,11,000కు చేరింది. అంటే రేటు సుమారు 54 శాతం పెరిగిందన్నమాట. గోల్డ్ ధరలు మాత్రమే కాకుండా.. గోల్డ్ ఈటిఎఫ్‌లు కూడా 50% వరకు రాబడిని అందించాయి. ఇది ఈటిఎఫ్‌లలో పెట్టుబడులను పెంచడానికి దోహదపడింది. 2025 ఆగస్టులో గోల్డ్ ఈటిఎఫ్‌లలో పెట్టుబడులు రూ.2,189.5 కోట్లు అని తెలుస్తోంది. ఏఎంఎఫ్ఐ ప్రకారం.. గోల్డ్ ఈటిఎఫ్‌లలో నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు రూ.72,495 కోట్లకు చేరుకున్నాయి. దీన్నిబట్టి చూస్తే గోల్డ్ ఈటిఎఫ్‌లలో పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని స్పష్టమవుతోంది.

**గోల్డ్ ఈటీఎఫ్‌లు అంటే ఏమిటి?**

గోల్డ్ ఈటీఎఫ్‌లు అనేవి.. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్. పెట్టుబడిదారులకు బంగారంపై పెట్టుబడి పెట్టడానికి అవకాశం కల్పించే మ్యూచువల్ ఫండ్ వంటిది అన్నమాట. పెట్టుబడిదారులు షేర్ల మాదిరిగానే డీమ్యాట్ ఖాతాల ద్వారా ఈటీఎఫ్ యూనిట్లను కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు, తద్వారా వాటిని సులభంగా యాక్సెస్ చేయవచ్చు. వీటి విలువ బంగారం ధరలకు అనుగుణంగా మారుతూ ఉంటాయి.

**పెట్టుబడిదారులు గోల్డ్ ఈటిఎఫ్‌లను ఎందుకు ఇష్టపడతారు**

గోల్డ్ ఈటీఎఫ్‌లను స్టాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. సాధారణ బంగారం మాదిరిగా.. గోల్డ్ ఈటిఎఫ్‌లనుప్రత్యేకంగా భద్రపరచాల్సిన అవసరం లేదు. గోల్డ్ ఈటీఎఫ్‌లను చిన్న మొత్తంలో.. అంటే రూ. 500 లేదా రూ. 1000 కి కూడా కొనుగోలు చేయవచ్చు. ఫిజికల్ గోల్డ్ కొనేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్‌లకు మంచి లిక్విడిటీ ఉంటుంది. వీటిని తొందరగా అమ్మవచ్చు లేదా కొనుగోలు చేయవచ్చు.

**బంగారంపై పెట్టుబడికి మార్గాలు**

గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్: ప్రధానంగా గోల్డ్ ఈటిఎఫ్‌లలో పెట్టుబడి. సావరిన్ గోల్డ్ బాండ్లు: వడ్డీతో పాటు, పెరిగిన ధరలను అందుకోవచ్చు. భౌతిక బంగారం: ఆభరణాలు, నాణేలు, కడ్డీలు. బంగారం ధరలు గత కొన్ని రోజులుగా విపరీతంగా పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ డిమాండ్, కరెన్సీ కదలికలు, భౌగోళిక రాజకీయ సంఘటనలు వంటివన్నీ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. కాబట్టి బంగారంపై సురక్షితమైనదని నిపుణులు చెబుతారు. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. పెట్టుబడి విషయంలో పెట్టుబడిదారుడే నిర్ణయం తీసుకోవాలి.

## మారుతీ నుంచి రానున్న 5 కొత్త కార్లు..



మారుతి సుజుకి ఈ సంవత్సరంలోనే భారతదేశంలో అనేక కొత్త ఎస్‌యువిలను ప్రవేశపెట్టనుంది, ఇందులో విక్టరీ, ఈ విటారా, గ్రాండ్ విటారా 7-సీటర్, మైక్రో ఎస్‌యువి, ఫ్రాంక్స్ హైబ్రిడ్ ఉన్నాయి. ఈ కొత్త మోడల్స్‌లో ఎలక్ట్రిక్, పెట్రోల్, హైబ్రిడ్ ఆప్షన్లు ఉంటాయి.

ఇవి భారతీయ మార్కెట్లో ఎస్‌యువిలకు గల డిమాండ్‌ను తీర్చడానికి రూపొందించినవి. కంపెనీ తన మార్కెట్ వాటాను పెంచుకోవడానికి, భారతీయ కొనుగోలుదారుల ప్రాధాన్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్లాన్ అమలుచేస్తోంది. ఈ కొత్త ఎస్‌యువి లు ఆధునిక ఫీచర్లు, డిజైన్, టెక్నాలజీతో రానున్నాయి. ఇవి వినియోగదారులకు ఆకర్షణీయమైన ఎంపికలను అందిస్తాయి.

మారుతి సుజుకి విక్టరీ ఎస్‌యువిని ఇటీవల ప్రదర్శించింది. ఇది త్వరలో భారతదేశంలో లాంచ్ కానుంది. ఈ ఎస్‌యువి గ్రాండ్ విటారా కంటే కొంచెం దిగువ స్థాయిలో ఉంటుంది. అరేనా డీలర్‌షిప్‌ల ద్వారా సేల్ అవుతుంది. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారు 10 లక్షల నుంచి 18 లక్షల రూపాయల మధ్య ఉంటుందని అంచనా. విక్టరీలో పెట్రోల్, హైబ్రిడ్, సిఎన్‌జి ఆప్షన్లతో పాటు లెవెల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ వంటి ఆధునిక ఫీచర్లు ఉంటాయి. ఇది హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్ వంటి ఎస్‌యువిలతో పోటీపడనుంది.

మారుతి సుజుకి ఈ విటారా భారతదేశంలో తమ మొదటి పూర్తి ఎలక్ట్రిక్ ఎస్‌యువిగా వస్తోంది. హార్టెక్ ఈ.. ఆర్కిటెక్చర్‌పై రూపొందిన ఈ వాహనం 49 కిలోవాట్, 61 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లతో వస్తుంది. ఇవి ఫాస్ట్ ఛార్జింగ్‌ను సపోర్ట్ చేస్తాయి. ఈ విటారా.. ఒక్కసారి ఛార్జ్‌తో 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ అందిస్తుందని భావిస్తున్నారు. 2025 మార్చిలో లాంచ్ కానున్న ఈ ఎస్‌యువి ధర... 20 లక్షల నుండి 30 లక్షల రూపాయల మధ్య ఉండవచ్చు. ఇందులో 360-డిగ్రీ కెమెరా, ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, లెవెల్ 2 ఏడాస్ వంటి ఫీచర్లు ఉంటాయి. 7-సీటర్ గ్రాండ్ విటారా భారతదేశ మార్కెట్లో మారుతి సుజుకి నుంచి మరో ఆకర్షణీయమైన ఆఫర్. ఈ ఎస్‌యువి... టాటా సఫారీ, మహీంద్రా ఎక్స్‌యువి 700 వంటి మోడల్స్‌తో పోటీపడుతుంది. గ్లోబల్ సి ప్లాట్‌ఫారమ్‌పై రూపొందిన ఈ వాహనం 1.5లీ పెట్రోల్, హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్ ఆప్షన్లతో వస్తుంది. దీని ధర 12 లక్షల నుంచి 22 లక్షల రూపాయల మధ్య ఉంటుందని అంచనా. ఈ ఎస్‌యువి... 2025 చివరిలో లాంచ్ కానుంది. దీనిలో 9-అంగుళాల టచ్‌స్క్రీన్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ఫీచర్లు ఉంటాయి. మారుతి సుజుకి... మైక్రో ఎస్‌యువి... వై 43 కోడ్‌నేమ్‌తో, 2026 చివరిలో లేదా 2027 ప్రారంభంలో లాంచ్ కానుంది. ఈ ఎస్‌యువి హ్యుందాయ్ ఎక్స్‌టర్, టాటా పంచ్‌తో పోటీపడుతుంది. 1.2లీ, 3-సిలిండర్ జెడ్-సిరీస్ పెట్రోల్ ఇంజన్‌తో,... ఇది మైల్డ్ హైబ్రిడ్ టెక్నాలజీతో 80 బిహెచ్‌పి , 112 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీనిలో 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఏఎంటి ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లు ఉంటాయి. వెంటిలేటెడ్ సీట్లు, సన్‌రూఫ్, 360-డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు ఈ ఎస్‌యువిని ఆకర్షణీయంగా చేస్తాయి. మారుతి సుజుకి ఫ్రాంక్స్ ఫేస్‌లిఫ్ట్... 2025లో హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్‌తో వస్తుంది. ఇది కంపెనీకి చెందిన సొంత సిరీస్ హైబ్రిడ్ సిస్టమ్‌ను కలిగి ఉంటుంది. ఇందులో 1.2 లీ, 3-సిలిండర్ జెడ్ 12ఈ ఇంజిన్, 1.5-2 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్, ఎలక్ట్రిక్ మోటార్ ఉంటాయి. ఈ హైబ్రిడ్ సిస్టమ్ 30 కెఎంపిఎల్ కు పైగా మైలేజ్ అందిస్తుందని అంచనా. ఈ ఎస్‌యువిలో లెవెల్ 1 అడాస్ , లేన్ కీప్ అసిస్ట్, ఫార్వర్డ్ కొలిషన్ వార్నింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఈ మోడల్ 2025 రెండో భాగంలో లాంచ్ కానుంది. మారుతి సుజుకి ఈ కొత్త ఎస్‌యువిలతో భారతీయ ఆటోమొబైల్ మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఎలక్ట్రిక్, పెట్రోల్, హైబ్రిడ్, సిఎన్‌జి ఆప్షన్లతో, కంపెనీ విభిన్న కొనుగోలుదారుల అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉంది. ఈ కొత్త మోడల్స్ ఆధునిక సాంకేతికత, భద్రతా ఫీచర్లు, ఆకర్షణీయ డిజైన్‌తో రానున్నాయి. ఇవి భారతీయ కొనుగోలుదారులను ఆకర్షించే అవకాశం ఉంది. ఈ ఎస్‌యువి లతో మారుతి సుజుకి టెక్నాలజీ, పనితీరు, మరియు ఇంధన సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను స్థాపించనుంది. అన్ని వర్గాల వినియోగదారుల రుచులకు అనుగుణంగా డిజైన్ చేసిన ఈ వాహనాలు, కంపెనీకి మార్కెట్‌లో మరింత విశ్వసనీయతను తీసుకురావటానికి తోడ్పడతాయి.

# బీమా రంగంలోనూ 100 శాతం ఎఫ్‌డీఐలు

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



దిల్లీ: త్వరలో బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ లను ప్రతిపాదించే బిల్లు ను ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బీమా రంగంలోకి మరిన్ని సంస్థలను తీసుకురావడంతో పాటు.. అధిక సంఖ్యలో ఉద్యోగాల సృష్టికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎఫ్‌డీఐ ప్రతిపాదిత బిల్లును రాబోయే శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా బీమా చట్టం 1938లోని వివిధ నిబంధనలను సవరించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. వాటిలో బీమా రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు(ఎఫ్‌డీఐ)లను ప్రస్తుత 74 శాతం నుంచి 100 శాతానికి చేర్చడంతో పాటు పెయిడప్ క్యాపిటల్‌ను తగ్గించడం, కాంపొజిట్ లైసెన్స్ నిబంధన వంటివి ఈ బిల్లులో ఉన్నాయన్నారు. బీమా నియంత్రణ అభివృద్ధి చట్టం 1999లోనూ సవరణలు ప్రతిపాదించినట్లు తెలిపారు.

పాలసీదారుల ప్రయోజనాలను ప్రోత్సహించడం, వారి ఆర్థిక భద్రతను పెంచడం, బీమా మార్కెట్‌లోకి మరిన్ని భాగస్వామ్య సంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడం, ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పనకు ప్రతిపాదిత సవరణలు ఉపయోగపడతాయని నిర్మలా సీతారామన్ అన్నారు. మోదీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు భారత్‌లోని ప్రతి పౌరుడు సాధించిన విజయమని పేర్కొన్నారు. దీపావళి పండగకు ముందే జీఎస్టీ సంస్కరణలను ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు ఈ సంస్కరణలను ప్రజలముందుకు తీసుకువచ్చి అనేక కుటుంబాలపై భారం తగ్గించామన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు.

# పెన్షన్ పంపిణీపై కేంద్రం సంచలన నిర్ణయం

**నవంబర్ లో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ పై పెన్షన్ మరియు పెన్షనర్ సంక్షేమ శాఖ ప్రచారం-ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్**

**సహకారం-దేశవ్యాప్తంగా సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే యత్నం**



దేశంలోని కోట్లాది మంది పెన్షనర్లకు ప్రభుత్వం మరో సంతోషకరమైన పరిణామాన్ని ప్రకటించింది. ఇప్పటివరకు జీవన్ ప్రమాణ్ లేదా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించడానికి బ్యాంకులకు వెళ్లి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేది. కొందరికి అయితే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పత్రాలను సమర్పించడం కష్టంగా ఉండేది. కానీ ఇకపై ఆ ఇబ్బంది తప్పనుంది. పెన్షన్ మరియు పెన్షనర్ సంక్షేమ శాఖ నవంబర్ 2025లో దేశవ్యాప్తంగా ఒక భారీ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారం ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రత్యేక ప్రచారం నవంబర్ 1 నుండి నవంబర్ 30, 2025 వరకు నిర్వహించబడుతుంది. దేశంలోని దాదాపు 1,600 జిల్లాలు మరియు సబ్-డివిజనల్ ప్రధాన కార్యాలయాల్లో ఈ సేవ అందుబాటులో ఉంటుంది. ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశ్యం %-% పెన్షనర్లు తమ ఇళ్ల దగ్గరే ఈ సేవ పొందేలా చేయడం. దీనివల్ల వారు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా ఉంటుంది. బ్యాంకుల్లో లేదా కార్యాలయాల్లో గంటల కొద్దీ వరుసలో నిలబడాల్సిన ఇబ్బందులను కూడా నివారించవచ్చు. ప్రచారంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ మరియు దేశంలోని ప్రముఖ పెన్షన్ చెల్లించే బ్యాంకులు కూడా పాల్గొంటాయి. వీరి ద్వారా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక శిబిరాల్లో అధికారులు పెన్షనర్లకు డిజిటల్‌గా జీవన్ ప్రమాణ్ సమర్పించడంలో సహాయం చేస్తారు.

80 ఏళ్లు పైబడిన పెన్షనర్లకు ప్రత్యేక సౌకర్యం ప్రభుత్వం ప్రత్యేకంగా వృద్ధులను దృష్టిలో ఉంచుకుని కొన్ని అదనపు సౌకర్యాలను ప్రకటించింది. ముఖ్యంగా 80 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెన్షనర్లు అక్టోబర్ 1, 2025 నుంచే తమ జీవన్ ప్రమాణ్ సమర్పించగలరు. ఇది చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం. వృద్ధులకు చలికాలంలో పదే పదే బయటకు వెళ్లడం కష్టంగా ఉంటుంది కాబట్టి ముందుగానే ఈ సౌకర్యం అందిస్తున్నారు. ఇకపై ఈ ప్రక్రియ మరింత సులభం అవుతుంది. ముఖ గుర్తింపు ద్వారా, పెన్షనర్లు తమ మొబైల్ ఫోన్ నుండి ఇంట్లో కూర్చొని సర్టిఫికేట్ సమర్పించవచ్చు. ఇది ముఖ్యంగా కదలలేని వృద్ధులకు లేదా దూర ప్రాంతాల్లో నివసించే వారికి నిజమైన వరంగా మారుతుంది.

డిజిటల్ సౌకర్యం కోసం అవసరమైన యాప్‌లు.. ఈ సేవను ఉపయోగించడానికి పెన్షనర్లు రెండు ముఖ్యమైన యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలి: ఆధార్ ఫేస్ ఆర్ డి జీవన్ ప్రమాణ్. ఈ రెండు యాప్‌లు గూగుల్ యాప్ స్టోర్ లో సులభంగా అందుబాటులో ఉంటాయి. జీవన్ ప్రమాణ్ యాప్‌లో లాగిన్ కావడానికి మొదట ఆపరేటర్‌గా రిజిస్టర్ కావాలి. ఈ సమయంలో మీ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడి వంటి సమాచారాన్ని నమోదు చేయాలి. తరువాత మీ మొబైల్ నంబర్‌కి ఓటిపి వస్తుంది, దాన్ని నమోదు చేసి ధృవీకరణ పూర్తి చేయాలి.

అంతట తర్వాత యాప్‌లో మీ వివరాలను పూరించి ముఖాన్ని స్కాన్ చేయాలి. స్కానింగ్ పూర్తయిన వెంటనే మీకు ఒక సందేశం వస్తుంది, అందులో ప్రమాణ్ %×ఐ% మరియు పిపిఓ నంబర్ ఉంటాయి. వీటి సహాయంతో మీరు జీవన్ ప్రమాణ్ వెబ్‌సైట్ నుండి మీ లైఫ్ సర్టిఫికేట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈ డిజిటల్ సౌకర్యం వల్ల పెన్షనర్లకు చాలా సౌకర్యం కలుగుతుంది. ఇకపై బ్యాంకుల్లో క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదు, కార్యాలయాలకు వెళ్లాల్సిన కష్టం లేదు. సమయం ఆదా అవుతుంది, శ్రమ తగ్గుతుంది మరియు ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెరుగుతుంది. ఈ సౌకర్యం వలన పెన్షనర్లు సంవత్సరానికి ఒకసారి సమర్పించాల్సిన ఈ సర్టిఫికేట్‌ను సులభంగా, ఇంట్లో కూర్చొని పూర్తి చేయగలరు. ముఖ్యంగా వృద్ధులకు ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుంది, ఎందుకంటే చలి, వర్షం లేదా ఇతర కారణాలతో బయటకు వెళ్లాల్సిన అవసరమే ఉండదు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పెన్షనర్ల జీవనశైలిలో ఒక పాజిటివ్ మార్పు తీసుకొస్తుంది. మీరు పెన్షన్ తీసుకుంటున్న వారిలో ఒకరైతే, ఇప్పుడే ఈ యాప్‌లను మీ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని అక్టోబర్ నుండి ఈ సేవను ఉపయోగించడం ప్రారంభించండి. ఇది మీ జీవితం మరింత సౌకర్యవంతంగా చేస్తుంది, అలాగే ప్రభుత్వ పనిలో పారదర్శకతను పెంచుతుంది.

# సర్జికల్ రోబోటిక్స్‌లో భారతదేశం యొక్క తదుపరి ముందంజ

**మెరిల్ మిజ్జో ఎండో 4000ను ఆవిష్కరించింది -అధునాతన సాఫ్ట్ టిష్యూ రోబోటిక్ సిస్టమ్**

విప్లవాత్మక వ్యవస్థ ఏఐ, 5జీ-ప్రారంభించబడిన టెలిసర్జరీ మరియు ప్రపంచ సహకార లక్షణాలను ఏకీకృతం చేసి మెడ్‌టెక్ ఆవిష్కరణలో భారతదేశాన్ని ముందంజలో ఉంచుతుంది. వాపి, గుజరాత్ %-% భారతీయ ఆరోగ్య సంరక్షణ మరియు ప్రపంచ మెడ్‌టెక్‌కు ఒక మైలురాయి క్షణంలో, భారతదేశంలోని ప్రముఖ వైద్య పరికరాల కంపెనీలలో ఒకటైన మెరిల్, తదుపరి తరం సాఫ్ట్ టిష్యూ సర్జికల్ రోబోటిక్ వ్యవస్థ అయిన మిజ్జో ఎండో 4000ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలో రూపొందించబడిన, అభివృద్ధి చేయబడిన మరియు తయారు చేయబడిన ఈ పురోగతి ఆవిష్కరణ శస్త్రచికిత్స ఖచ్చితత్వం మరియు ప్రాప్యతను పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది, అదే సమయంలో భారతదేశం అధునాతన రోబోటిక్ సర్జరీకి ప్రపంచ కేంద్రంగా రాకను సూచిస్తుంది. సర్జరీ యొక్క భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడం. మిజ్జో ఎండో 4000 అనేది జనరల్, గైనకాలజీ, యూరాలజీ, థొరాసిక్, కొలొరెక్టల్, బారియాట్రిక్, హెపాటోబిలియరీ, ఈఎన్‌టీ, జీర్ణశయాంతర మరియు ఆంకాలజీ స్పెషాలిటీలలో అసాధారణమైన విస్తృత విధానాలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన బహుముఖ మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వేదిక.



దీని ప్రధాన అంశం ఏఐ-ఆధారిత 3డి అనాటమికల్ మ్యాపింగ్, ఓపెన్ కన్సోల్ డిజైన్ మరియు 5జీ ద్వారా ప్రారంభించబడిన టెలిసర్జరీ సామర్థ్యాలు - ఇవన్నీ కలిసి నిజంగా సరిహద్దులు లేని శస్త్రచికిత్సా పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి కలిసి పనిచేస్తాయి.

మొదటిసారిగా, భారతదేశంలోని సర్జన్లు అల్ట్రా-ఫాస్ట్ కనెక్టివిటీ, అధునాతన రోబోటిక్స్ మరియు ఇమ్మర్సివ్ ఇమేజింగ్ ద్వారా మద్దతు ఇవ్వబడిన సంక్లిష్టమైన విధానాలను రిమోట్‌గా, రియల్ టైమ్‌లో నిర్వహించగలుగుతారు. దీని అర్థం ప్రపంచ స్థాయి నైపుణ్యం అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో కూడా రోగులను చేరుకోగలదు, సరిహద్దులు లేకుండా ఆరోగ్య సంరక్షణ యొక్క వాగ్దానాన్ని నెరవేరుస్తుంది.

ఈ ప్రయోగం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, మెరిల్ సిఇఒ శ్రీ వివేక్ షా ఇలా అన్నారు: "మిజ్జో ఎండో 4000 కేవలం సాంకేతిక పురోగతి మాత్రమే కాదుఇది ఉద్దేశ్య ప్రకటన." ఈ వ్యవస్థ వేగవంతమైన కోలుకోవడం మరియు రోగులకు మెరుగైన ఫలితాలతో సురక్షితమైన, కనిష్ట ఇన్వాసివ్ విధానాలను అందించడానికి రూపొందించబడింది. రాబోయే సంవత్సరాల్లో, ఈ ఆవిష్కరణ దేశవ్యాప్తంగా శస్త్రచికిత్స సంరక్షణను మారుస్తుందని మరియు భారతదేశాన్ని మెడ్‌టెక్‌కు ప్రపంచ కేంద్రంగా ఉంచుతుందని మేము ఊహించాము. భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్సను మరింత అందుబాటులోకి తీసుకురావడం, స్కేలబుల్ మరియు పరివర్తన చెందేలా చేయడమే మా దృష్టి."

గ్లోబల్-గ్రేడ్ టెక్నాలజీ, కీలక ఆవిష్కరణలు:

రియల్-టైమ్ మ్యాపింగ్ మరియు సర్జికల్ ప్లానింగ్ కోసం ఏఐ-ఇంటిగ్రేటెడ్ 3డి పునర్నిర్మాణ సాఫ్ట్‌వేర్.

అధునాతన ప్రీ-విజువలైజేషన్ మరియు ఖచ్చితమైన పోర్ట్ ప్లేస్‌మెంట్ కోసం డీఐసీఓఎమ్ వ్యూయింగ్ టెక్నాలజీ.

5%+%-పవర్డ్ టెలిసర్జరీ %ఁ% రిమోట్ శిక్షణ సరిహద్దు సహకారం మరియు అమలును అనుమతిస్తుంది. అనుకూల ఆపరేటింగ్ రూమ్ ఇంటిగ్రేషన్ కోసం శస్త్రచికిత్సా పద్ధతులలో యూనివర్సల్ విజిట్ కార్ట్ అనుకూలీకరించదగినది. సంక్లిష్టమైన మల్టీ-క్వాడ్రంట్ విధానాలకు మద్దతు ఇవ్వడానికి ఆడియో-విజువల్ ఫీడ్‌బ్యాక్‌తో అధునాతన రోబోటిక్ ఆర్మ్స్. మెడ్‌టెక్ పవర్‌హౌస్‌గా భారతదేశం ఎదుగుతోంది. భారతదేశం ఆరోగ్య సంరక్షణ స్వావలంబన మరియు ఆవిష్కరణ నాయకత్వంలో భారీగా పెట్టుబడి పెడుతున్న సమయంలో మెరిల్ ప్రకటన వచ్చింది. ఈ ప్రారంభంతో, మెరిల్ "మోర్ టు లైఫ్" అనే తన లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది - దానిని భరించగల వారికి మాత్రమే కాకుండా, అవసరమైన వారందరికీ ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేస్తుంది. 150ం దేశాలు, 45 అనుబంధ సంస్థలు మరియు 12 గ్లోబల్ అకాడమీలలో పనిచేస్తున్న మెరిల్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయమైన పేరు. మిజ్జో ఎండో 4000తో, కంపెనీ ఇప్పుడు ఫ్రంట్ రన్నర్‌గా తన పాత్రను సుస్థిరం చేసుకుంది. భారతదేశం నుండి ప్రపంచానికి అందుబాటులో ఉన్న, ప్రపంచ స్థాయి రోబోటిక్స్.

## పెట్ బాండ్, వెల్ఫేర్ ఫండ్ కోసం జిగ్లీ విజయవంతమైన హైదరాబాద్ వాగాథాన్‌ను నిర్వహించింది

భారతదేశంలో మొట్టమొదటి సాంకేతిక ఆధారిత ఓమ్నిఛానల్ పెట్ కేర్ బ్రాండ్ జిగ్లీ, జూబ్లీ హిల్స్‌లోని జిగ్లీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో తమ ప్రతిష్టాత్మక వాగథాన్‌ను నిర్వహించింది. అభిరుచి కలిగిన పెంపుడు జంతువుల యజమానులు మరియు వారి ఫర్రి స్నేహితులను ఒకచోట చేర్చే ఉత్తేజకరమైన వాకథాన్‌ను తీసుకురావడం ద్వారా ఫిట్‌నెస్, స్నేహం మరియు పెంపుడు జంతువుల యాజమాన్యం యొక్క ఆనందాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. ఈ వాగథాన్ ఉదయం 7:00 గంటలకు రిజిస్ట్రేషన్ , కిట్ పంపిణీతో ప్రారంభమైంది. హాజరైన వారికి నీటి సీసాలు మరియు జిగ్లీ క్యాప్‌లను అందించారు. ఉత్సాహభరితమైన రీతిలో ఒక కిలోమీటర్ నడక ఉదయం 7:30 గంటలకు జిగ్లీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వద్ద ప్రారంభమై , తిరిగి ప్రారంభ స్థానానికి చేరుకుంది. దాదాపు 80 మందికి పాల్గొన్న ఈ కార్యక్రమంలో పెంపుడు జంతువులు , వాటి



తల్లిదండ్రుల ఉత్సాహం మరియు శక్తి ద్వారా హైదరాబాద్ పెంపుడు జంతువుల సంఘం యొక్క ఉల్లాసమైన మరియు ఉత్సాహభరితమైన వేడుకగా రూపాంతరం చెందింది. వాగథాన్‌ను భారీ విజయంగా మార్చడంలో వారి పాత్రకు గుర్తింపుగా, పాల్గొన్నవారు సర్టిఫికెట్లు, పతకాలు మరియు ట్రోఫీలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముందు బెంగళూరు వాగాథాన్ కూడా అపూర్వ విజయం సాధించింది , ఇక్కడ ఫ్లాష్ సేల్ కార్యక్రమంకు మంచి స్పందన లభించింది.

"హైదరాబాద్‌లోని పెంపుడు జంతువుల తల్లిదండ్రులందరికీ మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము. వారి ప్రేమ , మద్దతు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. జంతు సంక్షేమం యొక్క మహోన్నత లక్ష్యానికి మద్దతు ఇవ్వడం పట్ల మా అచంచలమైన నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది.

జిగ్లీ యొక్క వాగథాన్ కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమం కంటే ఎక్కువబీ ఇది పెంపుడు జంతువులు, పెంపుడు జంతువుల తల్లిదండ్రుల మధ్య విడదీయరాని బంధానికి ఒక ఉత్సాహభరితమైన వేడుక"అని కాస్మో ఫస్ట్ గ్రూప్ సీఈఓ శ్రీ పంకజ్ పోద్దార్ అన్నారు. పెంపుడు జంతువుల సంరక్షణకు మించి మార్పు తీసుకురావాలనే దాని లక్ష్యానికి అనుగుణంగా, వాగథాన్ కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 1 లక్ష సేకరించామని, 110ం మంది ఈ కార్యక్రమానికి తమ తోడ్పాటు అందించారని జిగ్లీ వెల్లడించింది. ఈ మొత్తాలను జంతువుల సంక్షేమ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి జిగ్లీ ఫౌండేషన్‌కు అందజేశారు.

## టీవీఎస్ మోటార్ కంపెనీ సుదర్శన్ వేణు టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియామకం



టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ సుదర్శన్ వేణును తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యుడిగా నియమితులయ్యారు, ఇది టీటీడీ ట్రస్ట్ బోర్డులో ఆయన రెండవ పదవీకాలాన్ని సూచిస్తుంది. ఆయనతో పాటు ఆయన తండ్రి శ్రీ వేణు శ్రీనివాసన్, మరియు ఆయన భార్య శ్రీమతి తారా వేణు కూడా ఉన్నారు. ఇటీవల టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వేణు పదోన్నతి పొందిన తర్వాత ఈ నియామకం జరిగింది, ఇది భారతీయ బహుళజాతి తయారీదారులో కుటుంబం యొక్క నిరంతర నాయకత్వ వారసత్వాన్ని నొక్కి చెబుతుంది.

# ఐటీ రిటర్నులకు నేడు ఆఖరు




హైదరాబాద్: గత ఆర్థిక సంవత్సరానికి(2024-25) గాను ఎలాంటి జరిమానాలు లేకుండా ఆదాయపు పన్ను రిటర్నులు (ఐటీఆర్) దాఖలు చేసేందుకు గడువు నేటితో ముగియనుంది. ఇప్పటికే దాదాపు 6 కోట్లకు పైగా పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఐటీ విభాగం పేర్కొంది. పన్ను చెల్లింపుదారులకు, పన్ను నిపుణులకు సందేహాలు తీర్చేందుకు 24ఐ7 సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించింది. ఇ-వెరిఫై అయిన రిటర్నులు 5.51 కోట్లు ఉన్నాయని, ఇందులో 3.78 కోట్ల వరకూ పరిశీలన పూర్తయ్యిందని పన్ను విభాగం పేర్కొంది. రూ.3 లక్షలకు మించి ఆదాయం ఉన్న వారందరూ త్వరగా రిటర్నులు దాఖలు చేయాలని సూచించింది. కొత్త, పాత పన్ను విధానంలో ఏది ప్రయోజనమో చూసుకోవాలని తెలిపింది. మోసపూరిత మినహాయింపులు చూపించి, రిఫండును కోరడం తప్పు అని, తర్వాత కాలంలో ఇది నోటీసులకు, జరిమానాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తోంది.

## ఐసీఐసీఐ ప్రు లైఫ్ 99.60% క్లెయిమ్ రేట్ తో అగ్రస్థానం

ICICI PRUDENTIAL
LIFE INSURANCE

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ 2025 ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో పరిశ్రమలోనే అత్యధికంగా 99.60 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని ప్రకటించింది. కేవలం 1.1 రోజుల్లోనే నాన్-ఇన్వెస్టిగేటెడ్ డెత్ క్లెయిమ్‌ను పరిష్కరించడం గమనార్హం."ఇచ్చిన హామీ, ఆచరణ రూపంలో కనిపించడమనేది క్లెయిమ్ రూపంలో తెలుస్తుంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ప్రతి క్లెయిమ్‌ను ఎంతో శ్రద్ధగా, అత్యంత వేగంగా ప్రాసెస్ చేస్తుంది. పరిశ్రమలోనే అత్యుత్తమంగా ఆర్థిక సంవత్సరం 2026 తొలి త్రైమాసికంలో 99.60 శాతం క్లెయిమ్స్ సెటిల్మెంట్ నిష్పత్తి దీన్ని ప్రతిబింబిస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ మొత్తం రూ. 406.89 కోట్ల విలువ చేసే డెత్ క్లెయిమ్‌లను సెటిల్ చేసింది. ఏఐ, ఎంఎల్ ఆధారిత టెక్నాలజీతో పాటు డేటా అనలిటిక్స్‌ని కూడా విస్తృతంగా వినియోగించుకోవడమనేది క్లెయిమ్‌లను వేగవంతంగా, సమర్థవంతంగా ప్రాసెస్ చేసేందుకు తోడ్పడుతోంది" అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీ. అమీష్ బ్యాంకర్ తెలిపారు. క్లెయిమ్ ఫర్ ష్యూర్' సర్వీస్ కింద, అర్హత కలిగిన అన్ని క్లెయిమ్‌లను, అవసరమైన పత్రాలన్నీ అందిన ఒక్క రోజులోనే సెటిల్ చేస్తామనేది కంపెనీ హామీ. ఈ హామీ కింద ఆర్థిక సంవత్సరం 2026 తొలి త్రైమాసికంలో రూ. 74.72 కోట్ల క్లెయిమ్‌లను సెటిల్ చేసింది. క్లెయిమ్‌లను సమర్పించడంలో, ట్రాక్ చేయడంలో కంపెనీ యొక్క డిజిటల్ సాధనాలు, క్లెయిమెంట్లకు ఎంతగానో సహాయకరంగా ఉంటున్నాయి.

## నెక్సాన్.ఈవి నంబర్ 1 ఈవి భద్రతను తదుపరి స్థాయికి తీసుకెళ్తుంది




ముంబై, సెప్టెంబర్ 14, 2025: భారతదేశపు అతిపెద్ద 4-వీలర్ ఈవి తయారీదారు మరియు దేశంలోని ఎలక్ట్రిక్ మొబిలిటీ విప్లవానికి మార్గదర్శకుడైన టాటా. ఈవి, ఈరోజు నెక్సాన్.ఇవి 45 లో ఎడిఎఎస్ భద్రతా సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. దాని ప్రీమియం ఆకర్షణను పెంచుతూ, కంపెనీ వెనుక విండో సన్‌షేడ్ మరియు యాంబియంట్ లైటింగ్ వంటి లక్షణాలను కూడా జోడించింది, ఇది కస్టమర్లకు ఎక్కువ విలువను అందిస్తుంది. అదనంగా, టాటా. ఈవి నెక్సాన్.ఇవి డార్క్ ని ఆవిష్కరించింది, ఇది పోర్ట్‌ఫోలియో యొక్క శైలి మరియు ప్రత్యేకతను మరింత పెంచుతుంది.

**కొత్తగా జోడించిన ఫీచర్లు ఈ క్రింది వ్యక్తులలో అందుబాటులో ఉంటాయి:**

వ్యక్తిత్వం-ఎంపవర్డ్ ంఎ 45,ఎంపవర్డ్ ంఎ 45 చడార్క్,ఎంపవర్డ్ ంఎ45 రెడ్ చడార్క్,ఎక్స్-షోరూమ్ ధర ₹ 17.29 లక్షలు,17.49 లక్షలు. ఈ కొత్త పరిచయాలు 5-స్టార్ భారత్-ఎన్‌సిఎపి రేటింగ్‌తో వస్తాయి, మొత్తం నెక్సాన్.ఇవి లైనప్‌ను 5-స్టార్ సేఫ్టీ సర్టిఫికేట్ పొందేలా చేస్తాయి మరియు భారతీయ రోడ్ల కోసం సురక్షితమైన వాహనాలను నిర్మించడంలో కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయి. నెక్సాన్.ఇవి 45 మొదటి యజమానికి జీవితకాల హెచ్‌వి బ్యాటరీ వారంటీతో కూడా అందుబాటులో ఉంది, ఇది ఈవి కస్టమర్‌కు పూర్తి మనశ్శాంతిని అందిస్తుంది.

# న్యూయార్క్‌లో ముకేశ్ భారీ ఆస్తుల కొనుగోలు..!



రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, భారత కుబేరుడు ముకేశ్ అంబానీ విదేశాల్లో అత్యంత విలువైన ఆస్తులను కొనుగోలు చేయడం కొనసాగిస్తున్నారు. తాజాగా అమెరికాలోని న్యూయార్క్‌లో అత్యంత విలాసవంతమైన బిల్డింగ్ కొనుగోలు చేసినట్లు సమాచారం. న్యూయార్క్‌లోని ట్రైబెకా ప్రాంతంలో భవంతిని 17.4 మిలియన్ డాలర్లు (సుమారు రూ.145 కోట్లు) వెచ్చించి సొంతం చేసుకున్నట్లు రియల్‌డీల్ తాజా నివేదిక వెల్లడించింది. 2023 ఆగస్టులో మాన్‌హాటన్‌లో హడ్సన్ నదికి ఎదురుగా ఉన్న తన 9 మిలియన్ డాలర్ల విల్లాను విక్రయించిన రెండేళ్లకే అంబానీ ఈ కొత్త భవంతిని కొనుగోలు చేశారు. ఈ భవనాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎస్) అమెరికా విభాగం కొనుగోలు చేసింది. దీన్ని టెక్ బిలియనీర్ రాబర్ట్ పెరా 2018లో దాదాపు 20 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసి, లగ్జరీ రెసిడెన్స్‌గా మార్చాలని ప్రణాళికలు చేశారు. కానీ అమలు కాలేదు. ఆ తర్వాత 2021లో ఆయన దాన్ని 25 మిలియన్ డాలర్లకు విక్రయానికి పెట్టారు.

**అమెరికా సిస్టమ్స్‌పై ఆధారపడటాన్ని భారత్ తగ్గించుకోవాలి: జీటీఆర్ఐ**

బ్లూంబర్గ్ బిలియనీర్ల ఇండెక్స్ ప్రకారం.. ముకేశ్ అంబానీ సంపద ప్రస్తుతం 97.9 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8.2 లక్షల కోట్లు). దీంతో ఆయన దేశంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా 18వ స్థానంలో నిలిచారు. తరువాత స్థానంలో ఆదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదానీ ఉండగా.. ఆయన నికర ఆస్తులు 82.1 బిలియన్ డాలర్లని ఆ ఇండెక్స్ తెలిపింది.

# ఫ్లిప్‌కార్ట్‌కు నష్టం.. మింత్రాకు లాభం




గత ఆర్థిక సంవత్సరంలో ఈ%-%కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా నష్టం మరింత పెరిగి రూ. 5,189 కోట్లకు చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ. 4,248 కోట్లుగా నమోదయ్యాయి. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాం టోఫ్లర్ ప్రకారం.. తాజాగా ఆదాయం రూ. 70,542 కోట్ల నుంచి 17 శాతం పెరిగి రూ. 82,787 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 17 శాతం పెరిగి రూ. 88,121 కోట్లకు చేరాయి. మింత్రా లాభం జూమ్.. ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్ ఈ%-%కామర్స్ సంస్థ మింత్రా డిజైన్స్ గత ఆర్థిక సంవత్సరంలో రూ. 548 కోట్ల లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ. 31 కోట్లతో పోలిస్తే ఇది అనేక రెట్లు అధికం కావడం గమనార్హం. మరోవైపు, సమీక్షాకాలంలో సంస్థ ఆదాయం రూ. 5,122 కోట్ల నుంచి 18 శాతం వృద్ధి చెంది రూ. 6,043 కోట్లకు చేరింది. ఫ్లిప్‌కార్ట్ భారీ ఆదాయం కలిగి ఉన్నప్పటికీ, అధిక కార్యకలాప వ్యయాలు, మద్దతు ధరల తగ్గింపు, మరియు ఇన్వెస్ట్మెంట్ ఖర్చుల కారణంగా నష్టాలను ఎదుర్కొంటోంది.

# రాహుల్‌పై ఆరోపణలపై విమర్శలు కాదు..

**ఈసీ దర్యాప్తు చేయాలి - మాజీ సీఈసీ ఎస్. వై. ఖురేషీ డిమాండ్**



**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరును మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్. వై. ఖురేషీ వ్యతిరేకించారు. ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్న రాహుల్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడానికి బదులు..ఈసీ వాటిపై దర్యాప్తున కు ఆదేశించి ఉండాల్సిందని అన్నారు. ప్రతిపక్ష నేత స్థానంలో ఉన్న రాహుల్ లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన ఆరోపణలపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీకి ఉందని చెప్పారు. బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను నిర్వహించిన విధానాన్ని కూడా మాజీ ఎన్నికల కమిషనర్ తప్పుబట్టారు. సరైన విధంగా విధులు నిర్వహించకపోవడం వల్ల ఎన్నికల కమిషన్ ఈసీపై విమర్శలు వస్తుంటే మాజీ కమిషనర్‌గానే కాకుండా భారత పౌరుడిగానూ తాను తీవ్ర వేదనకు గురవుతానని ఖురేషీ అన్నారు. ఎన్నికల విషయంలో ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం అనే విషయాలను ఈసీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మన నిర్ణయాలను ప్రభావితం చేసే అన్ని శక్తులు, ఒత్తిళ్లను ఎదుర్కొనే విధంగా అధికారులు ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రజల, ప్రతిపక్షాల విశ్వాసాన్ని గెలుచుకునేలా ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలతో మాట్లాడితేనే చాలా సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. తాను ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో కూడా ప్రతిపక్షాలు తనను కలవడానికి వస్తే తప్పకుండా వారి వాదనలు వినేవాడినని చెప్పారు. ఎన్నికల సమయంలో తీసుకువస్తున్న కొత్త ఓటర్ల జాబితాలో కూడా ఎటువంటి తప్పులు లేవని మీరు అఫిడవిట్ ఇవ్వగలరా అని ఎన్నికల కమిషన్ ను ఖురేషీ ప్రశ్నించారు. ఒకవేళ అందులో తప్పులు ఉన్నాయని తేలితే ఎన్నికల అధికారులు సైతం శిక్ష అనుభవించాల్సి వస్తుందని..దానికి మీరు సిద్ధమేనా అని ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. ఖురేషీ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందిస్తూ.. రాజకీయ పార్టీలతో తాము క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని..ఇంత నిర్మాణాత్మక పద్ధతిలో మరెక్కడా సమావేశాలు జరగవని పేర్కొంది.

# నెహ్రూ సర్కార్ వల్లే ప్రజలకు కష్టాలు

**విమర్శల విషాన్ని దిగమింగుతా**

**ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్**

**భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ తట్టుకోలేక పోయింది**

**తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగుతున్న పార్టీ అది**

**ప్రజల కోసమే రూ.6,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన**

**అసోం పర్యటనలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు**



**ఇంఫాల్ :** భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. అందుకోసం తమ ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ అసోంలో రెండోరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

దరంగ్ జిల్లాలో రూ.6,300కోట్లతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు ఇదే జిల్లాలో మెడికల్ కళాశాల, ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల, జీఎన్ఎం పాఠశాలలకు ప్రారంభోత్సవం చేశారు. రూ.1200 కోట్లతో నరెంగి-కురువా మధ్య చేపట్టనున్న 2.9 కిలోమీటర్ల వంతెనకు శంకుస్థాపన చేశారు. రూ.4,530 కోట్లతో కమ్‌రూప్, దరంగ్ జిల్లాలతోపాటు మేఘాలయాలోని రిబోయ్ జిల్లాలను కలిపే 118.5 కిలోమీటర్ల రింగ్ రోడ్‌కు ప్రధాని శంకుస్థాపన చేశారు. అనంతరం దరంగ్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల అసోం అభివృద్ధి పథంలో సాగుతోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆయన విరుచుకుపడ్డారు.

"1962లో చైనా చొరబాటు సమయంలో నెహ్రూ సర్కార్ అనేక తప్పిదాలు చేసింది. ఆ తప్పిదాల ఫలితాలను ఇప్పటికీ అసోం ప్రజలు అనుభవిస్తున్నారు. నాపై విమర్శలకు కాంగ్రెస్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. నేను శివభక్తుడిని. మీరు నన్ను ఎంత తిట్టినా.. శివుడిలా విషాన్ని గొంతులోనే దాచుకుంటా. కానీ, ఎవరికైనా అవమానం జరిగితే మాత్రం తట్టుకోలేను. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.

దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు. నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను. అందుకే వాళ్లే నా యజమానులు, నా దేవతలు, నా రిమోట్ కంట్రోల్. నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదు' అని స్పష్టం చేశారు. ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మోదీని, మోదీ తల్లిని కొందరు దూషించినట్లుగా ఓ వీడియోను విడుదల చేసింది. ఆ సమయంలో ఆ వీడియోపై ..మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగడం సరైందికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీహార్ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోను మోదీ, తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి ఉండటం తీవ్ర దుమారం రేగింది. కాంగ్రెస్ తనని వ్యక్తిగత హననం చేయడంపై ఇవాళ అస్సాంలో మోదీ స్పందించారు.

**స్వదేశీ వస్తువులు కొనండి!**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రజలకు ఓ విజ్ఞప్తి చేశారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కోసం స్వదేశీ వస్తువులు కొనండి అని కోరారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా బీజేపీ పాలన నడుస్తోందని అన్నారు. ఈ రాష్ట్రాలను అనుసంధానిస్తూ యువతకు ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. అసోంలో ఏళ్లపాటు పరిపాలన చేసిన కాంగ్రెస్, బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలు మాత్రమే నిర్మించిందని, కానీ పదేళ్ల బీజేపీ పాలనలో ఇప్పటి వరకు 6 బ్రిడ్జ్లు నిర్మించామని ఆయన పేర్కొన్నారు.

**వికసిత్ భారత్**

"అసోం వృద్ధిరేటు ఇప్పుడు 13 శాతంగా ఉంది. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కృషి వల్లే ఇది సాధ్యం అయ్యింది. కేంద్రం, రాష్ట్రప్రభుత్వం రెండూ అసోంను ఆరోగ్య కేంద్రంగా (హెల్త్ హబ్)గా అభివృద్ధి పరచాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. వికసిత్ భారత్ కలను సాధించడంలో ఈశాన్య రాష్ట్రాలకు పెద్ద పాత్ర ఉంది" అని ప్రధాని మోదీ అన్నారు.

**ఆపరేషన్ సిందూర్ సక్సెస్**

"కామాఖ్య మాత ఆశీస్సుల వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. కానీ కాంగ్రెస్ పార్టీ భారత సైన్యానికి మద్దతు ఇవ్వడానికి బదులుగా, పాకిస్థాన్ ఉసుగొల్పుతున్న ఉగ్రవాదులకు మద్దతు ఇస్తోంది. కచ్చితంగా చెప్పాలంటే, కాంగ్రెస్ చొరబాడుదారులను, దేశ వ్యతిరేక శక్తులను రక్షిస్తోంది. కానీ చొరబాటుదారులు మన భూమిని ఆక్రమించుకోవడానికి బీజేపీ ఎన్నటికీ అనుమతించదు. అసోం ముఖ్యమంత్రి ఆక్రమణదారులను తరిమివేస్తున్నారు. దీనితో రైతులు ఇప్పుడు స్వేచ్ఛగా తమ భూముల్లో సాగు చేసుకుంటున్నారు" అని మోదీ అన్నారు.

# అమెరికాకు చైనా షాక్

**న్యూఢిల్లీ :** ఎప్పుడూ చైనా పై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ, ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి. అమెరికా ( సెమీకండెక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనాలో తయారైన సెమీకండెక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది.ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకొంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనా పై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# చైనా నౌకలను అడ్డుకొన్న తైవాన్..!



**తైవాన్ :** తైవాన్ కోస్ట్‌గార్డ్ అడ్మినిస్ట్రేషన్ (సీజీఏ) శనివారం చైనా కు చెందిన నౌకలను అడ్డుకొంది. వీటిల్లో బీజింగ్‌కు చెందిన కోస్ట్‌గార్డ్ నౌక ఒకటికాగా.. మరొకటి భారీ చేపల పడవగా చెబుతున్నారు. రెండు నౌకలు డాంగ్‌షా ద్వీపం వద్ద కార్యకలపాలు సాగిస్తుండగా.. ఈ ఘటన చోటు చేసుకొంది. దీంతో తైవాన్-చైనా మధ్య దక్షిణ చైనా సముద్ర జలాల్లో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఫోకస్ తైవాన్ పత్రిక కథనం ప్రకారం గురువారం ఉదయం 6.15 సమయంలో రెండు చైనా నౌకలను డాంగ్‌షా-నాంషా వద్ద గుర్తించారు. ఇవి ఇంకా నిషేధిత ప్రదేశానికి కొంచెం దూరంలో ఉండటంతో 2,000 టన్నుల కట్టర్ తైనాన్ అనే షిప్‌ను రంగంలోకి దించారు. అది శుక్రవారం చైనా కోస్ట్‌గార్డ్ నౌకను వెన్నంటే ఉండటంతో.. అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే.. ఆ రోజు రాత్రి చైనా చేపలవేట నౌక నిషేధిత ప్రదేశానికి చేరుకొంది. దీంతో రెండు తైవాన్ నౌకలు అక్కడికి చేరుకొని దానిని అడ్డగించాయి. దీంతో అది వెనక్కి వెళ్లిపోయింది.

**అమెరికాకు షాకిచ్చిన చైనా.. చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..!**

ఇప్పటికే ఫిలిప్పీన్స్, తైవాన్ తమవిగా చెప్పుకొంటున్న స్కార్‌బోర్గ్ షోల్‌ను చైనా నేషనల్ నేచర్ రిజర్వ్‌గా ప్రకటించింది. దీనిపై ఇరు దేశాలు మండిపడ్డాయి. వివాదాస్పద ప్రదేశాల్లో తమ బలం చూపించుకోవడానికే చైనా ఇలా చేస్తోందనే ఆరోపణలున్నాయి.

# లక్ష్యాలను చేధిస్తున్న ఎర్రన్న విద్యా సంకల్పం



**- ఉత్తమ ప్రమాణాలతో.. ఉన్నత లక్ష్యాల దిశగా విద్యార్థులు.**

**- విద్యార్థుల ముఖాముఖిలో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.**

**- పేద విద్యార్థులకు కలలకు చేయూతనందిస్తున్న కేంద్రమంత్రి**

సెప్టెంబర్ 14 : ఉన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఎర్రన్న విద్యా సంకల్పం సత్ఫలితాలు ఇస్తుండటం ఆనందంగా ఉందని కేంద్ర పౌరవిమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో సైతం 130 మంది ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియం సమీపంలోని ప్రజాసధన్ లో ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యే గొండు శంకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు దాసు నాయుడు తో కలసి పాల్గొన్నారు. తొలుత ఎర్రన్నాయుడు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్ ను పరిశీలించారు. మెటీరియల్ లోని కంటెంట్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తన ఆధ్వర్యంలో నడుస్తున్న భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమాన్ని 2023 లో ప్రారంభించామని తెలిపారు. ఎర్రన్నాయుడు తన జీవితంలో సంపాదించిన ఆస్తి ఏదైనా ఉంది అంటే అది ప్రజల్లో సంపాదించిన స్థానమే అని రామ్మోహన్ నాయుడు అన్నారు. అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాకు నాన్న జీవితమే గైడ్ గా ఉపయోగపడినట్టు గుర్తు చేశారు. ప్రజారంజక కార్యక్రమాల ద్వారా వరుసగా గెలుస్తూ వస్తున్నా.. జిల్లాకు ఇంకా ఏదో చెయ్యాలి వెలితి ఉండేది అని.. ఎర్రన్న విద్యా సంకల్పం ద్వారా ఆ సంతృప్తి లభించింది అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తో కలసి ఎర్రన్న విద్యా సంకల్పం కాన్సెప్ట్ ను రూపొందించామని, అది ఎప్పకప్పుడు విస్తృతం అవుతూ ఉందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, తదితర సమస్యలతో పోటీ పరీక్షలకు, ఉద్యోగాలకు నిరుద్యోగులు దూరం అవుతున్నారన్న అంశం ఎర్రన్న విద్యా సంకల్పం ఏర్పాటుకు మూల కారణం అని తెలిపారు. నామ మాత్రంగా, ఆర్భాటం కోసం ఎర్రన్న విద్యా సంకల్పం చెయ్యలేదని, దూరదృష్టి తో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ప్రస్తుతం సత్ఫలితాలు ఇస్తోందని అన్నారు. జిల్లాలో యువతకు డీఎస్సీ, గ్రూప్స్, కానిస్టేబుల్ పరీక్షల విషయంలో అవసరమైన కోచింగ్, మాక్ టెస్టులు, మెటీరియల్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన వారికి, ఉపయోగపడేవారికే లబ్ధి చేకూరాలని అంశంతో ఏపీపీఎస్సీ తరహా లో ఎంట్రన్స్ పరీక్షను నిర్వహించి క్వాంటిటీ కాదు.. క్వాలిటీ స్టూడెంట్స్ కు ఎర్రన్న విద్యా సంకల్పం ద్వారా అవసరమైన నాలెడ్జ్ ను చేరువ చేశామని అన్నారు. ఎంట్రన్స్ పరీక్షకు కూడా ఎనిమిది వేలమందికి పైగా రిజిస్టర్ అయ్యారు అని, నాలుగు వేల ఐదు వందల మందికి పైగా పరీక్షను రాయడం జరిగిందని వివరించారు. అందులో ఏడు వందల మందికి ఎర్రన్న విద్యా సంకల్పం టీం ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే కోచింగ్, ఉన్నతమైన మెటీరియల్, నిష్ణాతులు రూపొందించిన ప్రశ్నావళి తో మాక్ టెస్ట్ లను అందిస్తూ ఉన్నామని స్పష్టం చేశారు. కోచింగ్ తీసుకున్న విద్యార్థుల్లో ఉద్యోగం సాధిస్తామన్న నమ్మకాన్ని చూశామని తెలిపారు. తన తండ్రికి చదువు అంటే ఎంతో ఇష్టమని.. అలా ఆయనకు ఇష్టమైన విద్య ద్వారా నలుగురికి ఎర్రన్న విద్యా సంకల్పం చేరువ కావడం ఎంతో సంతృప్తి ఇస్తోందని అన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. వారు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు అందించారు. తన విజన్ ను వివరించారు. అధ్యాపక బృందానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి.. అనంతరం ఆర్.ఆర్.బి తర్ఫీదు తీసుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విమానం టైర్ భాగం నుంచి మంటలు...

**తప్పిన పెను ప్రమాదం**



**అక్నో:** లక్నో ఎయిర్ పోర్ట్ లో ఎయిర్ ఇండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. కొన్ని రోజుల ముందు అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన మరవక ముందే.. మళ్లీ ప్రమాదం జరగడంతో ప్రయాణీకులు భయాందోళనకు గురవుతున్నారు. జూన్ 12వ తేదీన అహ్మబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్ బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కుప్పకూలి పేలిపోయింది. విమానంలోని 241 మందితో పాటు కింద జనావాసాలపై కూలడంతో మరో 33 మంది దుర్మరణం పాలయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే%ా% ల క్నో ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం తప్పింది. విమానం టైర్ భాగం నుంచి మంటలు రావడంతో ప్రయాణీకులంతా భయాందోళనకు గురయ్యారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం ఘటన మరువక ముందే.. మళ్లీ ఈ ఘటన చోటు చేసుకోవడంతో ప్రయాణీకులు ఆందోళనకు గురవుతున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో 250 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. సౌదీ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం హజ్ యాత్రికులతో జెడ్డా నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం లక్నో ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. అయితే.. ల్యాడింగ్ సమయంలో ల్యాండింగ్ గేర్ నుంచి నిప్పు కణికలు ఎగసి పడడం సిబ్బంది గమనించారు. విమానం ట్యాక్సీ వేకి చేరుకోగానే.. ప్రయాణికులందరినీ దించేశారు. ఎడమ టైర్ వద్ద ల్యాండింగ్ గేర్ నుంచి మంటలు వస్తున్నట్లు గుర్తించారు. స్పందించిన సిబ్బంది వెంటనే మంటలను ఆర్పేశారు. ఈ ఘటన ఎవరికి ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఈ ఘటనపై విచారణ చేపడుతున్నామని లక్నో ఎయిర్ పోర్ట్ అధికారులు తెలిపారు.

## పాకిస్థాన్‌తో మ్యాచ్ వద్దంటూ టీవీ పగలగొట్టిన శివసేన నేత



**ముంబై:** ఆసియా కప్‌లో భాగంగా 2025, సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులు ఇండియా, పాక్ తలపడనున్నాయి. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరగనుంది. మరికొన్ని గంటల్లో దాయాదుల పోరు ప్రారంభం కానున్న వేళ దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ఇండియా, పాక్ మ్యాచ్ బైకాట్ ట్రెండ్ హోరెత్తుతోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడొద్దని.. మ్యాచ్ బైకాట్ చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు నెటిజన్లు. పహల్గాంలో టెర్రరిస్ట్ ఎటాక్‌కు చేసిన పాకిస్తాన్‌తో మ్యాచ్ వద్దని దేశంలోని పలువురు రాజకీయ నేతలు కూడా ముక్త కంఠంతో ఖండించారు. ఈ క్రమంలోనే ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తూ శివసేన (యుబిటి) ఆదివారం (సెప్టెంబర్ 14) మహారాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టింది. మ్యాచ్ బైకాట్ చేయాలంటూ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాక్‌తో మ్యాచ్ ఆడటమంటే పహల్గాం ఎటాక్‌లో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను, ప్రాణాలకు తెగించి ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైనికుల త్యాగాలను అవమానించడమేనని శివసేన ఫైర్ అయ్యింది. ఈ క్రమంలో శివసేన నేత ఆనంద్ దూబే మరింత ఆగ్రహానికి గురయ్యారు. ఇండియా, పాక్ మ్యాచ్ బైకాట్ చేయాలని.. లేదంటే ఆ మ్యాచ్‌ను లైవ్ టెలికాస్ట్ చేయొద్దని డిమాండ్ చేస్తూ టీవీని పగలగొట్టి నిరసన వ్యక్తం చేశాడు. అనంతరం టీవీని కిందేసి తొక్కారు శివసేన కార్యకర్తలు. ఈ సందర్భంగా ఆనంద్ దూబే మాట్లాడుతూ.. ఇండియా, పాక్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేయొద్దనే సందేశాన్ని కేంద్ర ప్రభుత్వం, బీసీసీఐకి పంపేందుకు టీవీని పగలగొట్టి నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. మేము ఈ మ్యాచ్‌ను చూడాలనుకోవడం లేదని.. మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఒక ఉగ్రవాద దేశమని.. టెర్రరిజాన్ని పెంచిపోషిస్తోన్న ఆ దేశాన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. 140 కోట్ల మంది భారతీయుల భావోద్వేగాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీరు నిజమైన దేశభక్తులైతే చివరి క్షణంలోనైనా మ్యాచ్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. పాక్‌తో మ్యాచ్ రద్దు చేసుకుని ఇండియా తిరిగిరండి మిమ్మల్ని భుజాలపై మోసుకుంటూ స్వాగతం పలుకుతామని ఇండియా క్రికెటర్లను కోరారు. కానీ మీరు పాక్‌తో మ్యాచ్ ఆడితే ఎట్టిపరిస్థితుల్లో మిమ్మల్ని క్షమించమని.. ఎందుకంటే దేశం కంటే ఏదీ పెద్దది కాదని అన్నారు.

# ఇళయరాజాకు భారతరత్న ఇవ్వాలి

**కేంద్రానికి తమిళనాడు సీఎం ప్రతిపాదన -తమిళ సాహిత్యంపై ఆల్బమ్లు రూపొందించాలని విజ్ఞప్తి**



**చెన్నై :** ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజాకు భారతరత్న పురస్కారం కోసం ప్రతిపాదించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ వెల్లడించారు. ఇళయరాజా సినీ జీవితంలోకి అడుగుపెట్టి 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం ఆయనకు చెన్నైలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించింది. ఇళయరాజాను ముఖ్యమంత్రి స్టాలిన్ జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటులు రజనీకాంత్, కమల్‌హాసన్, కార్తి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం, కృషి ఉంటే ఎంతటి ఉన్నత శిఖరానికైనా చేరవచ్చని ఇళయరాజా నిరూపిస్తున్నారని సీఎం స్టాలిన్ అన్నారు. ఆయన సంగీతం తల్లిగా జోల పాడుతోందని, బాధలను ఓదార్చుతోందని, ప్రేమ భావోద్వేగాలను కీర్తిస్తోందని, విజయ ప్రస్థానానికి ప్రేరణ అందిస్తోందని చెప్పారు. సంగీత కళాకారులను ప్రోత్సహించేలా ఏటా తమిళనాడు ప్రభుత్వం తరఫున ఇళయరాజా పేరిట పురస్కారం అందించనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆయనకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలు, సంగీత ప్రియుల తరఫున ప్రతిపాదించనున్నట్లు వెల్లడించారు. ఇళయరాజాకు ఇసైజ్ఞాని అనే బిరుదును కరుణానిధి 1988లో యాదృచ్ఛికంగా అందించారని గుర్తు చేశారు. ఇళయరాజా లేకుండా జోల పాటలు, యువతకు ప్రేమగీతాలు లేవని చెప్పారు. ఆయన టైటిల్ కార్డు వల్లే పలు చిత్రాలు విజయవంతం అయ్యాయని తెలిపారు. లండన్‌లో ఆయన నిర్వహించిన సింఫోని ప్రత్యక్షంగా వినలేదనే బాధను ముఖ్యమంత్రి ప్రస్తుత సన్మాన కార్యక్రమం ద్వారా తీర్చారని పేర్కొన్నారు.

"సంగీత ప్రపంచంలో ఇప్పటి వరకు ఒక కంపోజర్కు ఇలాంటి గౌరవం దక్కలేదు. తొలిసారి ఇలాంటి కార్యక్రమం జరిగింది. నేను లండన్లో సింఫోనికి వెళ్లేటప్పుడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా వచ్చి అభినందనలు చెప్పారు. ఆ తర్వాత తిరిగి వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ అధికారక లాంఛనాలతో స్వాగతం పలికారు. నాకు ఇసైజ్ఞాని అనే బిరుదును సైతం మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఇచ్చారు. నా పిల్లలతో కలిసే సమయం కూడా గడపలేదు. ఇప్పుడు వారితో గడపాల్సిన సమయంలో కూడా సింఫోని రికార్డ్ చేశాను. రికార్డ్ చేసిన పాటలు వింటే అంతగా బాగుండదు. లైవ్లో వింటేనే బాగుంటుంది. అందుకే పెద్ద స్టేడియంలో సంగీత కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాయం చేస్తారని అనుకుంటున్నాను." అని ఇళయరాజా, సంగీత దర్శకుడు అన్నారు. "ఇళయరాజా చాలా గొప్ప మనిషి. ఆయనను గత 50ఏళ్లలో అనేక సార్లు కలిశాను. ఆయనను ఎప్పుడూ స్వామి అనే పిలుస్తాను. ఆయన 70,80 దశకాల్లో చేసిన పాటలను ఇప్పుడు సినిమాల్లో పెట్టినా సూపర్ హిట్ అవుతాయి. రాగ దేవి తన సంగీతాన్ని రాగ దేవునికి అందించింది." అని సూపర్ స్టార్ రజినికాంత్ అన్నారు. తమిళతల్లి ప్రార్థనా గీతంతో మొదలైన కార్యక్రమంలో ఇళయరాజా సంగీతంలోని సినీ మధుర గీతాలను ఆయన తనయుడు ఎస్.పి.చరణ్ తదితరులు ఆలపించారు. 'తమిళే అముదే' అనే ఓ పాటకు వరుసలో పక్కపక్కనే కూర్చున్న ఇళయరాజా, కమల్‌హాసన్ కలిసి తమ గళం కూడా విప్పారు. తాను ఎప్పుడూ ఇళయరాజాకు పీఆర్‌వోనే అంటూ కమల్‌హాసన్ చెప్పారు. తన వంటి ఓ అభిమాని(ముఖ్యమంత్రి స్టాలిన్) సిద్ధం చేసిన జాబితాలోని పాటలే ప్రస్తుతం ఆలపించినట్లు తెలిపారు.

# దేశంలో మరో కొత్త మెట్రో రైల్ లైన్



**నోయిడా :** దేశంలోని ప్రధాన నగరాల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇక నోయిడా మెట్రో ఆక్వా లైన్‌ను గ్రేటర్ నోయిడా వెస్ట్ వరకు విస్తరించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్ట్ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు అనుమతి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పొడిగింపు నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్టు రెండు దశల్లో పూర్తవుతుంది. మొదటి దశలో మెట్రో లైన్‌ను సెక్టార్-51 నుండి సెక్టార్-2 వరకు నిర్మించనున్నారు. అలాగే రెండవ దశలో దీనిని గ్రేటర్ సెక్టార్-2 నుండి గ్రేటర్ సెక్టార్-5 వరకు విస్తరిస్తారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నాలుగు లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్ష ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం ఆక్వా లైన్ సెక్టార్-51 నుండి గ్రేటర్ నోయిడా డిపో వరకు నడుస్తుంది. దీనిని సెక్టార్-142 వరకు విస్తరించనున్నారు.

ఈ మెట్రో లైన్ మొత్తం పొడవు 17.435 కి.మీ ఉంటుంది. అలాగే ఇందులో 11 స్టేషన్లు ఉంటాయి. నోయిడాలో 3.33 కి.మీ మార్గం ఉంటుంది, దీనిలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. అదే సమయంలో గ్రేటర్ నోయిడాఇది 14.105 కి.మీ. మార్గాన్ని కలిగి ఉంటుంది. ఇందులో 8 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2,991.60 కోట్లు. ఇందులో నోయిడా 33 శాతం. గ్రేటర్ నోయిడా 67 శాతం ఖర్చు చేస్తుంది. ప్రతిరోజూ దాదాపు 1.23 లక్షల మంది ఈ మార్గంలో ప్రయాణించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆక్వా లైన్ నోయిడా సెక్టార్ 51 వద్ద ఢిల్లీ మెట్రోకు పరోక్షంగా అనుసంధానించబడి ఉంది

# వరద సాయం.. ఉగ్ర సంస్థల పరం:-పాక్‌లో లష్కరే స్థావరాల పునరుద్ధరణ

**లాహోర్ :** ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని ప్రపంచ వేదికలపై మేకపోతు గాంభీర్యాలు పలికే పాక్ .. లోలోపల ఉగ్రస్థావరాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా భారత్ పాక్‌లోని అనేక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అయినా బుద్ధి మారని దాయాది దేశం తినడానికి సరైన తిండి లేకపోయినా కూడా.. వరద భాదితుల పేరుతో సేకరించిన నిధులను ఉగ్ర స్థావరాల పునరుద్ధరణకు ఖర్చు చేస్తున్నట్లు భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వైమానిక దళం ధ్వంసం చేసిన లష్కరే ప్రధాన క్యాంపు కార్యాలయం మర్కాజ్ తోయిబా ను పునర్నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ధ్వంసమైన లష్కరే తోయిబా ప్రధాన కార్యాలయ విభాగాలను తొలగించడానికి దాని చుట్టూ భారీ యంత్రాలను మోహరించి ఉన్న దృశ్యాలు ఉపగ్రహ చిత్రాల్లో కనిపిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. దీనిని పునర్నిర్మించిన అనంతరం మళ్లీ ఉగ్రవాదులకు శిక్షణ స్థావరంగా ఉపయోగించనున్నట్లు తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ధ్వంసమైన ఎల్ఈటికి ఆగస్టులో పాక్ ప్రభుత్వం నుంచి రూ.1.25 కోట్లు ఇవ్వగా.. పునరుద్ధరణకు అయ్యే మొత్తం ఖర్చు సుమారు రూ.4.7 కోట్లకు పైగా ఉంటుందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. వీటికి కావాల్సిన నిధులను సేకరించడానికి పాక్ మేకవన్నె పులిలా మానవతావాద ముసుగులో ప్రచారాలు చేపడుతోంది. వరద ప్రభావిత ప్రాంతాల సహాయం పేరుతో విరాళాలు సేకరించి.. ఉగ్రసంస్థలకు మళ్లిస్తోంది. 2005లోనూ పాక్‌లో సంభవించిన భారీ భూకంపం సమయంలోనూ పాక్ ఇదే తరహాలో నిధులు సేకరించినట్లు భారత వర్గాలు పేర్కొన్నాయి.



"ఒక చిన్న తప్పు కూడా జీవితాన్ని దారి తప్పించగలదు. జాగ్రత్తగా ఉండాలి." - చాణక్యుడు



"జీవితం అంటే పోరాటం. నీ భావాలను సాధించాలంటే ధైర్యంగా ఉండాలి." - భగత్ సింగ్



"ప్రతి ఉదయం మనకు రెండవ అవకాశం లాంటిది. మొదలుపెట్టడానికి ఇది సరైన సమయం." - బుద్ధుడు

# తెలంగాణ విముక్తి దినోత్సవాల్లో గవర్నర్

● సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌కు జిష్టుదేవ్ వర్మ ● ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన గవర్నర్
● పలు కార్యక్రమాల్లో హాజరు ● జిష్ణుదేవ్ వర్మతో కలిసి కిషన్ రెడ్డి బిజీ బిజీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సెప్టెంబర్ 17 వ తేదీ తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి తెలంగాణ గవర్నర్ జిష్ను దేవ్ వర్మ ఈ మేరకు ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. ఆనాడు దేశం మొత్తం మూడు రంగుల జెండా ఎగురవేస్తూ, ప్రజలు స్వేచ్ఛా ఉత్సవాలను జరుపుకుంటుండగా హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాజ్యంలోని ప్రజలపై దమనకాండ కొనసాగుతోంది. నిరంకుశ నిజాం స్వతంత్ర భారతదేశంలో కలవబోమని, స్వతంత్ర దేశంగా ఉంటామని ప్రకటించాడు. అవసరమైతే పాకిస్తాన్తో కలిసి ఉంటామని చెప్పి, భారతదేశంతో కలవబోమని మొండికేసి ఐక్యరాజ్యసమితికి లేఖలు పంపించాడు. ఆ తర్వాత 13 నెలల పాటు నిరంకుశ నిజాం ఆర్మీ అయిన రజాకార్లు ప్రజలపై దాడులు, ఆడబిడ్డలను నగ్నంగా బతుకమ్మ ఆడించి, అత్యాచారాలు చేయడం, అనేక మంది హత్య చేయడం వంటి దమనకాండను కొనసాగించారు. చివరకు భారత ప్రభుత్వ హోంమంత్రి, ఐరన్ మ్యాన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో నిజాం రాజ్యంపై ఆపరేషన్ పోలో ప్రకటించి యుద్ధం ప్రారంభించారు. అయినా నిజాం ఒప్పుకోలేదు. మిలటరీని, ట్యాంకర్లు, విమానాలు తోడై నిజాం ఆర్మీ రజాకర్లపై యుద్ధం ప్రారంభించడం జరిగింది. ఇరుపక్షాలూ నష్టపోయాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో నిజాం, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ముందు, మూడు రంగుల జెండా ముందు తలవంచి లొంగిపోయాడు. దురదృష్టకరం ఏంటంటే ఈ చరిత్రను, వాస్తవాలను ఇప్పటి తరానికి తెలియకుండా, 75 సంవత్సరాలుగా దేశాన్ని పాలించిన పార్టీలు తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించేందుకు అంగీకరించలేదు. 1998లో విద్యాసాగర్ రావు గారి నేతృత్వంలో బిజెపి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయి. కలెక్టర్ కార్యాలయాల ముందు, ఎమ్మార్వో ఆఫీసుల ముందు మూడు రంగుల జెండా ఎగురవేసినందుకు బిజెపి నాయకులపై, కార్యకర్తలపై అనేక కేసులు పెట్టారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా జరుపుకోవడానికి అంగీకరించలేదు. సెప్టెంబరు 17న అక్రమ నిర్బంధాలకు గురిచేశారు. నేను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి అయ్యాక, ప్రధాని నరేంద్ర మోదీ గారు, హోంమంత్రి అమిత్ షా గారితో చర్చించడం జరిగింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా.. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోయినా కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇది మూడో సంవత్సరం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించుకోబోతున్నాం. నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించింది.

ఏ మిలటరీ, భారత సైన్యం నిజాం మీద యుద్ధం ప్రకటించి, పోలీస్ యాక్షన్ పేరుతో ఇక్కడి ప్రజలను రక్షించి మూడు రంగుల జెండా ఎగురవేసిందో... ఆ ఆర్మీకి సంబంధించిన రక్షణ శాఖ మంత్రి సెప్టెంబరు 17న ఇదే పరేడ్ గ్రౌండ్స్ కు రానున్నారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ గారి సమక్షంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నాం.

అయినా రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోవడం దురదృష్టకరం. త్వరలోనే ఆరు నూరైనా గ్రామాల్లో, అన్ని స్కూల్స్లో, ప్రతి ఇంటిపై మూడు రంగుల జెండా ఎగురవేసి ఈ ఉత్సవాలను అధికారికంగా జరుపుకునే పరిస్థితి ఏర్పడతుంది. ఎవరు ఔనన్నా కాదన్నా.. వచ్చే మూడు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటి పై మూడు రంగుల జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటాం. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు సులభంగా అందించేందుకు ప్రత్యేక డిజిటల్ మ్యూజియం రూపొందించడం జరిగింది. నిజాం పాలనలో జరిగిన దమనకాండ, రాష్ట్ర విమోచన ఉద్యమానికి సంబంధించిన అన్ని అంశాలను తెలియజేసేలా ఈ డిజిటల్ మ్యూజియం రూపొందించడం జరిగింది. అందరూ ఈ చారిత్రాత్మక డిజిటల్ మ్యూజియాన్ని సెల్ ఫోన్ల ద్వారా, కంప్యూటర్లు, టీవీల్లో వీక్షించి నిజాం నిరంకుశ పాలనపై జరిగిన పోరాటాల గురించి తెలుసుకోవాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా నిజాం నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను.

**జూబ్లీహిల్స్ , షేక్ పేట్ డివిజన్‌లో కిషన్‌రెడ్డి పర్యటన**

కాగా, సెప్టెంబర్ 17 న తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ గవర్నర్ జిష్ను దేవ్ వర్మ తో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతకు ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆదివారం నాడు పలు చోట్ల పర్యటించి ప్రజలతో మమేకం అయ్యారు.

ఉదయం జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ లో కిషన్ రెడ్డి పర్యటించారు. ఇక్కడి మారుతి నగర్ నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు స్థానిక బస్తీ ప్రజలు మంత్రి దృష్టికి తెచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో బస్తీల అభివృద్ధి ఇంకా జరగాల్సిన అవసరం ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధికి కావలసినాన్ని నిధులు కేటాయించడంలేదన్నారు. హైదరాబాద్ నగరంలో వీధిలైట్లు వేయలేని పరిస్థితుల్లో ఆర్థిక సంక్షోభంలో బల్దియా ఉందన్నారు. రాజధాని హైదరాబాద్ బాగుంటేనే రాష్ట్రం బాగుటుంది ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు. హైదరాబాద్ లో వచ్చే రెవెన్యూ దృష్టిలో పెట్టుకొని నగరానికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతున్నానన్నారు.

# సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరుపుకుందాం

**సీఎం రేవంత్‌కు సీపీఐ ఎంఎల్‌ఏ కూనంనేని లేఖ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరుపుకుందామని సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు ఆదివారం లేఖ రాశారు. ఈ లేఖ వివరాలు ఇవీ..1947 ఆగస్టు 15న భారతదేశానికి ఆంగ్లేయుల నుంచి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ (తెలంగాణ సింహభాగంగా ఉన్న) హైదరాబాద్ సంస్థానానికి రాలేదు. అప్పటికే హైదరాబాద్ సంస్థానంలో నైజాం రాచరిక పాలన, భూస్వాములు, రజాకార్ల ఆగడాలు పరాకాష్ఠకు చేరాయి. దీంతో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్రమహాసభ తరుపున కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి, ఎఐటియుసి తరుపున కామ్రేడ్ మఖ్దూం మొహియొద్దీన్, కమ్యూనిస్టు పార్టీ తరుపున కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి ముగ్గురు కలిసి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. ప్రజలంగా ఏకమై తిరుబాటు చేశారు. నాటి మహత్తర పోరాటంలో కమ్యూనిస్టుల వీరోచిత పాత్రతో పాటు, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కూడా భాగస్వామిగా ఉంది. అప్పటికే పోరాటం ఉచ్ఛస్థితికి చేరుకున్న ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న పోలీసు చర్య పేరుతో హైదరాబాద్లోకి భారత సైన్యం ప్రవేశించగానే నిజాం లొంగిపోయాడు. సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైంది.

అయితే, మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సెప్టెంబర్ 17ను గత ఏడాది తెలంగాణ ప్రజాపరిపాలన దినంగా నిర్వహించారు. ఈ ఏడాది కూడా అదే పేరుతో నిర్వహించనున్నట్లు తెలిసింది. ప్రజాపాలన దినం నాటి చారిత్రాత్మక పోరాటాన్ని ఏ మాత్రం ప్రతిబింబించడం లేదు. కాబట్టి సెప్టెంబర్ 17ను "తెలంగాణ విలీన దినోత్సవం"గా నిర్వహించడం సముచితమని భావిస్తున్నాము. మీరు ఇందుకు తగు నిర్ణయం తీసుకోవాలని మనవి. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రతిపాదనలను మీముందుంచుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజా పరిపాలన దినోత్సవంగా కాకుండా, తెలంగాణ విలీన దినోత్సవంగా నిర్వపించాలని విజ్ఞప్తి. నాటి మహత్తర తెలంగాణ స్వాతంత్ర్యోద్యమ, రైతాంగ సాయుధ పోరాట చరిత్రను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠ్యాంశాలలో చేర్చాలి. అమరవీరుల స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. అందులో ఆనాటి పోరాటంలో అసువులు బాసిన అమరుల పేర్లను, పోటోలను ప్రతి గ్రామం నుంచి అధికారికంగా సేకరించి భావితరాలకు మార్గదర్శకంగా ఉండేలా స్మారక కేంద్రంలో మ్యూజియం ఏర్పాటు చేయాలి. హైదరాబాద్లో నాటి పోరాట సేనానులు రావి నారాయణ రెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి ఒకే చోట, దొడ్డి కొమరయ్య, షేక్ బందగీ, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ లాంటి ఆనాటి సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ముఖ్య ప్రదేశాలలో ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

తొలి సార్వత్రిక ఎన్నికల్లో నెహ్రూను మించిన మెజారిటీ పొందిన ప్రజానాయకుడు రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని పార్లమెంటులో పెట్టాలి. నాటి తెలంగాణ స్వాతంత్ర్య




పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు, ప్రాజెక్టులకు నామకరణం చేయాలి. పలు సభలలో మీరు (ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ) నాటి కమ్యూనిస్టు పార్టీ, నాయకులు చేసిన వీరోచిత పాత్రను శ్లాఘించడం, అలాగే వీరనారి చాకలి అయిలమ్మ పేరును మహిళా యూనివర్సిటీకి, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టినందుకు కమ్యూనిస్టు పార్టీ తరుపున ప్రత్యేకించి అభినందనలు తెలియజేస్తున్నాం. చరిత్రపై సంపూర్ణ అవగాహన ఉన్న వారిగా పై ప్రతిపానలను కూడా సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము. అని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు ఆ లేఖలో సీఎంను కోరారు.

# ప్రైవేట్ కళాశాల బంద్‌కు ఏఐఎస్‌ఎఫ్ మద్దతు

● లక్షలాది మంది విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం ● వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలి
● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నేతలు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నేటి నుండి ప్రైవేట్ డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బంద్ కి ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందని, రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చాక వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్త ఉన్న ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 8000 వేల కోట్ల ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని, ఫీజు బకాయిల విడుదల లేక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు అప్పులు చేసి మరి ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి, పక్క రాష్ట్రాల్లో పత్రిక ప్రకటనలు ఇవ్వడానికి ఉన్న నిధులు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి నిధులు ఇవ్వకుండా నేడు కళాశాలలు బంద్ చేసే పరిస్థితి ప్రభుత్వమే తీసుకొచ్చిందని, కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు పూర్తిగా ఆటంకం కలుగుతుందని, కనీసం ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టకుండా ఫీజు బకాయిల విడుదలలో నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నేడు రాష్ట్రంలో ఫీజు బకాయిల విడుదల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటు ప్రైవేట్ కళాశాలలు సైతం ఫీజు బకాయిల విడుదల లేక కళాశాలల నిర్వహణ చేయలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో యాజమాన్యాలు ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయించడంలో వైఫల్యం చెందడానీ, విద్యార్థుల చదువులకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం వెంటనే కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి బంద్ విరమింపజేసి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# సింగరేణి ఉపరితల గనుల్లో ఇక మహిళా ఆపరేటర్లు

● మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు అవకాశం ● ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆపరేటర్లుగా ఎంపిక కోసం దరఖాస్తులకు ఆహ్వానం ● సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు మైనింగ్‌లో మహిళాసాధికారత దిశగా చర్యలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది.

దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కూడా యాజమాన్యం పేర్కొంది .పై అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో అప్లికేషన్లు పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా శాఖాధిపతికి లేదా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది.

శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా యాజమాన్యం కోరుతోంది.

# సింగరేణిలో అవినీతి అంటూ కవిత వ్యాఖ్యలు సరికాదు

**ఐఎన్టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

తెలంగాణ బ్యూరో : సింగరేణి లో అవినీతి గురించి ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే!నని ఐఎన్టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటన లో విమర్శించారు. మీరు గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు గత 10 ఏళ్ళు సింగరేణిని వంచించి, కార్మికుల రక్తం పీల్చారు. దాని ఫలితంగా కోల్ బెల్ట్ వ్యాప్తంగా కార్మికులు మీ ఎంఎల్ఏ, ఎంపి లను చిత్తుగా ఓడించి గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో మీ యూనియన్ ను కనీసం పోటీ చేయని పరిస్థితి కి తీసుకవచ్చారు . అప్పుడే మరచిపోయారా? ఇది మీ యూనియన్ నేతల అవినీతికి తార్కాణం కాదా? మీరు పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నప్పుడు కేంద్రము తీసుకొచ్చిన కుట్రపూరిత ఎఉంఎండీఆర్ చట్టానికి మద్దతు తెలిపింది మీరు కాదా? అంతేకాకుండా, బొగ్గు గనుల వేలంలో సింగరేణి లో పాల్గొనకుండా కుట్ర చేసి, మీ పార్టీ బినామీలకు బ్లాకులు వెళ్లేలా పరోక్షంగా వ్యవహరించింది మీ పార్టీ కాదా ?? దాని వల్ల సంస్థకు 60,000 కోట్ల భారీ నష్టం వాటిల్లింది ు ఇది నిజం కాదా? ఇది ఎవరి వైఫల్యం?? ఇంట్లో పంచాయితీతో కొత్త కుంపటి పెట్టి ఇప్పుడు కార్మికుల మీద కపట ప్రేమ చూపించడం ఏమిటి? గత 10 ఏళ్ళు మీ యూనియన్ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కార్మికుల కోసం ఏమి చేసారు? కార్మికులకు సమాధానం చెప్పాలి . అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంపూర్ సభలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదు? ఇకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సింగరేణి ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయి ఉత్పత్తి, రవాణా, లాభాలు సాధించింది. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ు "తెలంగాణలో ఒక్క కాంట్రాక్టు కార్మికుడు లేడు" అని అబ్బదం చెప్తే, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి లోని 30,000 కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 5,000 లాభాల వాటా ఇచ్చింది నిజం కదా? మీరు 10 ఏళ్ళలో చేయలేనిది, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 40 రోజుల్లోనే చేసింది. డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35 నుండి 40 సంవత్సరాలకు పెంచింది.

కార్మికులకు 1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్ట్ కార్మికుల 40 లక్షల భీమా, కాంట్రాక్టు కార్మికులకు ?5,000 బోనస్, బీసీ లైజనింగ్ అధికారుల నియామకం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందం, త్వరలో హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, అలాగే తెలంగాణ పరిమితుల్లోనే ఉన్న సింగరేణిని విస్తరించి కర్ణాటకలో బంగారు, రాగి గనులు సాధించడం, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది .ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసర విమర్శలు



మాని కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేయండి. అని జనక్ ప్రసాద్ అన్నారు.

## ఈనెల 26 నుంచి 29 వరకు హ్యాండ్ బాల్ పోటీలు

● జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మహానగరం వేదిక
● 29 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్న భారీ టోర్నమెంట్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఈనెల 26 నుంచి 29 వరకు జాతీయ స్థాయి మినీ బాల, బాలికల హ్యాండ్ బాల్ పోటీలు మహానగరం హైదరాబాద్లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్లో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్రెడ్డి రాంరెడ్డి తెలిపారు. తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ను సోమాజిగూడలోని హరిత ప్లాజా హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ రమేష్, రిఫరీస్ బోర్డు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సోలిపురం వెంకట్రాంరెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని తెలిపారు. పోటీలు నాలుగు రోజుల పాటు ఉత్సాహంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. నిజాం కాలేజీ గ్రౌండ్స్ను, వసతి సదుపాయాలను అందించిన ప్రిన్సిపాల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోటీలను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి శ్రీహరిని ఆహ్వానించినట్లు వెల్లడించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లు ట్రోఫీలు, మెడల్స్తో సత్కరించబడతారని, ఈ కార్యక్రమానికి రంగారెడ్డి, వరంగల్ జిల్లాలకు చెందిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ల ప్రతినిధులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోలిపురం వెంకట్రాంరెడ్డి, తిరుమలరెడ్డి, వరంగల్ అధ్యక్షుడు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉన్నత విద్యాసంస్థలు బంద్

● ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు నిలిపివేసిన సర్కార్
● రాష్ట్ర హయ్యర్ ఇన్స్టిట్యూషన్ అసోసియేషన్ ప్రకటన
● ఇదేనా ప్రజా పాలన అంటూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో నేటి నుంచి ఉన్నత విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర హయ్యర్ ఇన్స్టిట్యూషన్ అసోసియేషన్ వెల్లడించింది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. రేపటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపునిచ్చింది. దీంతో ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు చదువును దూరం చేసేందుకే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా బలమైన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కాగా..డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, నర్సింగ్ సహా అన్ని కాలేజీల బంద్కు పిలుపునిచ్చింది. టెన్త్ తర్వాత ఉన్న అన్ని కళాశాలల విద్యార్థుల తరగతులకు రావొద్దని పేర్కొంది. అదే సమయంలో రేపటి నుంచి జరగాల్సిన పరీక్షలను సైతం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా పరీక్షలను వాయిదా వేయాలని వర్సిటీలను కోరినట్లు తెలిపింది. విద్యార్థులు నేటి నుంచి కళాశాలకు రావొద్దని, వాటికి తాళాలు వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఫీజు రీయియింబర్స్మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్.. 23, 24 తేదీల్లో హైదరాబాద్లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయనుంది. 20 రోజుల క్రితమే కాలేజీల బంద్పై సీఎస్కు నోటీస్ ఇచ్చామని, కనీసం 21లోగా రూ. 1800 కోట్ల బకాయిలు చెల్లించాలని పేర్కొంది. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, అక్టోబర్ 31వ తేదీ నాటికి రెండో విడత బకాయిలు చెల్లించాలని ప్రధానంగా డిమాండ్ చేసింది. ఇక డిసెంబర్ 31వ తేదీ నాటికి మొత్తం బకాయిలు చెల్లించాల్సిందేనని తమ డిమాండ్లో పేర్కొంది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ప్రతీ ఏడాది మార్చి 30లోగా చెల్లించేలా జీవో ఇవ్వాలని అసోసియేషన్ పేర్కొంది. దీంతో బీసీ సంఘాలు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల 21 నుంచి దసరా సెలవులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలోని పాఠశాలలకు దసరా సెలవులను విద్యాశాఖ ప్రకటించింది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు మొత్తం 13 రోజుల పాటు సెలవులు ఉండనున్నాయి. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఈ సెలవులు ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. తిరిగి అక్టోబర్ 4న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. తెలంగాణలోని విద్యార్థులకు ఎగిరిగంతేసే వార్త. ఈ ఏడాది దసరా పండగ సెలవుల డేట్స్ వచ్చేశాయి. ప్రతి ఏడాది మాదిరిగానే.. దసరా పండుగతో పాటు బతుకమ్మ ఉత్సవాలు కూడా కలిసి రానుండటంతో విద్యార్థులకు వరుసగా 13 రోజుల పాటు సెలవులు లభించనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ సెలవులను బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఇస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సెలవుల తర్వాత పాఠశాలలు తిరిగి అక్టోబర్ 4న ప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారిక షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సెలవుల సమయంలో కొన్ని ముఖ్యమైన సెలవు దినాలు కూడా ఉన్నాయి. అక్టోబర్ 2న గాంధీ జయంతి కూడా వస్తుంది. ఇది సాధారణంగా ప్రభుత్వ సెలవుదినం. అక్టోబర్ 3న కూడా సెలవు ఉండటంతో విద్యార్థులకు పండుగ వాతావరణంలో విశ్రాంతి దొరుకుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ సెలవులను ముందుగానే ప్రణాళిక చేసుకునేందుకు ఇది అవకాశం కల్పిస్తోంది. ప్రభుత్వ సెలవులతో తెలంగాణలో బతుకమ్మ, దసరా వేడుకలు మరింత జోష్గా సాగనున్నాయి. బతుకమ్మ ముగింపు తర్వాత దసరా శోభాయాత్రలు, రావణ దహనం కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. ఇక అటు ఏపీ ప్రభుత్వం కూడా అక్కడి విద్యాసంస్థలకు సెలవుల విషయంలో ఓ క్లారిటీకి వచ్చింది. ఏపీలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా పండగ సెలవులు ఇవ్వనున్నారు. ఏపీలో కంటే తెలంగాణలో మూడు రోజులు ఎక్కువగా పండగ సెలవులు రానున్నాయి. మొత్తంగా దసరాకు తెలంగాణలో 13 రోజులపాటు ఉండనున్నాయి. ఆంధ్రప్రదేలో మాత్రం 10 రోజులు సెలవులు ఇవ్వనున్నారు. అక్టోబర్ 4న పాఠశాలలు ఓపెన్ చేయనున్నారు. అటు.. ఆంధ్రప్రదేశ్లోని క్రైస్తవ మిషనరీ విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రత్యేకంగా ప్రకటించారు. క్రైస్తవ విద్యాసంస్థలకు ప్రత్యేకంగా సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు మాత్రమే సెలవులు ఉండనున్నాయి. ఈ షెడ్యూల్ ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థులతో పాటు సిబ్బందికి కూడా వర్తిస్తుందని ఏపీ విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# హిమవంత దేశానికి తొలి మహిళా ప్రధాని

## జస్టిస్ సుశీలా కార్కీ తాత్కాలిక ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం

## బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే దేశ పరిస్థితులు చక్కదిద్దే యత్నం



**కల్లోల నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రి ఎవరన్నదానిపై ఉత్కంఠకు తెరపడింది. రాజకీయ అనిశ్చితి ముగిసింది. నేపాల్ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీల కర్కీ(73)ని పదవి వరించింది. తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా ఆమె శుక్రవారం రాత్రి ప్రమాణ స్వీకా రం చేశారు. హిమాలయ దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**



నేపాల్లో ఇటీవల జరిగిన తీవ్రమైన ఆందోళనలు దేశ రాజకీయాలను తలకిందులు పెట్టాయి. అవినీతి ఆరోపణలు, సోషల్ మీడియా నిషేధం వంటి సమస్యలపై యువత (జెన్జె) నేతృత్వంలో జరిగిన విరోధ ప్రదర్శనలు ప్రధాన మంత్రి కేపీ.శర్మ ఓలితో రాజీనామా చేయించాయి. ఈ నేపథ్యంలో మాజీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధాన మంత్రిగా నియమించారు. ఆమె నేపాల్ చరిత్రలో మొదటి మహిళా ప్రధాని కావడం ప్రత్యేకం. ఆందోళనకారులు, సైన్యం, అధ్యక్షుడు రామ్చంద్ర పౌడెల్ కలిసి ఆమెను ఎంపిక చేశారు. ఇది దేశంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు కీలకమైన అడుగు.

### వ్యవసాయ కుటుంబం నుంచి..

జస్టిస్ సుశీల 1952 జూన్ 7న తూర్పు నేపాల్లోని బిరాట్నగర్లో సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఈ ప్రాంతం ఇండియా సరిహద్దులోనే ఉంది. ఆమెకు భారత్తో ఎంతో అనుబంధం ఉంది. జస్టిస్ సుశీల తల్లిదండ్రులకు మొత్తం ఏడుగురు సంతానం కాగా, అందరికంటే ఆమె పెద్ద. ఆమె కుటుంబానికి 1959లో తొలి ప్రజాస్వామ్య ప్రధానమంత్రి అయిన బి.పి. కొయిరాలాతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. 50 ఏళ్ల క్రితం భారత్లోని బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నారు. పొలిటికల్ సైన్స్లో పీజీ పూర్తిచేశారు. అనంతరం నేపాల్లో న్యాయ విద్య అభ్యసించి, న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టారు. ప్రముఖ నేపాలీ కాంగ్రెస్ నాయకుడు దుర్గాప్రసాద్ సుబేదీని జస్టిస్ సుశీల పెళ్లిచేసుకున్నారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలోనే వారిద్దరికీ పరిచయం ఏర్పడింది. జస్టిస్ సుశీల పలు పుస్తకాలు రచించారు. ఈ రచనలు ఆమె ఆలోచనలను, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటును ప్రతిబింబిస్తాయి.

### తొలి మహిళా న్యాయమూర్తిగా

2009లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తర్వాత కోషి జోనల్ బార్ అసోసియేషన్ ,బిరాట్నగర్ అప్పిలేట్ బార్ రెండింటికీ అధ్యక్షురాలిగా పనిచేస్తూ గౌరవనీయమైన న్యాయవాద వృత్తిని నిర్మించుకుంది.

నేపాల్ సుప్రీంకోర్టు తాత్కాలిక న్యాయమూర్తిగా 2009 జనవరిలో నియమితులై 2010లో శాశ్వత న్యాయమూర్తి అయ్యారు.

జూలై 2016లో, ఆమె నేపాల్ కి మొట్టమొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయ్యారు, ఉన్నత స్థాయి అవినీతి కేసులలో బలమైన తీర్పులు ఇవ్వడంలో ప్రసిద్ధి చెందారు. వాస్తవానికి, పోలీస్ చీఫ్ నియామకంపై ఆమె తీర్పును ఆపడానికి రాజకీయ ప్రయత్నంగా విస్తృతంగా భావించే వివాదాస్పద అభిశంసన తీర్మానాన్ని అప్పటి షేర్ బహదూర్ దేవుబా నేతృత్వంలోని సంకీర్ణం ఆమెపై దాఖలు చేయడంతో కార్కీని తాత్కాలికంగా చీఫ్ జస్టిస్ పదవి నుంచి 2017 ఏప్రిల్లో సస్పెండ్ చేశారు. నేపాలి కాంగ్రెస్, సీపీఎన్ (మావోయిస్టు సెంటర్) శాసనసభ్యులు ప్రతినిధుల సభలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టి, ఆమె పక్షపాతపూరితంగా తీర్పు ఇచ్చారని ఆరోపించారు. 2017లో నేపాలి కాంగ్రెస్ ఆమెపై ఇంపీచ్మెంట్ ప్రక్రియ మొదలుపెట్టడంతో కొంతకాలం సస్పెన్షన్లో ఉన్నా, ప్రజా ఒత్తిడితో ఆ చర్యను వెనక్కి తీసుకున్నారు. 11 నెలల పాటు ఆ పదవిలో కొనసాగారు. అయితే తాజాగా తాత్కాలిక నేపాల్ ప్రభుత్వానికి అధిపతిగా సుశీల గారికి ఎంపికయ్యారు.

### అవినీతికి వ్యతిరేకంగా సుశీలా కార్కీ పోరాటం

చీఫ్ జస్టిస్గా ఉన్న సమయంలో సుశీలా కార్కీ అవినీతి వ్యతిరేక పోరాటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జయప్రకాశ్ గుప్త అనే మంత్రిని అవినీతి ఆరోపణలపై శిక్ష విధించే తీర్పు ఆమె ధైర్యాన్ని చూపించింది. అలాగే, జయ బహదూర్ చంద్న పోలీసు చీఫ్గా నియమించే ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు కూడా సంచలనంగా మారింది. న్యాయ వ్యవస్థపై రాజకీయ జోక్యాన్ని అడ్డుకోవడంలో ఆమె కఠిన వైఖరి చూపారు.

### విమాన హైజాక్ సంఘటనలో

సుబేది 1973లో తన సహచరులతో కలిసి నేపాల్ ఎయిర్లైన్స్ విమానాన్ని హైజాక్ చేసిన సంఘటనలో కీలక పాత్ర పోషించారు. విమానాన్ని బీహార్లో ల్యాండ్ చేసి, అందులో ఉన్న నలభై లక్షల నేపాలీ రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బుతో నేపాల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక పోరాటం కోసం ఆయుధాలు కొనుగోలు చేసింది. ఈ హైజాక్లో పాల్గొన్నవారిని భారత అధికారులు అరెస్టు చేసి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. తరువాత 1980 రిఫరెండం ముందు వారు మళ్లీ నేపాల్కు తిరిగి వెళ్లారు.




### తలొగ్గని తత్వం

నేపాలీ కాంగ్రెస్ కోటా కింద ఆమెను సుప్రీంకోర్టుకు నామినేట్ చేసినప్పటికీ, ఆమెతో సన్నిహితంగా పనిచేసిన వారు ఆమె ఎల్లప్పుడూ న్యాయ స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటారని , రాజకీయ ఒత్తిడికి ఎప్పుడూ తలొగ్గలేదని నొక్కి చెప్పారు. ఆమెతో కలిసి పనిచేసిన వారు కార్కిని ధైర్యవంతురాలు , అత్యున్నత స్థాయి సమగ్రత కలిగిన వ్యక్తిగా అభివర్ణించారు. దేశంలో శాంతిభద్రతలను పునరుద్ధరించి, సజావుగా ఎన్నికలు నిర్వహించడం సుశీల కార్కీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. తాత్కాలిక ప్రభుత్వం స్థానంలో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు 2026 మార్చి 5న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

### గిన్నెలు ఉన్నచోట చప్పుడు సహజమే..

ఉత్తరప్రదేశ్లోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న కార్కీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భారత్తో తనకున్న సంబంధాల గురించి మాట్లాడారు. మోదీ గురించి మాట్లాడుతూ.. 'ఆయనకు ముందుగా నమస్కారం అని చెబుతాను. ఆయనపై నాకు చాలా మంచి అభిప్రాయం ఉంది. ఇరువురి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి' అని కార్కీ పేర్కొన్నారు. భారత్- నేపాల్ మధ్య సంబంధాలకు ఒక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. భారత్ అన్ని సమయాల్లో నేపాల్కు అండగా ఉందన్నారు. అయితే, వంటగదిలో గిన్నెలు ఉన్నచోట చప్పుడు సహజమే అని, ఇప్పుడు అదే జరుగుతోందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమేనన్న ఆమె.. ఇరుదేశాల ప్రజల మధ్య ప్రేమపూర్వక సంబంధాలు ఉన్నాయన్నారు. తమ బంధువులు, పరిచయస్థులు ఎంతోమంది ఆ దేశంలో ఉన్నారని కార్కీ వెల్లడించారు. ఈసందర్భంగా బెనారస్ యూనివర్సిటీలో చదువుకున్న రోజులను ఆమె గుర్తుచేసుకున్నారు.

### జెన్-జడ్ మద్దతుతో

జెన్-జడ్ మద్దతుతో తాత్కాలిక ప్రభుత్వాన్ని నడిపించనున్న సుశీలా కార్కీ సోషల్ మీడియా నిషేధం, అవినీతి ఆరోపణలతో దేశంలో అశాంతి నెలకొనగా, యువత ఆమెను తాత్కాలిక ప్రధానిగా ముందుకు తెచ్చారు. కుల్మాన్ ఘిసింగ్, బలేంద్ర షా పేర్లు చర్చలో ఉన్నప్పటికీ చివరికి జెన్-జడ్ నిరసనకారులు సుశీలా కార్కీకి మద్దతు తెలిపారు. తాత్కాలిక మంత్రివర్గంతో ఆమె మొదటి సమావేశం శుక్రవారం రాత్రి జరగనుంది. ఈ కేబినెట్ ఫెడరల్ పార్లమెంట్తో పాటు ఏడు ప్రావిన్షియల్ పార్లమెంట్ల రద్దుపై కూడా సిఫారసు చేసే అవకాశం ఉంది.

నేపాల్లో రాజకీయ, ఆర్థిక అస్థిరత కొనసాగుతున్న వేళ సుశీలా కార్కీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం దేశ చరిత్రలో ఒక కీలక మలుపుగా చెప్పవచ్చు. మాజీ చీఫ్ జస్టిస్గా ఆమె నిష్పాక్షికత, నిజాయితీ, అవినీతి వ్యతిరేక ధోరణి ప్రజలకు నమ్మకం కలిగిస్తోంది. ఈ తాత్కాలిక ప్రభుత్వం నేపాల్ను సుస్థిరత దిశగా నడిపిస్తుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

### భిన్న పరిస్థితులు..

బంగ్లాదేశ్లో షేక్ హసీనా పారిపోయిన తర్వాత అధ్యక్షుడు కొంతకాలం ఉండి తర్వాత దేశం వదిలి వెళ్లాడు. వివిధ రాజకీయ పక్షాలు, సంఘాలు కలిసి ముహమ్మద్ యూనుస్ను తాత్కాలిక ప్రధానిగా నియమించాయి.

అయితే, అక్కడ పరిస్థితులు స్థిరపడినా ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగలేదు, ఎన్నికలు నిర్వహించబడలేదు. నేపాల్లో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. సుశీలా కార్కీకి రాజకీయ పదవులపై ఆశలు లేకపోవడం, ఆమె బాధ్యతాయుతంగా వ్యవహరించగలననే నమ్మకం ఉండటం ప్రధాన కారణాలు. ఆందోళనకారులు ముందుగా బాలేంద్ర షా (కఠ్మండు మేయర్)ను కోరుకున్నారు, కానీ ఆయన తాత్కాలిక ప్రధాని పదవి తీసుకుంటే తన రాజకీయ జీవితానికి దెబ్బ తగులుతుందని తిరస్కరించారు.

అలాగే, ఆయన భారత వ్యతిరేకి కావడం, గుల్కేసింగ్ వంటి ఆరోపణలు ఉండటం వల్ల సుశీలాను ఎంపిక చేశారు. ఆందోళనకారులు ఈ నిర్ణయంలో పాల్గొనలేదు, సైన్యం మరియు అధ్యక్షుడు ద్వారానే జరిగింది.

### స్వాగతించిన భారత్

జ



నేపాల్ లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటును భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్వాగతించింది, ఈ చర్య హిమాలయ దేశంలో "శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందని" ఆశాభావం వ్యక్తం చేసింది."నేపాల్లో గౌరవనీయులైన శ్రీమతి సుశీలా కర్కి నేతృత్వంలో కొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటును మేము స్వాగతిస్తున్నాము. ఇది శాంతి స్థిరత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము. దగ్గరి పొరుగు దేశంగా, తోటి ప్రజాస్వామ్య దేశంగా మరియు దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వామిగా, భారతదేశం మన రెండు ప్రజలు, దేశాల శ్రేయస్సు కోసం నేపాల్తో కలిసి పనిచేయడం కొనసాగిస్తుంది" అని ఎంఈఏ ఒక ప్రకటనలో పేర్కొంది.

### భారత వ్యతిరేకత..

ప్రజల చేతుల్లో దెబ్బలు తిన్న కమ్యూనిస్టు నేతలు దేశంలోనే ఉన్నారు. ప్రజల ఆగ్రహం తగ్గిన తర్వాత కొత్త నినాదాలతో ఎన్నికల్లో పాల్గొని తిరిగి అధికారంలోకి రావాలని భావిస్తున్నారు. కేపీశర్మ ఓలి ఒక ప్రకటనలో 'రాముడు అయోధ్యలోనే పుట్టాడు' అని చెప్పినందుకు భారత్ తనను గద్దె దించిందని ఆరోపించారు. ఇది భారత వ్యతిరేకతను పెంచే ప్రయత్నంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆయన అజ్ఞాతంలో ఉన్నప్పటికీ, ప్రకటనలు చేస్తున్నారు. బహిష్కృత నేతలను సైన్యం రక్షిస్తోంది. అయితే, నేపాల్లో ధరలు స్థిరంగా ఉండాలంటే, ఆహార సరుకులు అందాలంటే భారత్ నుంచే వచ్చే అవసరం. ఈ దశలో భారత వ్యతిరేకత చూపితే ఆర్థిక ఇబ్బందులు తప్పవు. అందుకే సుశీలా కార్కీని ఎంపిక చేశారు, ఆమె భారత అనుకూల వైఖరి కలిగినవారిగా పరిగణించబడుతున్నారు.

### సైన్యం లక్ష్యాలు..

నేపాల్ సైన్యం ప్రధాన లక్ష్యాలు భారత్, చైనాను సమతుల్యం చేయడం, అమెరికా ఆదేశాలు పాటించడం. సరుకుల రవాణా, ఆర్థిక సహాయం వంటి విషయాల్లో భారత్ అనుకూలంగా ఉండటం వల్ల భారత్తో వైరం కోరుకోవటం లేదు. అమెరికా ఆదేశాల మేరకు భారత అనుకూల వైఖరి అవలంబిస్తున్నారు, చైనాను దూరం పెట్టడానికి భారత్ను మద్దతు ఇస్తున్నారు. ఇది నేపాల్ యొక్క భౌగోళిక, ఆర్థిక స్థితిని దృష్టిలో పెట్టుకున్న వ్యూహాత్మక నిర్ణయం.

బి.వి.రమణ
94407 40015

### సుశీలా కార్కీ ముందు ముఖ్య బాధ్యతలు



సుశీలా కార్కీ తన పదవికి తక్షణం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలి. మొదటిది దేశవ్యాప్తంగా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడం, ఎందుకంటే ఆందోళనలు దేశాన్ని అస్థిరపరిచాయి. రెండోది ధ్వంసమైన పార్లమెంటు, సుప్రీం కోర్టు వంటి కీలక భవనాలను పునర్నిర్మాణం చేయడం, ఇది దేశ పొలిటికల్, జ్యుడిషియల్ వ్యవస్థలను బలోపేతం చేస్తుంది. మూడవది ముఖ్యమైనది వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించడం. తద్వారా ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పునరుద్ధరించడం. ఆమె తాత్కాలిక ప్రధాని మాత్రమే కావడం వల్ల, ఈ మూడు బాధ్యతలను పూర్తి చేసిన తర్వాత తప్పుకోవాలని ఆమె భావిస్తున్నారు. ఆమె అవినీతి వ్యతిరేకి, నిష్పక్షపాత వ్యక్తిగా పేరుగాంచినందున, ఈ బాధ్యతలను నిష్పాక్షికంగా నిర్వహించగలరని అంచనా.

### నేపాల్ రాజకీయ విభజన..



నేపాల్ రాజకీయ వ్యవస్థ నాలుగు భాగాలుగా చీలిపోయింది. మొదటి వర్గం రాజు తిరిగి రావాలని, హిందూ రాష్ట్రంగా ప్రకటించాలని కోరుకుంటోంది. ఇది బలమైన సమూహం. రెండో వర్గం ప్రజాస్వామ్యం, రాజరికం కొనసాగాలని కోరుకుంటుంది. మూడో వర్గం కమ్యూనిస్టు పార్టీ, నాలోగవ వర్గం మదేశీలు (భారత సరిహద్దు ప్రాంత ప్రజలు). సుశీలా కార్కీ మదేశీ వర్గానికి చెందినవారు కావడం ఆసక్తికరం. ఎన్నికలు జరిగితే ఓటర్లు ఈ నాలుగు వర్గాలుగా విడిపోవచ్చు, ఎవరికీ మెజారిటీ రాకపోవచ్చు. దీంతో రాజకీయ సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి. సుశీలా కార్కీ ఈ విభజనలను సమతుల్యం చేసి, ఎన్నికలు సజాగ్రత్తగా నిర్వహించాలి. సుశీలా కార్కీ ఎంపిక నేపాల్లో స్థిరత్వానికి కొత్త అవకాశాన్ని అందిస్తోంది. ఆమె మూడు ముఖ్య బాధ్యతలను నిష్పాక్షికంగా నిర్వహిస్తే, ప్రజాస్వామ్య పునరుద్ధరణ సాధ్యమవుతుంది. భారత్తో మంచి సంబంధాలు, అంతర్జాతీయ ఒత్తిడుల మధ్య సమతుల్య వైఖరి అవలంబించడం ద్వారా దేశం ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు సాగవచ్చు. అయితే, రాజకీయ విభజనలు, కమ్యూనిస్టు పార్టీల ప్రయత్నాలు సవాళ్లుగా మారతాయి. ఈ తాత్కాలిక పాలన విజయవంతమైతే, నేపాల్ భవిష్యత్కు ఆశాకిరణంగా మారుతుంది.

సూర్య స్పోర్ట్స్

# పాకిస్థాన్ చిత్తు చిత్తు

## అద్భుత విజయం సాధించిన భారత్

## దాయాదిపై మళ్లీ మనదే ఆధిపత్యం





దుబాయ్: భారత్ అదరహో.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై మళ్లీ మనదే ఆధిపత్యం. ఆసియా కప్ 2025లో భాగంగా దాయాది జట్టుతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్‌ను 127/9కే కట్టడి చేసింది. కుల్‌దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (18/2), బుమ్రా (28/2) బంతితో అదరగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 15.5 ఓవర్లలో వికెట్లు 3 కోల్పోయి ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ (47లిబీ 37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (31బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (31బీ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు బౌండరీలతో అలరించాడు.

**పాక్ బ్యాటర్లు విఫలం.** టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (40) టాప్ స్కోరర్. షాహీన్ అఫ్రిది (33లి), ఫకర్ జమాన్ (17), ఫహీమ్ అష్రఫ్ (11), ముఖీమ్ (10) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ మూడు, అక్షర్ పటేల్, బుమ్రా రెండు చొప్పున, హార్దిక్ పాండ్య, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీశారు.

టీమ్‌ఇండియా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో దాయాది జట్టును కట్టడి చేసింది. తొలి ఓవర్ వేసిన హార్దిక్ పాండ్య.. తొలి బంతికే సయిమ్ అయూబ్ (0)ను గోల్డెన్ డక్‌గా పెవిలియన్ బాట పట్టించాడు. రెండో ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో మహమ్మద్ హారిస్ (3) బుమ్రాకు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత సాహిబ్‌జాదా ఫర్హాన్, ఫకర్ జమాన్‌లు ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. 7.4 ఓవర్‌లో ఫకర్ జమాన్‌ను అక్షర్ పటేల్ ఔట్ చేశాడు. 13వ ఓవర్‌లో కుల్దీప్ రెండు వికెట్లు తీశాడు. చివర్లో షాహీన్ అఫ్రిది దూకుడుగా ఆడాడు.



### టీమిండియా టాపార్డర్

# అదరహో..

## ఆస్ట్రేలియా ముందు బిగ్ టార్గెట్





వరల్డ్ కప్ కు ముందు స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో ఇండియా ఉమెన్ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించింది. ఆదివారం (సెప్టెంబర్ 14) న్యూ చండీగఢ్ వేదికగా ముల్లన్పూర్ లో జరుగుతున్న ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 281 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇండియన్ టాపార్డర్ ప్రతీక్ రావల్, స్మృతి మందాన, హర్లీన్ డియోల్ హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాచ్ రెండు వికెట్లు పడగొట్టింది. కిమ్ గార్త్, ఆలన కింగ్, సదర్లాండ్, తాహిళ మెగ్రాత్ తలో వికెట్ తీసుకున్నారు.

టాస్ గెలిచి టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ మొదట బ్యాటింగ్ కు అనుకూలంగా ఉండడంతో భారత ఓపనర్లు రావల్, స్మృతి మందాన స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లను అలవోకగా ఎదర్కొంటూ పరుగులు రాబట్టారు. క్రీజ్ లో ఉన్నంత వరకు వేగంగా బ్యాటింగ్ చేసిన మందాన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. మరోవైపు రావల్ క్రీజ్ లో నిలదొక్కోవడానికి ప్రాధాన్యత ఇచ్చింది. తొలి వికెట్ కు వీరిద్దరి జోడీ 114 పరుగులు జోడించి మంచి ఆరంభం ఇచ్చారు. హాఫ్ సెంచరీ తర్వాత సిక్సర్ కొట్టి ఊపు మీద కనిపించిన స్మృతి.. 58 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద దురదృష్టవశాత్తు రనౌట్ రూపంలో ఔటయింది.

ఈ దశలో డియోల్ తో కలిసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ప్రతీక్ స్వల్ప భాగస్వామ్యం నెలకొల్పి 64 పరుగుల వద్ద పెవిలియన్ కు చేరింది. నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (11) నిరాశపర్చింది. రోడ్రిగ్స్ తో కలిసి 46 పరుగులు జోడించిన డియోల్ జట్టు స్కోర్ ను 200 పరుగులకు చేర్చింది. ఈ క్రమంలో హర్లీన్ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. హర్లీన్ ఔటైన తర్వాత భారత జట్టు వరుస విరామాల్లో వికెట్లను కోల్పోతూ వచ్చింది. ఒక దశలో 300 స్కోర్ ఖాయమనుకున్నా ఆస్ట్రేలియా బౌలర్లు చివర్లో అద్భుతంగా రాణించడంతో ఇండియా 280 పరుగులకే పరిమితమైంది.






## 'అభయమ్ మసూమ్ సమ్మిట్'

### సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్



ప్రపంచ వ్యాప్తంగా 70 నగరాలు, వేల మంది యంగ్ ప్రొఫెషనల్స్ కలిసి కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీలో భాగంగా యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో పిల్లలపై లైంగిక దాడికి వ్యతిరేక నినాదంతో 'అభయమ్ మసూమ్ సమ్మిట్' ఈవెంట్ శనివారం నాడు హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. భారత్ రైజింగ్, యంగ్ ఇండియన్స్, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుప్రీమ్ హీరో శ్రీ సాయి దుర్గ తేజ్, మంత్రి శ్రీ సీతక్క, యంగ్ ఇండియన్స్ కో చైర్మన్ శ్రీ భవిన్ పాండ్య, యంగ్ ఇండియన్స్ నేషనల్ చైర్మన్ శ్రీ తరంగ్ ఖురానా, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ శ్రీ శివ ప్రసాద్ రెడ్డి, శ్రీమతి జోత్స్న సింగ్ వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. 'మన పిల్లల్ని మనమే కాపాడుకోవాలి. సోషల్ మీడియాలో పిల్లల మీద అబ్యూజ్ చేస్తున్నారు. అలాంటి కామెంట్లు చేస్తే కూడా లైక్స్ చేస్తున్నారు.. నవ్వుతున్నారు.. అవన్నీ చూస్తే నాకు చాలా బాధగా అనిపిస్తుంది. మనం ఇలాంటి సమాజాన్ని కోరుకుంటున్నామా? చిన్న పిల్లల మీద అలాంటి పిచ్చి కామెంట్లు చేయడం ఏంటి?. నేను ఆ టాపిక్ మీద ఎవరైనా మాట్లాడాతారా? మీడియా స్పందిస్తుందా? అని చూశాను. కానీ ఎవ్వరూ రియాక్ట్ అవ్వలేదు. ఇక ఆ బాధ్యతను నేను తీసుకున్నాను. అందుకే నేను ఆ సమయంలో అలా రియాక్ట్ అయ్యాను. డార్క్ కామెడీ అంటూ పిచ్చి పిచ్చి కామెంట్లు చేస్తున్నారు. వాక్ స్వాతంత్ర్యం ఉంది.. కానీ ఎదుటి వాళ్లని బాధ పెట్టే వరకు ఉండకూడదు. 2015 లో థింక్ పీస్ అనే సంస్థతో పని చేశాను. అరకులో చైల్డ్ ఎడ్యుకేషన్ గురించి పోరాడాను. నేను అక్కడ స్కూల్ నిర్మించాను. తెలంగాణలో నేను కొంత మంది పిల్లల్ని కూడా దత్తత తీసుకున్నాను. పిల్లల చదువు, పోషణ ఇలా అన్నింటినీ చూసుకుంటాను. ఇప్పుడు పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయాన్ని గడపడం లేదు. ఇప్పుడంటే చాట్ జీటీపీ, ఏఐ అంటున్నారు.. కానీ నాకు మాత్రం మా అమ్మే ప్రపంచం. అమ్మ, మామయ్యలు, స్నేహితులు ఇలా అందరితో నేను సమయాన్ని ఎక్కువగా గడిపేవాడ్ని. పిల్లలతో పేరెంట్స్ ఎక్కువగా ఇంటరాక్ట్ అవ్వాలి. నేను నా సెకండ్ క్లాస్‌లోని లవ్ స్టోరీని మా అమ్మతో చెప్పాను. అలా చెప్పే స్వతంత్రాన్ని నాకు ఆమె ఇచ్చారు. పేరెంట్స్‌తో అన్ని విషయాల్ని పంచుకునేలా పిల్లలకు స్వేచ్ఛను ఇవ్వాలి. పిల్లలకు ప్రతీ విషయాన్ని ప్రేమతో చెప్పే ప్రయత్నం చేయాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయాల్ని స్కూల్లో టీచర్స్, ఇంట్లో పేరెంట్స్ చెప్పే ప్రయత్నం చేయాలి.

## చీరకట్టులో చిట్టి



జాతిరత్నాలు సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టిన తెలుగు అమ్మాయి ఫరియా అబ్దుల్లా. ఈ హైదరాబాదీ అమ్మాయి ఇండస్ట్రీలో ఆఫర్ల కోసం చాలా కాలం వెయిట్ చేసింది. ఎన్నో విధాలుగా చేసిన ప్రయత్నాలు సఫలం అయ్యి జాతిరత్నాలు సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. మొదటి సినిమానే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా హీరోయిన్‌గా, ముఖ్యంగా నటిగా ఫరియాకు జాతిరత్నాలు సినిమా మంచి పేరును తెచ్చి పెట్టింది. హీరోయిన్‌గా ఆకట్టుకున్న ఫరియా అబ్దుల్లా మరిన్ని సినిమా ఆఫర్లు దక్కించుకుంటుందని అంతా అనుకున్నారు. కానీ జాతిరత్నాలు సినిమా తర్వాత అడపా దడపా మాత్రమే సినిమా ఆఫర్లు వచ్చాయి. కేవలం తెలుగు అమ్మాయి అనే కారణంగానే ఫరియాను ఇండస్ట్రీకి దూరం పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అంటూ ఆమె అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఆ ఒక్కటీ అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తు వదలరా 2 సినిమాలతో వచ్చిన ఈ అమ్మడు ఈ ఏడాదిలో ఇప్పటివరకు తన ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయింది. కల్కి సినిమాలో గెస్ట్ రోల్ చేసినప్పటికీ గుర్తుండి పోయే పాత్రలో కనిపించింది. మిగిలిన రెండు సినిమాలతో గత ఏడాదిలో ఫరియా బలమైన ముద్ర వేసింది. కానీ ఆ రెండు హిట్స్ కూడా ఫరియాకు ఆఫర్లు తెచ్చి పెట్టలేదు. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో కేవలం ఒకే ఒక్క సినిమా ఉంది. ఆ సినిమా ఎప్పుడు వచ్చేది చెప్పలేని పరిస్థితి. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఇటీవల ఒక సినిమా ఆఫర్ వచ్చినప్పటికీ అది లేడీ ఓరియంటెడ్ మూవీ కావడంతో ఫరియా కాస్త ఆలోచనలో పడిందనే పుకార్లు వచ్చాయి. ఆ విషయం పక్కన పెడితే ఫరియా స్టార్ హీరోల సినిమాల్లో కనీసం ఐటెం సాంగ్స్ ఆఫర్స్ అయినా వస్తాయని ఎదురు చూస్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. అనారోగ్యపు కొడుకును చంపి మూసీలో పడేశాడు ప్రభాస్ కల్కి సినిమాలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ ఫరియా అబ్దుల్లా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తున్నాం. ఇన్‌స్టాగ్రామ్‌లో 1 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఫరియా రెగ్యులర్‌గా తన ఫాలోవర్స్ కోసం అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఎప్పుడూ ఏదో స్కిన్ షో ఫోటోలు షేర్ చేశాం, అందంగా కనిపించేందుకు ఏవో ఔట్ ఫిట్ ధరించాం అన్నట్లుగా కాకుండా ఫరియా చాలా క్రియేటివ్‌గా ఔట్ ఫిట్స్ ను ధరించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడంతో ఎలాంటి ఔట్ ఫిట్‌లో అయినా ఆకట్టుకుంటుంది. అందాల ఫోటోలతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఫరియా అబ్దుల్లా వైరల్ తాజాగా ఈమె చీర కట్టి కాస్త అటు ఇటుగా సీనియర్ హీరోయిన్ శోభన మాదిరిగా కనిపించే విధంగా మేకోవర్ చేసుకుంది. చూడగానే శోభన పాత ఫోటోలు చూసినట్లుగా అనిపిస్తుంది. అంతే కాకుండా శోభన మాదిరిగా అందంగానూ ఫరియా ఉంది అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే చీర కట్టి పైట కొంగు జార విద్చడంతో కొందరు విమర్శలు చేస్తున్నారు.

# టాలీవుడ్‌కు తెలుగు ప్రేక్షకుడు



భారీతనం తెలుగు ప్రేక్షకుడికి బోర్ కొడుతోందా? స్టార్ హీరోలతో హీరోయిజం ఎలివేట్ చేయటమే లక్ష్యంగా రాసుకునే స్క్రిప్టులు బాక్సాఫీస్ వద్ద బౌన్స్ బ్యాక్ అవుతున్నాయా? అంటే అవుననే చెప్పాలి. స్టార్ హీరోనా.. సాదాసీదా హీరోనా అన్నది పట్టించుకోకుండా కంటెంట్ ఉన్న సినిమాకే తమ ఓటు అన్నట్లుగా తెలుగు ప్రేక్షకుడి తీరు కనిపిస్తోంది. తాము అమితంగా అభిమానించి.. ఆరాధించే స్టార్ హీరోకు సైతం షాకులు ఇచ్చేందుకు ఏ మాత్రం తగ్గట్లేదు. దీంతో.. టాలీవుడ్ లో స్టార్ హీరోల శకం ముగిసిందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. కంటెంట్ ఉండాలే కానీ హీరో ఇమేజ్ లేని వారి సినిమాల్ని సైతం సూపర్ హిట్ చేసేస్తున్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనంగా లిటిల్ హార్ట్స్ మూవీని చెప్పాలి. ఒక్క సినిమా పేరు చెప్పి.. స్టార్ హీరోలను తక్కువ చేస్తున్నారా? అని కొందరికి కోపం రావొచ్చు. అది సహజం. అలాంటి వేళ.. వాదనలోకి వెళ్లే కంటే.. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు విడుదలైన సినిమాలు.. అందులో అదర గొట్టే హిట్ కొట్టిన సినిమాలు.. వాటి బ్యాక్ గ్రౌండ్ లను చూస్తే.. అసలు విషయం ఇట్టే అర్థమవు తుంది. అమీర్ ఖాన్ టీమ్ ఈ ఏడాది జనవరిలో మొత్తంగా 15 సినిమాలు విడుదలైతే.. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాకు హీరో కథే. రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అదే సమయంలో రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ ఎంత దారుణంగా దెబ్బ తిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలయ్య నటించిన డాకు మహారాజ్ మాత్రం సేఫ్‌గా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. మొత్తంగా జనవరిలో విడుదలైన 15 సినిమాల్లో కేవలం రెండు సినిమాలే విజయం సాధించాయి. ఫిబ్రవరి విషయానికి వస్తే.. దర్శకుడి మూవీగా విడుదలకు ముందే టాక్ తెచ్చుకున్న తండేల్ విజయాన్ని సొంతం చేసుకుంది. వాస్తవ ఘటనల ఆధారంగా నిర్మించిన ఈ మూవీకి హీరోగా నాగచైతన్య నటించినా.. అతగాడి ఇమేజ్ కంటే కూడా కథాబలంతోనే ఈ మూవీ సక్సెస్‌ను సొంతం చేసుకుంది. ఈ నెలలో విడుదలైన సినిమాల్లో ఒక్క తండేల్ మాత్రమే విజయాన్ని సొంతం చేసుకుంది. మార్చిలో 29 సినిమాలు విడుదలైతే నాని నిర్మించిన కోర్టు అనూహ్యం విజయాన్ని సాధిస్తే.. మ్యాడ్ సీక్వెల్ గా తీసిన మ్యాడ్ స్క్వేర్ యూత్ పుణ్యమా అని బయటపడింది. ఏప్రిల్ లో పాతిక సినిమాల వరకు రిలీజ్ అయినా.. ఒక్కటంటే ఒక్క మూవీ కూడా కలెక్షన్లు తెచ్చింది లేదు. చిత్రపరిశ్రమకు ఈ నెల దారుణమైన అనుభవాన్ని మిగిల్చింది. 'మే'లో విడుదలైన హిట్ 3 బాక్సాఫీస్ వద్ద భారీగా విడుదలైనా.. చివరకు కిందా మీదా పడి ఓమోస్తరు వద్ద ఆగింది. చిన్న సినిమాలుగా విడుదలైన సింగిల్.. శుభం మూవీలు ఫర్లేదనిపించాయి. జూన్ విషయానికి వస్తే 'కుబేర' మూవీ అంచనాలకు మించిన కలెక్షన్లను సాధించి కాసింత ఊరటను ఇచ్చింది. తన జానర్ కు భిన్నంగా శేఖర కమ్ముల తీసిన ఈ మూవీ అనూహ్య విజయాన్ని సాధించటమే కాదు.. కలెక్షన్లు సాధించటం ద్వారా బాక్సాఫీసు కాస్తంత కళకళలాడేలా చేసింది. జులై లో చిన్నాపెద్దా.. డబ్బింగ్ సినిమాలతో కలుపుకుంటే దాదాపు ఇరవైకు పైనే సినిమాలు థియేటర్ లో రిలీజ్ అయ్యాయి. ఇందులో విజయదేవరకొండ నటించిన కింగ్డమ్ ఒక్కటే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అదే సమయంలో భారీ కలెక్షన్లను సాధించటంలో మాత్రం వెనుకపడిందన్న టాక్ వచ్చింది. ఈ నెలాఖరులో విడుదలైన పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరి హర వీరమల్లు మూవీకి భారీగా ఓపెనింగ్స్ వచ్చినప్పటికి.. వీకెండ్ తర్వాత తీవ్ర నిరాశనే మిగిల్చింది. ఈ సినిమా విడుదలైన తర్వాతి రోజు ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన మహావతార్ నరసింహ మూవీకి అనూహ్య రీతిలో విజయం సాధించటమే కాదు.. ఒకదశలో టికెట్లు దొరకని పరిస్థితి. సినిమా విడుదల వేళ.. పరిమిత షోలు వేసిన ఈ మూవీ.. ఆ తర్వాత షోలు పెంచటమే కాదు.. స్క్రీన్లను భారీగా పెంచటం.. దాదాపు మూడు వారాల పాటు ఈ మూవీ హవా నడిచింది. ఏ మాత్రం అంచనాలు లేకుండా విడుదలైన అదిరే కలెక్షన్లను సాధించిన మూవీగా నిలిచింది. ఆగస్టులో భారీ సినిమాలు విడుదలయ్యాయి. రజనీకాంత్, నాగార్జున నటించిన కూలీ.. ఎన్టీఆర్ హ్రితిక్ రోషన్ నటించిన వార్ 2 డబ్బింగ్ మూవీలు మంచి ఓపెనింగ్స్ ను రాబట్టినా.. ఆ జోరును తర్వాత కంటిన్యూ చేయటంలో మాత్రం తడబడ్డాయనే చెప్పాలి. జులైలో విడుదలైన కింగ్డమ్ కొంతమేర లాగిందనే చెప్పాలి. జులై చివర్లో విడుదలైన మహావతార్ నరసింహ మూవీ ఆగస్టులోనూ మంచి కలెక్షన్లను సాధించింది. సెప్టెంబరులో ఇప్పటివరకు విడుదలైన మూవీల విషయానికి వస్తే.. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన బుజ్జి చిత్రం 'లిటిల్ హార్ట్స్' సంచలన విజయాన్ని సాధించటమే కాదు.. బాక్సాఫీసు వద్ద భారీగా కలెక్షన్లను రాబట్టింది. ఈ వారం విడుదలైన మిరాయ్.. కిష్కిందపురి చిత్రాల టాక్ బాగుందనే మాట వినిపిస్తోంది. 'మిరాయ్' సంచలన విజయాన్ని సాధించినట్లుగా చెబుతున్నారు. ఈ మూవీ విడుదలైన తొలిరోజున ప్రపంచ వ్యాప్తంగా రూ.27.20కోట్ల కలెక్షన్లను సాధించినట్లుగా మూవీ టీం అధికారికంగా ప్రకటించింది. రెండో రోజు మాత్రమే కాదు ఆదివారం కూడా వంద శాతం ఆక్యుపెన్సీ రేటుతో ఈ మూవీ దూసుకెళుతోంది. దీంతో.. రికార్డు కలెక్షన్లు ఈ మూవీకి ఖాయమన్న మాట వినిపిస్తోంది. ఇదంతా చూసిన తర్వాత అర్థమయ్యేది ఒక్కటే. ఇప్పుడు తెలుగు సినిమాకు స్టార్ హీరో 'కథ' మాత్రమే.

## పాన్ ఇండియా ట్రెండ్

ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు సినిమా కథల తీరు తెన్నులు మారిపోయాయి. పాన్ ఇండియా ట్రెండ్ వేగం పుంజుకుంది. ఏదో ఒక భాషలో ఆడితే సరిపోదు, అన్ని భాషల్లోను సినిమా విడుదలై సక్సెస్ సాధించాలి. అప్పుడే పాన్ ఇండియా రీచ్ ఉన్నట్టు. ఈ సమయంలో క్రాస్ ఓవర్ కల్చర్ పై కథలు పెరుగడానికి ఇది కారణమవుతోంది. ఒక ఉత్తరాది అమ్మాయి, దక్షిణాది అబ్బాయి ప్రేమ కథ లేదా ముంబై అండర్ వరల్డ్ తో ముడిపడిన దక్షిణాది యువకుడి కథ లేదా అంతర్జాతీయంగా పరిచయం ఉన్న క్రీడాకారుడి కథ, వీటన్నిటికీ మించి పాన్ వరల్డ్‌కి కనక్టయ్యే ప్రశాంత్ నీల్ బ్రాండెడ్ కథలు, మాఫియా కథలు, స్పై యూనివర్స్ కథల అవసరం పడుతోంది. అనారోగ్యపు కొడుకును చంపి మూసీలో పడేశాడు రాజమౌళి లాంటి దర్శకుడు ఇటీవల కేవలం పాన్ ఇం డియా లేదా పాన్ వరల్డ్ లక్ష్యంగా మాత్రమే కథలు వండుతున్నారు. అతడితో జట్టు కట్టే చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి స్టార్లు పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం మహేష్ కూడా



రాజమౌళితో కలిసి ఇదే దారిలో ఉన్నాడు. ప్రశాంత్ నీల్, సుకుమార్ కూడా పాన్ ఇండియా రేసులో ఆటాడుతున్నారు. వీళ్ల కోసం పాన్ ఇండియా స్టార్ల అవసరం పెరిగింది. అయితే పాన్ ఇండియా ప్రయత్నాలు చేస్తున్న యువహీరోలు, యువదర్శకులకు టాలీవుడ్ లో కొదవేమీ లేదు. నిఖిల్, అడివి శేష్, తేజ సజ్జా లాంటి నేటితరం స్టార్లు కూడా పాన్ ఇండియాలో నిరూపించుకుంటున్నారు. ఇప్పుడు నేచురల్ స్టార్ నాని, విజయ్ దేవరకొండ కూడా పాన్ ఇండియా మార్కెట్లో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. పై ఐదుగురితో సినిమాలు తీసే దర్శకులు కూడా పాన్ ఇండియా రీచ్ కోసం ఒత్తిడిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది. టాలీవుడ్ నుంచి అరడజను పైగా హీరోలు పాన్ ఇం డియా మార్కెట్‌లో ఇమేజ్ పెంచుకోవడంతో దర్శకనిర్మాతలు ఆ దిశగా మాత్రమే ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు పాత రోజుల్లో వచ్చిన మాస్ కమర్షియల్ కథలకు కాలం చెల్లింది. అవే కథల్ని రిపీట్ చేస్తే ప్రేక్షకులు పట్టించు కోవడం లేదు. థియేటర్లకు కదల్చడం చాలా కష్టంగా మారింది. బిగోపాల్, వినాయక్, వైట్ల శకం ముగిసింది. మారిన ట్రెండ్ కి అనుగుణంగా ఆలోచించే ప్రశాంత్ వర్మ, చందు మొండేటి, కార్తీక్ ఘట్టమనేని లాంటి దర్శకుల కాలం మొదలైంది. రాజమౌళి, ప్రశాంత్ నీల్, సుకుమార్ రేంజు కాకపోయినా, వీళ్లకు సరైన బడ్జెట్లు అందించి పాన్ ఇండియా వంటకాలు చేయమంటే సత్తా చాటగలరు. అయితే అనీల్ రావిపూడి, బోయపాటి లాంటి దర్శకుల నుంచి మాస్ యాక్షన్ సినిమాలు, కామెడీలు కూడా స్థానిక భాషలో వర్కవుటవుతున్నాయి. కానీ చాలా మంది యువదర్శకులు పాన్ ఇండియా అప్పీల్ కోసమే పాకులాడటం ట్రెండ్.

## సూరి సైలెంట్

రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి చేసిన సినిమాలు ఎన్ని? అంటే పది సినిమాలు మాత్రమే. అతనొక్కడే నుంచి ఏజెంట్ వరకూ ఆయన చేసినవి పది చిత్రాలే. దీంతో సినిమాలు చేయడంలో సురేందర్ రెడ్డి డెడ్ స్లో అని చెప్పొచ్చు. సురేందర్ రెడ్డితో పాటు వచ్చిన దర్శకులు చాలా సినిమాలు పూర్తి చేసారు. కానీ సూరి మాత్రం రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నా? అంతే స్లోగా పని చేస్తున్నారు. హిట్స్ ఉన్నా? లేక పోయినా ఆయన సినిమాలు చేసే విధానమే అంత. సాధారణంగా ఫెయిలైన తర్వాత అవకాశాలు రాక చాలా మంద దర్శ కులు ఖాళీగా ఉంటారు. కానీ సూరి మాత్రం అందుకు భిన్నం. భారీ బ్లాక్ బస్టర్ ఖాతాలో ఉన్నా తదుపరి ప్రాజెక్ట్ విష యంలో ఏళ్లకు ఏళ్లు సమయం తీసుకుంటారు. కెరీర్ ఆరంభం నుంచి ఆయన ఇదే విధానంలో సినిమాలు చేసు కుంటూ వస్తున్నారు. చివరిగా మూడేళ్ల క్రితం అక్కినేని వారసుడు అఖిల్‌తో ఏజెంట్ సినిమా చేసిన సంగతి తెలి సిందే. భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ చేయాలనుకు న్నారు. కానీ చివరి నిమిషయంలో ఫలితం ముందే గమనించిన సూరి రీజనల్ మార్కెట్‌కే పరిమితం చేసారు. ఆ సినిమా ఫ్లాప్ అయిన తర్వాత మళ్లీ సూరి ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ మొదలు పెట్టలేదు. అనా రోగ్యపు కొడుకును చంపి మూసీలో పడేశాడు పవన్ తో కమిట్ మెంట్ ఎంతవరకూ: అయితే ఇప్పటి వరకూ సూరి తీసు కన్న గ్యాప్ వేరు... ఇప్పుడొస్తున్న గ్యాప్ వేరుగా పరిశ్ర మలో కనిపిస్తోంది. ఇప్పుడా యన తొందర పడుతున్నా? హీరోలు తొందరపడే పరిస్థితి లేదు. కథల విషయంలో స్టార్ హీరోలంతా ఆచితూచి అడుగులు వేస్తున్నారు.



## జపనీగా మీనాక్షి



మీనాక్షి చౌదరి.. ప్రముఖ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ మరింత ఇమేజ్ సొంతం చేసుకున్న ఈ చిన్నది.. తాజాగా జపాన్‌కి వెకేషన్‌కి వెళ్ళిన విషయం తెలిసిందే. అక్కడినుండి పలు ఫోటోలను అభిమానులతో పంచుకున్న ఈమె తాజాగా జపనీగా మారి అందరి దృష్టిని ఆకట్టుకుంది. పైగా జపనీయులు ధరించే దుస్తులు ధరించి వారి గెటప్లో మరింత అందంగా కనిపించింది. జపనీలు ఎలా అయితే తమ గెటప్‌తో అందరినీ ఆకట్టుకుంటారో.. మీనాక్షి చౌదరి కూడా పింక్ కలర్ డ్రెస్ ధరించి, అచ్చం వారిలాగే రెడీ అయ్యి.. అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం మీనాక్షికి సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఇకపోతే ఈ ఫోటోలను షేర్ చేస్తూ కింద క్యాప్షన్ కూడా జోడించింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఇందుకు సంబంధించిన ఫోటోలను మీనాక్షి షేర్ చేస్తూ.. "నేను జపాన్ నుండి తిరిగి వచ్చేసాను. అయినా సరే జపాన్ నుండి ఎంతోమంది స్నేహితులను కూడా పొందగలిగాను. ఈ మొత్తం ప్రయాణంలో నాకు అత్యంత ఇష్టమైన రోజును మీతో పంచుకోవాలనుకున్నాను. అందులో భాగంగానే జపాన్ లో ఎప్పుడు కిమోనోలో ఫోటోలు దిగాలి అని కలలు కనేదాన్ని. కానీ ఎట్టకేలకు దానిని సహకారం చేసుకున్నాను. "అంటూ మీనాక్షిచౌదరి చెప్పుకొచ్చింది. మొత్తానికి కల నెరవేరింది అంటూ తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది ఈ ముద్దుగుమ్మ.. హర్యానాకు చెందిన ఈమె భారతదేశానికి చెందిన మోడల్‌గా పేరు దక్కించుకుంది. పంజాబ్ లోని నేషనల్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో డెంటల్ సర్జరీ కోర్సు పూర్తి చేసిన ఈమె.. మయన్మార్‌లో జరిగిన మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 అందాల పోటీలలో పాల్గొని మొదటి రన్నరప్ గా నిలిచింది. ఇక తర్వాత 2018లో ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో మిస్ గ్రాండ్ కిరీటాన్ని అందుకున్న ఈమె.. 2018 మిస్ ఇండియా పేజెంట్ టైటిల్ ని కూడా అందుకుంది. మీనాక్షి కెరియర్ విషయానికి వస్తే.. హిందీ సినిమా ద్వారా కెరియర్ ను ఆరంభించిన ఈమె 2021 లో 'ఇచ్చట వాహనములు నిలపరాదు' అనే సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**